ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కడప

fb.com/vaartha Digital

Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-2-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 24 పేజీలు: 10+4 వెల: 6.50




జార్ఖండ్‌లో ఘోర ప్రమాదం, విమానంలో సిబ్బంది సహా ఏడుగురు

## కుప్ప కూలిన ఎయిర్ అంబులెన్స్

2లో


# కల్తీకోరులపై కొరడా

## పాలలో కల్తీ చాలా బాధాకరం

నివేదిక రాగానే బాధ్యులపై కఠిన చర్యలు

మృతుల కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం

అసెంబ్లీలో ప్రకటించిన సీఎం చంద్రబాబు



**విజయవాడ, ఫిబ్రవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆహార పదార్థాల కల్తీకి పాల్పడేవారిని ఎంత మాత్రం సహించేది లేదని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ప్రజల ప్రాణాలతో చెలగాట మాడాలనుకునే వారిని అత్యంత కఠినంగా శిక్షిస్తామన్నారు.రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్‌లో కల్తీపాల వినియోగంతో మృత్యువాత పడిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.10లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. రాజమహేంద్రవరంలో జరిగిన ఈ ఘటనపై శాసనసభలో మాట్లాడిన సీఎం బాధిత కుటుంబాలకు పరిహారాన్ని ప్రకటించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని తెలిపారు. మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సభలో రాజమహేంద్రవరం ఘటనపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాజమహేంద్రవరం ఘటనలోని బాధితులు వాంతులు, కడుపునొప్పి, డయాలసిస్ సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. క్లీనికల్ పరీక్షల్లో రక్తంలో యూరియా, సీరమ్ క్రియాటినిన్ స్థాయి పెరిగినట్లు వైద్యులు గుర్తించారు. కోరుకొండ మండలం, నరసాపురం గ్రామంలో వరలక్ష్మీ మిల్క్ డెయిరీ 106 కుటుంబాలకు రోజూ పాల సరఫరాచేస్తోంది. ఈ డెయిరీ నుంచి వచ్చిన పాలను తాగి అనారోగ్యం పాలయ్యారని అధికారులు నిర్ధారించారు. ఈ ఘటనలో నలుగురు చనిపోయారు. ఇద్దరు వెంటిలేటర్‌పై ఉన్నారు. మరో 8 మంది చికిత్స పొందుతున్నారు. మృతుల్లో ముగ్గురు 70 ఏళ్లకు పైబడిన వారు, ఒకరు 58 ఏళ్ల వయసు వారు ఉన్నారు. బాధితుల నుంచి నమూనాలను తీసుకుని హైదరాబాద్, విశాఖపట్నం >>2

## రాజమండ్రిలో నలుగురి మృతి

కిమ్స్‌లో చికిత్స పొందుతున్న పలువురు

పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:** రాజమండ్రిలో కల్తీ పాలు వినియోగించి పలువురు మృత్యువాత పడ్డారు ఇప్పటికే నలుగురు మృతి చెందగా పలువురు అనూరియా బారినపడి రాజమండ్రి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు అనూరియా బారినబడి ఎన్ శేషగిరిరావు 72, రాధాకృష్ణ మూర్తి 74, తాడి కృష్ణవేణి 76, తాటి రమణి 58 మృతి చెందారు. పలువురు రాజమండ్రి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్‌లకు చెందిన స్థానికులు పలు వురు ఆదివారం కల్తీపాలు సేవించి అస్వస్థకు >>2

## లడ్డూ కల్తీపై నేడు అసెంబ్లీలో చర్చ



### కిలో రూ.360కి దొరికేది కల్తీ నెయ్యి మాత్రమే

హెరిటేజ్‌కు ఇందాపూర్ డెయిరీ కోకంపెనీ అనడం విడ్డూరం: మంత్రి లోకేష్

**విజయవాడ,ఫిబ్రవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూ కల్తీకి సంబంధించి వాస్తవాలన్నీ రేపు అసెంబ్లీలో పెడతామని అసెంబ్లీ లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్ చాట్‌లో మంత్రి నారా లోకేశ్ చెప్పారు. దేవదేవుడికి జరిగిన మహాపచారం అసెంబ్లీ వేదికగానే బయటపెడతామని అన్నారు. అసెంబ్లీకి రమ్మని ఎవ్వరూ బొట్టుపెట్టి పిలవరని ఎద్దేవాచేశారు. సభకు రావటం సభ్యులుగా వారి బాధ్యత అని గుర్తుచేశారు. దేవుడిని కూడా వైఎస్సార్సీపీ రోడ్డు మీదకు తీసుకురావటం బాధాకరమైన విషయమని మండిపడ్డారు. దేవుడి ఫొటోలతో చట్టసభల్లో ర్యాలీలు ఆక్షేపణీయమని మంత్రి లోకేశ్ అన్నారు.వైసీపీ హయాంలో సాక్షి, భారతి సిమెంట్స్ రూ. వెయ్యి కోట్లు లబ్ధి పొందాయి అన్నారు.మేం ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి లబ్ధి పొందలేదు అన్నారు.కిలో నెయ్యి రూ.360కు ఎక్కడ దొరికినా అది కల్తీయే అన్నారు. మార్కెట్‌లో రూ.వెయ్యి పైన ఉంటే రూ.360కి ఇచ్చేది కల్తీ కాక మరేంటి?అన్నారు. **ఇందాపూర్ డెయిరీ.. హెరిటేజ్‌కు కో కంపెనీ అనడం విడ్డూరంగా ఉంది: లోకేశ్:** కో కంపెనీ ఉండదనే >>2



## తిరుమలలో 'స్వర్ణ'చట్టం!

### తప్పుచేసిన వారిపై ఇక కఠిన చర్యలు

**విజయవాడ,ఫిబ్రవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోనూ స్వర్ణ దేవాలయం తరహాలో చట్టం తీసుకొచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ప్రత్యేక చట్టం ద్వారా తప్పుచేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకునే అధికారం కల్పించనున్నది. ప్రత్యేక చట్టాన్ని టీటీడీకి కూడా తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. స్వర్ణ దేవాలయం చట్టం వెంటనే అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీచేసారు.ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ చర్యలు తీసుకునే వెసులు బాటు ప్రత్యేకచట్టం ద్వారా కల్పించనున్నారు. అన్యమత >>2



## కల్తీ నెయ్యిపై ఏక సభ్య కమిటీకి 'సుప్రీం' ఆమోదం

**విజయవాడ,ఫిబ్రవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం వ్యవహారంలో ఏక సభ్య కమిటీ ఏర్పాటుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిటీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ అంశంపై సోమవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. శ్రీవారి లడ్డూ వ్యవహారంపై సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఇచ్చిన నివేదికపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ కేసులో ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ >>2

## 'మైక్రో ఫైనాన్స్'కు నిండు ప్రాణం బలి



అప్పు చెల్లించినా.. మళ్లీ కట్టాలంటూ వేధింపులు

**ఆత్మకూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** నంద్యాలజిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో మైక్రో ఫైనాన్స్ వేధింపులతో ఓ కుటుంబం పెద్దను కోల్పోయిన విషాద ఘటన హృదయ విదారకంగా మారింది. కార్పెంటర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న తెలుగు రమణ (55) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అల్లుడు అప్పుగా తీసుకున్న డబ్బుల విషయంలో ఇప్పటికే చెల్లింపులు చేసినప్పటికీ మైక్రో ఫైనాన్స్ నిర్వాహకులు వడ్డీ పేరుతో దాదాపు రూ.50 లక్షలు చెల్లించాలని తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. నిరంతరం ఫోన్ కాల్స్, ఇంటి వద్దకు వచ్చి బెదిరింపులు అవమానాలు చేయడం వల్ల తెలుగు రమణ తీవ్ర మనోవేదనకు గురయ్యారని తెలిపారు. పోలీసు ఉన్నతాధికారు >>2

## లిఫ్టుల పునరుద్ధరణకు రూ.595 కోట్లు మంజూరు



అసెంబ్లీలో మంత్రి నిమ్మల వెల్లడి

విజయవాడ, ఫిబ్రవరి 23,ప్రభారాష్ట్ర వ్యాప్తంగా మూతపడ్డ 611 లిఫ్టుల పునరుద్ధరణకు రూ 595 కోట్లు కేటాయించినట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు.. సోమవారం ప్రశ్నోత్తరాలు సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. రాష్ట్రంలో 1008 లిఫ్టులు ఉంటే అందులో 613 పనిచేయడం లేదన్నారు. కేవలం 158 మాత్రమే పనిచేస్తున్నాయని వివరించారు. మిగతావి అరకొరగా పని చేస్తున్నాయి అన్నారు. అలాగే ఓ అండ్ ఎం పనుల కోసం 765 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఓ అండ్ ఎం పనులు కోసం ఆ ప్రభుత్వం కేటాయించింది కేవలం 200 కోట్లు మాత్రమే అని మంత్రి వివరించారు. మేము ఒక ఏడాదిలోనే 708 కోట్ల నిధుల కేటాయించడం చూసి ఆప్రభుత్వానికి మాకు తేడా తెలుసుకోవాలన్నారు. ఐదేళ్ల వైసిపి పాలన లో ఇరిగేషన్ లిఫ్ట్ స్కీమ్స్ విధ్వంసం వల్ల నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు కరువైందన్నారు. 2019 నుండి పైడిమెట్ట ఎత్తిపోతల పథకానికి నిర్వహణ లేకపోవడంవల్ల ఈ ప్రాజెక్టు పరిధిలో 50 ఆయకట్టుకు సాగునీరు అందలేదని మంత్రి చెప్పారు. యనమదుర్రు డ్రైయిన్‌పై 54 ఇన్ లెట్‌లకు గానూ, 46 ఇన్‌లెట్‌లు శిథిలావస్థలో ఉన్నాయన్నారు. గత వైసీపీ పాలనలో ప్రాజెక్టులు, కాలువలు, డ్రైనల నిర్వహణ వ్యవస్థ కుప్ప కూలిపోయింది అన్నారు.గత వైసిపి పాలనలో పూడికతీత, లాకులు, షట్టర్లు, రోప్స్ వంటి పనులు, మరమ్మత్తులు మాట అంటుంచి గ్రీజు మెయింటెన్స్ కూడా పట్టించుకోలేదని ఆయన ఆవేదన.. చెందారు. గత ఐదేళ్లలో రిపేర్లకు ఒక్క రూపాయి ఖర్చు చేయకపోవడంతో లిఫ్ట్ స్కీం లు మూత పడ్డాయని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరిచ్చే విధంగా ఉన్న అన్నినీటి వనరులను సద్వినియోగం చేసుకునే దిశగా ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి రామానాయుడు వివరించారు.

# సామాజిక సమానత్వమే లక్ష్యం

## బిసిలకు 33 శాతం రిజర్వేషన్ల కోసం కమిటీ

పి-4 ద్వారా ఆర్థిక అసమానతలు తొలగింపు: అసెంబ్లీలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్తప్రతినిధి:**సామాజిక సమానత్వం అనే లక్ష్యం కోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శాసనసభలో సోమవారం సంక్షేమ బడ్జెట్ కేటాయింపులపై చర్చించారు. రాజకీయంగా కూడా వెనకబడిన వర్గాలకు ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. సంక్షేమం విషయంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశామని ఉద్ఘాటించారు. ఆటో కార్మికులు, మత్స్యకారులు, చేనేతలకు కూడా మేలు చేశామని తెలిపారు. నిత్యావసర సరకులు కూడా సక్రమంగా అందించేలా సాంకేతికత సాయం తీసుకున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం ఎక్కువ కేటాయింపులు చేశామని చెప్పుకొచ్చారు. బడ్జెట్ కేటా యింపులు అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని వివరించారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా తలసరి ఆదాయం రూ.3 లక్షల నుం చి రూ.54 లక్షలకు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భావితరాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. అంగన్‌వాడీ నుంచి స్కూళ్లు, కాలేజీల వరకూ మంచి విద్య, వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పేద వర్గాల ఆదాయం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించామని సీఎం చెప్పారు. పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తొలగించటానికి చర్యలు తీసుకుంటున్నామని చంద్ర బాబు తెలిపారు. 10 లక్షల బంగారు కుటుంబాలను లక్షమంది మార్గద ర్శకులు దత్తత తీసుకున్నారని వివరించారు. "నిరంతరం పర్యవేక్షిస్తేనే ఏ కార్యక్రమమైనా ఫలితాలనిస్తుంది. అట్టడుగున ఉన్న పేదవర్గాలనూ ఆదుకునేలా పీ4 ప్రణాళికలు ఉన్నాయి. పూటగడవని పేదవారిని ఎలా పైకి తీసుకురావాలో అందరూ ఆలోచించాలి. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించారు. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే పేదరికం ఉండరాదు. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా కూటమికి 94 శాతం విజయం కట్టబెట్టారు. బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కమిషన్ వేశాం. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే సమయానికి రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బీసీ జాబితాలోని కొన్ని వర్గాలను ఎస్సీ, ఎస్టీల్లో చేర్చాలనే డిమాండ్లను కూడా పరిశీలిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ తెచ్చి.. ఆ దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కింది. గిరిజనుల కోసం తెచ్చిన జీఓఎంఎస్ నంబర్3ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ విషయంపై ఏం చేయాలో గిరిజన సంఘాల నుంచి అభిప్రాయలు సేకరించి ముందుకెళ్తాం. మైనార్టీ వర్గాలకు కూటమి ప్రభుత్వం రక్షణ కల్పించింది" అని సీఎం చెప్పారు. సంపద రావాలి అభివృద్ధి జరగాలి. సంపద కొంతమంది దగ్గరే పరిమితమవ్వడం సరికాదు. అందరూ శ్రద్ధగా పనిచేస్తే పీ4 దేశంలోనే ఆదర్శంగా మారుతుంది. ప్రతి ఇల్లు సోలార్ విద్యుత్ తయారు చేసేలా ప్రజాప్రతినిధులు ప్రోత్సహించాలి. త్వరలోనే ప్రతి ఒక్కరికీ ఏఐ డాక్టర్‌ను కేటాయిస్తాం. ఏం తినాలి ఏం చేయాలో ఏఐ డాక్టర్ చెబుతుంది. విశాఖలో 15 బిలియన్ల పెట్టుబడితో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం. అప్పుడు చేసిన రెవెన్యూ పాపాలు కడగడానికే ప్రభుత్వానికి ఏడాది సమయం పట్టిందన్నారు. మద్యం విషయంలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించబోమని సీఎం హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో డబ్బుల కోసం ప్రాణాలను తీసుకున్నారని, కోట్ల రూపాయల ప్రజాధనం దోచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు. ఇసుక విధానంపైనా కూటమి ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ఉందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. >>2

## బెంగాల్ చాణక్యుడు ముకుల్ రాయ్ కన్నుమూత

5లో

రఘురామకృష్ణరాజు కేసు

## ఐపిఎస్ అధికారి సునీల్ అరెస్టు

**విజయవాడ,ఫిబ్రవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** రఘురామకృష్ణరాజును కస్టోడియల్ టార్చర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ ను బీహార్‌లో ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. బీహార్ కేడర్‌కు చెందిన సునీల్ నాయక్ వైసీపీ హయాంలో డిప్యూటేషన్‌పై సీఐడీలో పని చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఆయన బీహార్ వెళ్లిపోయారు. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో సునీల్ పాత్రపై ఫిర్యాదు చేయడంతో విచారణకు రావాలని ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ నోటీసులు జారీ చేసింది. అయితే వాటికి ఆయన స్పందించలేదు.ఈ క్రమంలో ఆయన అరెస్ట్ జరిగింది.

నేటి నుంచి విజయవాడలో

# లెజిస్లేటర్ల క్రీడాపోటీలు

పాల్గొననున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

బరిలో ఆరు జట్లు, 14 అంశాలలో పోటీలు

ప్రారంభించనున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు

**విజయవాడ.ఫిబ్రవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా ప్రతినిధుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించేందుకు క్రీడలను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెజిస్లేచర్ స్పోర్ట్స్ 2026" ను ఘ నంగా నిర్వహించడం జరుగుతుందని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు తెలి పారు. మూడు రోజుల పాటు (ఫిబ్రవరి 24, 25, 26) నిర్వహించే లెజిస్లేచర్ స్పోర్ట్స్ 2026 నిర్వహణపై సోమవారం నగరంలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో శాప్ చైర్మన్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం,దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం వేదికలుగా ఈనెల 24,25,26 తేదీలలో ఈ క్రీడలు జరగను న్నాయన్నారు. రేపు (మంగళవారం) మధ్యాహ్నం 3:00 గంటలకు సభాపతి అయ్యన్న పాత్రుడు చేతుల మీదుగా ఈ క్రీడా ఉత్సవం ప్రారంభం కానుం దన్నారు. 156మంది శాసనసభ్యులు, శాసన మండల సభ్యులు, రాష్ట్ర మంత్రులు ఈ క్రీడలలో పాల్గొననున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, మానవ వనరుల శాఖ మంత్రి మంత్రి నారా లోకేష్ తదితరులు ఈ వేడుకలో పాల్గొంటారన్నారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, చెస్, క్యారమ్స్ వంటి మొత్తం 14 రకాల క్రీడాంశాలలో పోటీలు నిర్వహించనున్నామన్నారు. క్రికెట్‌లో మొత్తం 6 జట్లు పోటీ పడుతున్నాయని. పల్లా శ్రీనివాస్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడు కెప్టెన్లుగా వ్యవహరిస్తారన్నారు. అలాగే కబడ్డీలో వాసంశెట్టి సుభాష్, భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, బి.సి. జనార్దన్ రెడ్డి, రఘురామకృష్ణం రాజు నేతృత్వంలో నాలుగు జట్లు తలపడతాయన్నారు.హోం మంత్రి వంగలపూడి అనితతో పాటు మహిళా ఎమ్మెల్యేలు, మంత్రులు క్రికెట్, బ్యాడ్మింటన్ వంటి క్రీడల్లో చురుగ్గాపాల్గొని తమ క్రీడానైపుణ్యాన్ని చాటనున్నారన్నారని అన్నారు.మీడియాకు ప్రత్యేక గ్యాలరీ, ప్రత్యక్ష ప్రసార (Live) లింకులు >>2



ఎసిబి అధికారులు పట్టుకున్న ఎస్సై అనిల్ కుమార్, రూరల్ సిఐ రమణ

## 4లక్షలు లంచం! పోలీస్ స్టేషన్‌లోనే సిఐ, ఎస్ఐల అరెస్టు

రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన పోలీసులు

**పులివెందుల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** కడప జిల్లా సింహాద్రిపురం మండల కేంద్రంలో సోమవారం జరిగిన ఏసీబీ దాడులు జిల్లావ్యాప్తంగా సంచలనం రేపాయి. సోమవారం ఆంధ్ర ప్రదేశ్ అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ) కడప డీఎస్పీ సీతారామారావు నేతృత్వంలో అధికారులు ఆకస్మికంగా సింహాద్రిపురం పోలీస్ స్టేషన్‌పై దాడులు నిర్వహించి లంచం తీసుకుంటున్న పులివెందుల రూరల్ సీఐ రమణ, ఎస్ఐ అనిల్ కుమార్‌లను అదుపులోకి తీసుకున్నారు.అనంతపురం జిల్లా కేంద్రానికి చెందిన వెంకట బాలాజీ కన్సల్టెన్సీ నిర్వాహకుడు బ్రహ్మం ఫిర్యాదు మేరకు ఈ దాడులు చేపట్టినట్లు ఏసీబీ డీఎస్పీ సీతారామారావు తెలిపారు.సోమవారం మధ్యాహ్నం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అనిల్ కుమార్ రూ.1.50 లక్షలు స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో రూరల్ సీఐ రమణను లింగాల నుంచి పులివెందుల వెళ్తుండగా అడ్డగించి అదుపులోకి తీసుకున్నారు.ఇరువురినీ సింహాద్రిపురం పోలీస్ స్టేషన్‌లో విచారిస్తూ, లావాదేవీలకు సంబంధించిన ఆధారాలు సేకరిస్తున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ సీతారామారావు మాట్లాడుతూ ఇటీవల సింహాద్రిపురం పరిధిలో జరిగిన మహిళ బంగారు గొలుసు చోరీ కేసులో వెంకట బాలాజీ కన్సల్టెన్సీ నిర్వాహకుడు >>2



కల్తీ పాల ఘటనపై అసెంబ్లీలోని ఛాంబర్‌లో సోమవారం సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు

# రాజమండ్రిలో నలుగురు మృతి

>> గురయ్యారు వీరిలో నలుగురు మృతిచెందగా మూత్రవిసర్జన అవ్వక ఇబ్బంది పడుతున్న పలువురిని అధికారులు బంధువులు కలసి రాజమండ్రి కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది. రాజమండ్రిలో అనూరియా కేసులో బారినపడి పలువురు మృతి చెంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటనపై ఆందోళనతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అసెంబ్లీలో ప్రస్తావించారు మృతుల కుటుంబాలకు రూ 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతోపాటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. దీనితో అప్రమత్తమైన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ తో కలిసి ఆసుపత్రిలో చికిత్స



సోమవారం రాజమండ్రి ఆసుపత్రిలో రోగులను పరామర్శిస్తున్న కలెక్టర్

పొందుతున్న రోగులను కలిసి వారికి అందుకున్న వైద్య సేవలపై ఆరా తీశారు చికిత్స పొందుతున్న వారిలో ఐదుగురు ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని ఇద్దరు వెంటిలేటర్పై ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ప్రకటించారు. రాజమండ్రిలో అనూరియా కేసుల కలకలంపై వైద్య ఆరోగ్య ఆహార భద్రత పోలీస్ రెవెన్యూ శాఖలు మున్సిపల్ అధికారులు సమన్వయంగా తక్షణ చర్యలు చేపట్టారు ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇంటింటికి సర్వే నిర్వహించి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. మూత్రపిండ సమస్యలతో ఇప్పటికే 12 మంది నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు కల్తీ పాలు సరఫరా చేసిన కుటుంబాలను గుర్తించి వారి వద్ద నుంచి నమూనాలను సేకరించి హైదరాబాద్ విశాఖపట్నంలోని ప్రయోగశాలలకు పంపించారు నివేదిక రాగానే తదుపరి చర్యలు తీసుకున్నందుకు అధికారులు చర్యలు చేపట్టారు అలాగే చౌడేశ్వరి నగర్ స్వరూప్ నగర్ లో వైద్య బృందాలను ఏర్పాటు చేసి ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. **మంత్రి దుర్గేశ్ ఆరా:** రాజమహేంద్రవరంలోని అనూరియా ఘటనతో మృతుల సంఘటనపై పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆరా తీశారు బాధితుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. భయాందోళన వద్దు సమయం పాటించాలి... అక్యూట్ రెనాల్ ఫెయిల్యూర్ కేసులపై ప్రజలు భయాందోళన చెందవద్దని కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి నరసింహ కిషోర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వై జంక్షన్ లోని క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ డి నరసింహ నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనాతో కలిసి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ చౌడేశ్వరి నగర్ స్వరూప్ నగర్ ప్రాంతాల్లో కిడ్నీ సంబంధిత కేసులు నమోదైన వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తం అయిందని అన్నారు వైద్య ఆరోగ్య పరిపాలన ఆహార భద్రత పోలీస్ రెవెన్యూ మున్సిపల్ పసు సమర్ధక అధికారులు ఇంటింటా సర్వే నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు డయాలసిస్ అవసరమైన 12 మందికి వివిధ ఆసుపత్రిలో చేరగా వీరందరికీ ఒకే పాల వ్యాపారి పాలు సరఫరా చేసినట్లు గుర్తించామని పాల వ్యాపారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. 106 ఇళ్లలోని కుటుంబాలకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని పశుసంవర్ధక శాఖ ద్వారా 46 పశువులకు పరీక్షలు నిర్వహించి నమూనాలను వైజ్ఞానికా మరియు పశుసంవర్ధక శాఖ ప్రయోగశాలకు పంపించినట్లు తెలిపారు.

## నేను పరారీలో లేను.. నా భార్యను అన్యాయంగా కేసులో ఇరికించారు: ఎమ్మెల్సీ అనంతబాబు

**విజయవాడ.ఫిబ్రవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో తాను పరారైనట్లు వచ్చిన కథనాలు నిజం కాదని ఎమ్మెల్సీ అనంతబాబు స్పష్టం చేసారు.వ్యక్తిగత పనుల్లో బిజీగా ఉన్నానన్న అనంతబాబు ఇప్పటి వరకు పోలీసుల నోటీసులు అందలేదని వెల్లడి. కావాలనే తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్నారన్నారు.వైసీపీలో చురుగ్గా ఉన్నవారిని వేధిస్తున్నారని వ్యాఖ్య. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు ప్రభుత్వంపై విరుచుకుని పడ్డారు. తన భార్య లక్ష్మీ ధుర్గ(రోజా)ను ఈ కేసులోకి అన్యాయంగా లాగారన్నారు. ఆమెను నిందితురాలిగా (ఏ2) చేర్చడం రాజకీయ కక్షసాధింపేనని ఆయన మండిపడ్డారు. తాను పరారీలో లేనని, కేవలం వ్యక్తిగత పనులతో బిజీగా ఉన్నానని, తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్య బట్టారు. పోలీసుల నుంచి తనకు ఇప్పటి వరకు ఎలాంటి నోటీసులు అందలేదని, ఒకవేళ నోటీసులు ఇస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన చెప్పారు. ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు తన డిఫాల్ట్ బెయిల్‌ను శాశ్వతం చేసిందని గుర్తు చేస్తూ... ప్రస్తుత కూటమి ప్రభుత్వం తనను, తన కుటుంబాన్ని కావాలనే లక్ష్యంగా చేసుకుందని అనంతబాబు ఆరోపించారు. తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ అంశం వంటి కీలక విషయాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే తన కేసును మళ్లీ హైలైట్ చేస్తున్నారని ఆయన విమర్శించారు. వైసీపీలో చురుగ్గా ఉన్నవారిని వేధించడమే ధ్యేయంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, హైకోర్టులో తాను సవాలు చేసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోవద్దని స్పష్టమైన ఆదేశాలు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. గతంలో పోలీసులు తనకు సహకరించారన్న వార్తల్లో ఎంతమాత్రం నిజం లేదని ఆయన అన్నారు. పోలీసుల సహకారం ఉంటే ఏడు నెలల పాటు జైలులో ఉండాల్సిన అవసరం వచ్చేది కాదని, చట్టం తన పని తాను చేసుకుపోయిందని వెల్లడించారు. ఈ కేసును కులం లేదా రాజకీయ పార్టీతో ముడిపెట్టవద్దని, దీన్ని పూర్తిగా తన వ్యక్తిగత అంశంగా మాత్రమే చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కల్తీకోరులపై కొరడా

>> ల్యాబ్స్‌కు పరీక్షల కోసం పంపించాం. డెయిరీ నిర్వాహకుడు అద్దాల గణేశ్వరరావును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. కాసులకు కక్కుర్తి పడి ఈ కల్తీ వ్యవహారానికి పాల్పడితే సీరియస్‌గా తీసుకుంటాం. విచారణ అనంతరం దోషులపై చర్యలు తీసకుంటాం.రాష్ట్రంలో ఎవరైనా కల్తీకి పాల్పడినా, ప్రజలకు ఇబ్బంది కలి గేలా ప్రవర్తించినా ప్రభుత్వం ఉదాసీనంగా ఉండదు...అత్యంత కఠినంగా వ్యవహరిస్తాం అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

**కల్తీ పాలన ఘటనపై అసెంబ్లీలోని ఛాంబర్‌లో సమీక్ష.** రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్ ప్రాంతాల్లో పాల వినియోగంతో స్థానికులు అస్వస్థతకు గురవడం, పలువురు మరణించారన్న ఘటన తెలియగానే ఉదయమే ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యారోగ్య శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులతో సమీక్షి ంచి ఘటనకు గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందుతున్న వైద్యసాయంపై ఆరా తీశారు. చికిత్స పొందుతున్న వారికి అత్యుత్తమ వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. పాలు వినియోగించిన కుటుంబాల్లోని 75 మంది నుంచి శాంపిల్స్ సేకరించామని, మిగిలిన వారందరి నుంచి కూడా నమూనాలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఫుడ్ సేఫ్టీ, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు తక్షణమే రాజ మహేంద్రవరం వెళ్లి పరిస్థితిని పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. ఈ ఘటనపై మరోసారి అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మంత్రులు, అధికారులతో మధ్యాహ్నం సీఎం చంద్రబాబు సమీక్షించారు.

# సామాజిక సమానత్వమే లక్ష్యం

>>ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పట్టాదారు పాస్ పుస్తకాలపై రాజముద్ర వేయించి ఇచ్చామని సీఎం చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దడానికి సుమారు ఏడాది పట్టిందని చెప్పారు. రాబోయే మూడేళ్లలో ఉత్తరాంధ్రలో అన్ని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాయలసీమలోని ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు.గత ప్రభుత్వం నిలిపేసిన కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 85 స్కీంల పునరుద్ధరణకు రూ.18,701 కోట్లు ఖర్చు పెట్టామని దీని ఫలితంగా కేంద్రం నుంచి నిధుల విడుదల మరింతగా పెరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పునరుద్ధరించడానికి తెచ్చిన వివిధ సంస్కరణలను బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. సాస్కి కింద ఇప్పటి వరకు రూ.6,544 కోట్ల మేర నిధులను వినియోగించుకున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మరో రూ.1,438 కోట్లు సాస్కి నిధులను వినియోగించుకునే అవకాశం ఉందని అన్నారు. సంపద సృష్టిలో భాగంగా ఏపీ వెల్త్ ఫండ్ ఏర్పాటును మంత్రి పయ్యావుల ప్రతిపాదించారు. రూ.100 కోట్ల కార్పస్ తో ఏపీ వెల్త్ ఫండ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ వెల్త్ ఫండ్ ద్వారా దేశంలోని వివిధ ప్రాజెక్టుల్లో పెట్టుబడులను ప్రభుత్వం పెట్టనుంది. ఈ మేరకు ఏపీ వెల్త్ ఫండ్‌లో భాగస్వాములు కావాల్సిందిగా ప్రైవేట్ ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నట్లు బడ్జెట్ లో వెల్లడించారు. వివిధ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా రాష్ట్ర ఖజానాకు ఆదాయం చేకూర్చేలా ప్రభుత్వం ప్రణాళికలు చేసింది.ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

## నేటి నుంచి విజయవాడలో లెజిస్లేటర్ల క్రీడాపోటీలు

>> కూడా ఏర్పాటు చేయడం జరిగిందని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు అన్నారు. శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం బిజీగా ఉండే ప్రజా ప్రతినిధులకు ఈ క్రీడలు ఒక గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయన్నారు. గెలుపోటముల కంటే అందరూ కలిసి ఆడుకోవడం, నవ్వుతూ గడపడమే ఈ క్రీడల ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. గత ఏడాది నిర్వహించిన క్రీడల విజయవంతం స్ఫూర్తితో, ఈ ఏడాది మరింత ఉత్సాహంగా వీటిని నిర్వహిస్తున్నామని శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. శాసనసభ్యులు ఎస్. విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్‌ను ఖేక్రీడా ఆంధ్రప్రదేశ్ఖే గా మార్చాలని పిలుపునిచ్చారన్నారు. గతంలో ఆయన హయాంలోనే గచ్చిబౌలి వంటి అంతర్జాతీయ క్రీడా ప్రాంగణాలు నిర్మించబడ్డాయన్నారు. కరోనా తర్వాత శారీరక దృఢత్వంపై అవగాహన పెరిగిందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో క్రీడలను భాగం చేసుకోవాలని ఆయన కోరారు. నేటి తరం యువత సెల్‌ఫోన్లకు అతుక్కుపోతున్నారని, వారిని శారీరక శ్రమ వైపు మళ్లించడానికి క్రీడలే ఏకైక మార్గమని శాసనసభ్యులు అభిప్రాయపడ్డారు.

**శాసనమండలి సభ్యులు బి. కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ** గతంలో పెద్దలు ప్రారంభించిన క్రీడా సంప్రదాయాన్ని తిరిగి కొనసాగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈవెంట్‌లో మొత్తం 14 రకాల క్రీడా విభాగాలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు శాసన మండలి సభ్యులు కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు.

# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**విజయవాడ,ఫిబ్రవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ఫస్ట్,ఇయర్ పబ్లిక్ పరీక్షలు 2026 ఈ రోజు (ఫిబ్రవరి 23) నుంచి ప్రారంభం అయ్యాయి. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు అర్ధగంట ముందే చేరుకున్నారు.అయితే పరీక్షల నిర్దేశిత సమయానికి నిమిషం ఆలస్యంగా వచ్చిన విద్యార్ధులను కేంద్రాల్లోకి అడుగుపెట్టనివ్వలేదు.దాంతో పలు కేంద్రాల వద్ద 10ల సంఖ్యలో విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. తొలి రోజు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు, మరుసటి రోజు సెకండ్ ఇయర్ పరీక్షలు మొదలవుతాయి. ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 10,57,899 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. ఇందులో 5,31,275 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు కాగా.. 5,26,264 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు హాజరు కానున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో సుమారు 1,02,000 విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1537 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా సుమారు 150 కి పైగా పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్ష సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా కేంద్రంలోకి అనుమతించబోరని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది.ఈక్రమంలో మొదటిసంవత్సరం ఇంటర్‌విద్యార్థులు పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి.

# కుప్ప కూలిన ఎయిర్ అంబులెన్స్

### జార్ఖండ్‌లో ఘోర ప్రమాదం, విమానంలో సిబ్బంది సహా ఏడుగురు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** రాంచినుంచి ఢిల్లీకి వెళుతున్న ఎయిర్ అంబులెన్స్ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. విమానంలో కూలే సమయానికి ఏడుగురు ఉన్నారు. జార్ఖండ్‌లో ఈ విమానం కుప్పకూలిందని సమాచారం. జార్ఖండ్ ఛాత్రా జిల్లాలో ఈ విమానం కూలిపోయిందని ఇద్దరుపైలెట్లు, ఒక పేషెంట్‌తోపాటు ఇద్దరు రోగి సహాయకులు, ఒక డాక్టరు, పారామెడికల్ సిబ్బంది కూడా ఉన్నారు. బీచ్‌క్రాఫ్ట్ సి90 విమానాన్ని రెడ్‌బర్డ్ ఎయిర్‌వేస్ నిర్వహిస్తోంది. జార్ఖండ్ రాజధాని రాంచినుంచి రాత్రి 7.11 గంటలకు బయలుదేరింది. కోల్‌కత్తా ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థతో కాంటాక్ట్‌లోకి వచ్చిన తర్వాత రాత్రి 7.34 గంటలకు విమానం మొత్తం కమ్యూనికేషన్ వ్యవస్థను కోల్పోయింది. కోల్‌కత్తా రాడార్ కాటాక్ట్‌లోకి కూడా రాలేదు. వారణాసికి 100 నాటికల్‌మైళ్ల దూరంలో ఆగ్నేయంగా ఉన్నట్లు డిజిసిఎ వెల్లడించింది. బీచ్‌కాఫ్ట్ సి90 టెయిల్ నంబరు విటి-ఎజెవి అని డిజిసిఎ ప్రకటించింది.



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న ఏసీబీ డిఎస్పి సీతారామారావు, సిఐ నాగరాజులు

# పోలీస్ స్టేషన్‌లోనే సిఐ, ఎస్ఐల అరెస్టు

>>బ్రహ్మంకు ఎలాంటి సంబంధం లేక పోయినా, పోలీసులు తనపై ఒత్తిడి తెచ్చి రూ.4 లక్షలు డిమాండ్ చేయగా తాను అంత మొత్తం ఇవ్వలేనని చెప్పడంతో చివరకు రూ.2 లక్షలకు ఒప్పందం కుదిరిందని, గత శనివారం రూ.50 వేలు చెల్లించగా, మిగతా రూ.1.50 లక్షలు సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. బాధితుడు బ్రహ్మం మీడియాతో మాట్లాడుతూ తాను రికార్డుల ఆధారంగా హీరో హోండా ఫైన్ మోటార్ బైక్‌ను బీహార్‌కు చెందిన దిలీప్‌కు విక్రయించానని తెలిపారు. అయితే ఆ వ్యక్తి సింహాద్రిపురం, పులివెందుల, కదిరి ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్ కేసుల్లో నిందితుడిగా మారినప్పటికీ, అసలు నిందితుడిని వదిలిపెట్టి తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకపోతే కేసులో ఇరికిస్తామని, కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తామని బెదిరించడంతో తాను కడప ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు వెల్లడించారు. నానుంచి నాలుగు లక్షలు అదేవిధంగా తాను కొనుగోలు చేసిన కదిరికి చెందిన షాకిర్ అనే వ్యక్తి నుంచి మరో రూ మూడు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయగా అంతటి డబ్బులు ఇవ్వలేమని రూ నాలుగు లక్షల కు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది అన్నారు. అయితే తాను అంతటి డబ్బులు ఇవ్వలేమని కడప ఏసీబీ అధికారులను ఆశ్రయించగా వారి నేతృత్వంలో దాడులు చేశారన్నారు.

**చర్యలు తప్పవు: డీఎస్పీ సీతారామారావు**

ఈ కేసులో ఎంతటి ఉన్నత స్థాయి అధికారులు ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ డీఎస్పీ సీతారామారావు స్పష్టం చేశారు. బాధితులకు ఏసీబీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ దాడుల్లో ఏసీబీ సీఐ నాగరాజు తదితరులు పాల్గొ న్నారు. జిల్లాలో ఈ ఘటన రాజకీయ, పరిపా లనా వర్గాల్లో తీవ్ర చర్చనీయాం శమవుతోంది. విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# 'మైక్రో ఫైనాన్స్'కు నిండు ప్రాణం బలి

>> లను కలిసి ఫిర్యాదు చేసినా సరైన స్పందన రాలేదని కుటుంబ సభ్యులు మీడియా ముందు వాపోయారు.ఈ సందర్భంగా మృతుడి కూతురు కన్నీటి పర్యంతమై మాట్లాడుతూ నా తండ్రి జీవితాంతం కష్టపడి మమ్మల్ని చదివించాడు.ఎవరి దగ్గరా చేతులు చాచి అడగని వ్యక్తి అని నా భర్త గంగాధర్ అప్పు చేసి కొద్ది డబ్బును తిరిగి ఇచ్చినప్పటికీ నిరంతరం వేధింపులకు గురి చేస్తూ మా తండ్రిని రోజూ అవమానాలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. డబ్బు ఇవ్వకపోతే చూడండి మీ అంతు చూస్తాం అంటూ.. బెదిరించారని.మా తండ్రి ఎంతో ఆవేదనతో బాధపడిన సందర్భాలు చోటుచేసుకున్నాయని తెలిపింది.ప్రతిరోజు వేధిస్తుండడంతోనే చివరకు ఆ అవమానాన్ని భరించలేక ఈ ఘోర నిర్ణయం తీసుకున్నాడు అంటూ ఆవేదన వ్యక్తం చేసింది.మా తండ్రి చావుకు కారణమైన వారందరినీ కఠినంగా శిక్షించాలని మా కుటుంబానికి న్యాయం చేయాలని వేడుకుంది.

ప్రభుత్వం వెంటనే స్పందించి మాకు న్యాయం చేయాలని మీడియా ద్వారా కోరింది మైక్రో ఫైనాన్స్ పేరుతో ఒక నిండు ప్రాణం పోవడందురదృష్టకరమని ప్రజలు అన్నారు. అనపర్తి మండలం కొప్పారం గ్రామానికి చెందిన హరి వెంకటకృష్ణారెడ్డి మరియు అతని బినామీలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# లడ్డూ కల్తీపై నేడు అసెంబ్లీలో చర్చ

>> విషయం సీనియర్ నేత బొత్సకు తెలియదా?అన్నారు. ఆధారాలు లేకున్నా హెరిటేజ్‌పై సెబీకి ఫిర్యాదు అన్నారు. జగన్‌కి క్రికెట్ మ్యాచ్ టికెట్ కూడా తీసుకుంటా.. వాటికి సంబంధించి ఏమైనా ఆధారాలు ఇచ్చారా? నిరూపించారా.? అని వైసీపీ నేతలపై మంత్రి లోకేశ్ ప్రశ్నల వర్షం కురిపించారు. కిలో నెయ్యి రూ.360లకు ఎక్కడ దొరుకుతుందో నిరుపించాలని వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. అవుతుందని చెప్పుకొచ్చారు. మామూలుగా మార్కెట్‌లో కిలో నెయ్యి రూ.1000ల పైన ఉందని తెలిపారు. క్రికెట్ మ్యాచ్‌లో ఇండియా ఫైనల్స్‌కు వెళ్తే ఆ మ్యాచ్ చూసేందుకు తప్పనిసరిగా వెళ్తానని తెలిపారు. అవసరమైతే జగన్ రెడ్డి వస్తానంటే ఆయనకు కూడా తానే టికెట్ తీసుకుంటానన్నారు.

## 'స్వర్ణ'చట్టం

>> స్థులకు డిక్లరేషన్ నిబంధన మరింత కఠినతరం చేయాలనే దిశలో ప్రభుత్వ యోచన చేస్తోంది.సీఎం చంద్రబాబును అసెంబ్లీలోని ఆయన ఛాంబర్‌లో మంత్రులు కలిసిన సందర్భంలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది.ఈ అంశంతో సహా. తిరుమల శ్రీవారి లడ్డూలో రసాయనాల మిశ్రమంపై శాసనసభలో రేపు 4 గంటలపాటు చర్చ చేపడదామని సీఎం మంత్రులకు తెలిపారు. మంగళవారం ఉదయం ప్రశ్నోత్తరాల అనంతరం జీరో అవర్ రద్దు అవుతుంది.అనంతరం ఉ. 10.30 నుంచి మ. 2 వరకు నెయ్యి కల్తీపై చర్చించాలని నిర్ణయం తీసుకున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలతో మాట్లాడించాలని నిర్ణయం తీసుకున్నారు.స్వల్ప అస్వస్థత కారణంగా ఇవాళ సభకు రాని పవన్ కల్యాణ్ రేపు సభకు వచ్చాక డిప్యూటీ సీఎం కూడా చర్చలో పాల్గొనే అవకాశం ఉందన్నారు.రేపు మధ్యాహ్నం 12.30 నుంచి కల్తీ నెయ్యిపై సీఎం చంద్రబాబు ప్రకటన టీటీడీ నిబంధనలు మరింత కఠినతరం చేయాలని నిర్ణయం అన్యమతస్థులు శ్రీవారి దర్శనం చేసుకోవాలంటే డిక్లరేషన్ ఇవ్వాలనే నిబంధన ఇకనుంచి నిబంధనను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసారు.

## కల్తీ నెయ్యిపై ఏక సభ్య కమిటీకి 'సుప్రీం' ఆమోదం

>> లూథ్రాతో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. సిట్ నివేదికను పరిశీలించి.. పరిపాలనా లోపాలు, టెండర్ అవకతవకలు, బాధ్యులను గుర్తించడానికే ఈ కమిటీని నియమించినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది ప్రభుత్వం. అలాగే సీబీఐ సిట్ విచారణకు ఎలాంటి ఆటంకం ఉండదని స్పష్టం చేసింది.ఈ క్రమంలో బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి పిటిషన్‌ను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది.

## వారం - వర్జ్యం

24-02-2026, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
సప్తమి ఉ.7.02, అష్టమి తె.4.52
కృత్తిక మ.3.06
వర్జ్యం : ఉ.6.08-7.35
దు.ఉ.8.51-9.38
2) రా.10.56-11.43
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** పిల్లల విద్య, వివాహ, ఉద్యోగ విషయాలలో శుభపరిణామాలు కని పిస్తాయి. ఏ పని చేసినా దేవుడి మీద భారం వేస్తారు.

**వృషభం:** మార్పురాని వ్యక్తులలో మార్పు తేవడానికి విఫలయత్నం చేస్తారు. ఆర్ధిక వ్యవహారములు లాభిస్తాయి.వస్త్రలాభం.

**మిథునం:** న్యాయ వ్యవహారాలు, కోర్టు తీర్పులు అనుకూలంగా ఉంటాయి. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలిస్తాయి.

**కర్కాటకం :** విద్యా సంబంధమైన విషయాలలో ఈరోజు మీకు అనుకూలంగా ఉంది. అగ్రిమెంట్లు, కాంట్రాక్టులు కలిసివస్తాయి.

**సింహం:** సమాజంలో గౌరవనీయ స్థానంలో ఉన్నవారితో మిత్రత్వం ఏర్పడు తుంది. ఋణ సంబంధమైన చికాకులు తీరతాయి.

**కన్య :** ఎదుటి వారి మనస్తత్వం తెలుసు కోవడం ఎంత కష్టమన్నది మీరు అనుభవ పూర్వకంగా తెలుసుకుంటారు. పూర్తి నమ్మకంతో చేయరు.

**తుల :** పెట్టుబడులు, మదుపులు మొదలైనవి అనుకూలిస్తాయి. సంతాన విద్యా విషయమై ప్రత్యేక చర్యలను చేపడుతారు.

**వృశ్చికం:** ఇవ్వవలసిన ఋణములు, రావలసిన బాకీలు మొదలైన విషయాలు అనుకూలిస్తాయి. సోదరుల నుండి శుభవార్తలు.

**ధనుస్సు:** పనిభారం తట్టుకోలేక పనివిభజన చేసే చర్యలలో భాగంగా మధ్యవర్తులకు ప్రతిష్టాత్మకమైన వ్యవహారాలు అప్పగిస్తారు.

**మకరం:** కొద్దిపాటి పెట్టుబడితో ఎక్కువ లాభాలు లభించే వ్యాపారాలలో చేరమని మిత్రులు వత్తిడి తెస్తారు.

**కుంభం:** నేలవిడిచి సాముచేయరు. కోర్టు వ్యవహారములు మూడువంతులు మీకే అనుకూలము. శుభ ఆహ్వానాలు.

**మీనం :** బంధువులకు సంబంధించిన కొన్ని వ్యవహారములను పర్యవేక్షించవలసి వస్తుంది. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# దోషులు తేలాల్సిందే..

### అక్రమార్కులు ఇక తప్పించుకోలేరు
### అనూహ్యంగా మారుతున్న పరిణామాలు
### కల్తీనెయ్యి దర్యాప్తు ఇక కొలిక్కి!

**తిరుమల,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూప్రసాదాల తయారీకి రసాయనాలు కలిపిన నూనె, ఇతర శాఖాహారపదార్థాలతో కల్తీచేసిన నెయ్యిని సరఫరా చేశారనే అంశంలో అసలు దోషులెవరనే తేల్చేందుకు రాష్ట్రప్రభుత్వం నియమించిన ఏకసభ్యకమిటీకి సుప్రీంకోర్టు ధర్మాసనం ఓకే చెప్పేసింది. దీంతో విశ్రాంత ఐఎఎస్ అధికారి,విశ్రాంత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ కమిటీ కల్తీనెయ్యి వ్యవహారాన్ని లోతుగా అధ్యయనం చేసి గుట్టురట్టుచేయడానికి ముందుకు కదలనుంది. అంతేగాక ఈ కల్తీ పాపంలో భాగస్వాములైన వారెవరు?ఇంతకాలం ఎలా బుకాయించి తప్పించుకుంటూ వచ్చారో,వారెవరెవరిని కమిటీ పిలచి విచారణ చేయాలనే అంశంపై కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం అనుమతించింది. దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాలకు పాపం ఒడిగట్టిన పెద్దలు ఎంతకాలం తప్పించుకోగలరనేది ఇక సాధ్యపడదనే వ్యాఖ్యలు మోధావుల్లో బలంగా వినిపిస్తున్నాయి. తిరుమలకు 2019-24 మధ్యకాలంలో గత వైసిపి ప్రభుత్వంలో అప్పటి వైసిపి బోర్డు పెద్దలు, ఓ అధికారి, టిటిడి మార్కెటింగ్,కొనుగోళ్ళ కమిటీ మొత్తం కలసి ఈ కల్తీనెయ్యి బాగోతంలో భాగస్వామ్యంకావడం, దానివెనుక భారీగా ఆర్థికలావాదేవీలు జరిగాయనే ఆధారాలతో సమగ్ర దర్యాప్తు సిబిఐ సిట్ అధికారులు చేపట్టారు. కల్తీనెయ్యి జరిగిందనేది దాదాపు సిట్ నివేదికలే వెల్లడయ్యాయి. అయితే అసలు దోషులెవరనేది మాత్రం తేల్చలేకపోయారు. ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం ,మంత్రిమండలి కూడా కోట్లాదిమంది హిందూ భక్తుల మనోభావాలతో, విశ్వాసాలతో ముడిపడిన అంశం కావున తీవ్రంగానే పరిగణిస్తోంది. ఈ పాపంలో ఉన్న వారందరినీ తెరపైకి తీసుకురావాలనే బలమైన సంకల్పంతో కేసు విచారణకు విశ్రాంత ఐఎఎస్ అధికారిని ఏకసభ్య కమిటీగా నియమించడం జరిగింది.సిట్ నివేదికను పరిశీలించి తదుపరి పరిపాలన లోపాలు, టెండర్‌లో అవకతవకలు, అసలు బాధ్యులను గుర్తించడానికే ఈ ఏకసభ్యక మిటీని నియమించినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్ళారు. సిట్ విచారణకు ఎలాంటి ఆటంకం ఉండదని విజ్ఞప్తి చేశారు. దీంతో సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా కల్తీనెయ్యిలో అవసరమైన మేరకు విచారణ చేపట్టేందుకు ఏకసభ్యకమిటీకి అనుమతించింది.

**-ఇక పరిణామాలేంటో!-కమిటీ రాకముందే గుబులు:**

తిరుమల లడ్డూలకు రసాయనాలు కల్తీచేసిన నెయ్యిసరఫరా చేసిన పాపంలో మరింత లోతైన దర్యాప్తుకు దినేశ్‌కుమార్ ఏకసభ్యకమిటీకి సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా అనుమతించడంతో ఇక జరగబోయే పరిణామాలేంటనేది మాత్రం ఎవరూ ఊహించలేకపోతున్నారు. అసలు కమిటీ బాధ్యతలు చేపట్టక ముందే ఈ విషయంగా సుప్రీంవరకు వెళ్ళడం, చివరకు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ఓకే చెప్పేయడం అక్రమార్కులకు పెద్ద దెబ్బే. అయితే శాసనసభ,శాసనమండలిలో కూడా ఈ విషయంగా పెద్ద చర్చరచ్చ జరిగింది. ఇప్పుడు కల్తీనెయ్యిలో విచారణకు ఈ కమిటీనే సుప్రీమ్ అయ్యింది. 2019-24 మధ్యకాలంలో టిటిడి నెయ్యి టెండర్ నిబంధనలు ఉల్లంఘన, అప్పటి బోర్డుకు



అనుకూలంగా మార్చు కుని నెయ్యి సరషరా చేయించుకోవడం వంటివాటిపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ముఖ్యంగా 2020-24 మధ్యకాలంలో తిరుమలకు నెయ్యి సరఫరాకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న పాలడైరీ యజమానులు, కాంట్రాక్టర్లు, పాలడైరీల సామ ర్థ్యం, నెయ్యిట్యాంకర్లు సరఫరా, టిటిడి మార్కెటింగ్ గిడ్డంగులు తనిఖీ తదితర అంశాలపై మళ్ళీ దర్యాప్తు చేయనున్నారనేది మాత్రం స్పష్టమవుతోంది. కాంట్రాక్టర్లు, సంస్థలు వంటి వివరాలు ,వీరికి అన్ని రకాలుగా సహకరించిన పెద్దలెవరనేది తేల్చనుంది. అవినీతి నిగ్గు తేల్చేందుకు ,అసలు సూత్రదారులు ఎవరనేది వెల్లడించడానికి ఈ ఏకసభ్యకమిటీ సామ.వేద,దానాలతో రంగ ప్రవేశం చేయనుంది. తిరుపతి ప్రధాన కేంద్రంగా ఈ కమిటీ రెండు మూడురోజుల్లోనే మరింత లోతుగా కీలక వ్యక్తులను విచారణ చేయనున్నారనేది టిటిడిలో తాజా సంచలన వ్యాఖ్యలు. కల్తీనెయ్యి బాగోతంలో సుమారు 250కోట్ల రూపాయలు వరకు అవినీతి జరిగిందనేది సిట్ కూడా తేల్చిన విషయం. కల్తీనెయ్యి వాడకంపై పాత్రధారులను 36మందిని గుర్తించింది. ఇందులో 11మంది టిటిడి అధికారులే కావడం ప్రధానం. మరీ కొందరు అధికారులు కూడా ఉన్నారని తాజాగా తేల్చిన విషయం. కల్తీనెయ్యి అవినీతి మరకల్లో అసలు దోషులను తేల్చి భక్తుల ముందు నిలబెట్టాలనేది ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం.

### ఉద్యోగావకాశాలు సృష్టించే విధంగా

# నాణ్యమైన శిక్షణ

### : టిటిడి జెఇఒ డాక్టర్ శరత్



**తిరుమల,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థినులకు ఉద్యోగావకాశాలు సృష్టించే స్థాయిలో నాణ్యమైన శిక్షణ అందించాలని టిటిడి జెఇఒ డాక్టర్ ఎ. శరత్ పద్మావతి మహిళ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులకు సూచించారు. విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కెరీర్ గైడెన్స్, నాణ్యమైన ఫలితాలు, ఉపాధి అవకాశాల సాధన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. సోమవారం ఉదయం జెఇఒ మహిళ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులతో కలిసి కళాశాలను పరిశీలించారు. పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థినులకు ఉద్యోగావకాశాలు సృష్టించే స్థాయిలో శిక్షణ ఉండాలన్నారు. సాంకేతిక నైపుణ్యా భివృద్ధి (టెక్నికల్ స్కిల్స్) పై మరింత శ్రద్ధ అవసరమని తెలిపారు. తరచూ వృత్తిపరమైన మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థినుల్లో ప్రేరణ, ఆత్మ విశ్వాసం పెంపొందుతాయని చెప్పారు. విద్యార్థినుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలంటే అధ్యాపకులు సమిష్టిగా కృషి చేయాలని, నాణ్యమైన ఫలితాలు సాధించేందుకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఉత్తీర్ణత శాతం తగ్గితే సంబంధిత అధ్యాపకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, ప్రాక్టికల్ ల్యాబ్‌లు, తరగతి గదులను పరిశీలించి విద్యార్థినులతో ముచ్చటించారు. ఏకాగ్రతతో చదువుకుంటేనే ఉన్నత స్థాయి లక్ష్యం సాధ్యమవుతుందని వారికి సూచించారు. టిటిడి నుంచి పూర్తి సహకారం అందుతోందని, అందుకు తగిన విధంగా ప్రతిభను కనబరచాలని విద్యార్థినులకు హితవు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. పద్మావతమ్మ, అదనపు ఆరోగ్యఅధికారి డాక్టర్ సునీల్, ఇఇ ప్రసాద్,డిఇ సరస్వతి, అధ్యాపకులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎర్రన్న స్థానం ప్రత్యేకం : కేంద్ర మంత్రి రామ్మోహాన్ నాయుడు

**- శ్రీకాకుళంలో ఎర్రన్న 69వ జయంతి - జోహార్ ఎర్రన్న అంటూ నినదించిన సిక్కోలు - ఎర్రన్న ఆశయ సాధనకు కృషి చేస్తున్నా : రామ్మోహాన్ నాయుడు - సాగునీరు, ఉపాధి జిల్లాకు చేరువ చెయ్యడమే ఎర్రన్న ఆశయం**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** గల్లీ నుండి డిల్లీ వరకు.. ఎర్రన్న స్థానం ఎప్పుడూ ప్రత్యేకమైనది అని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహాన్ నాయుడు అన్నారు. తన తండ్రి దివంగత ఎర్రంనాయుడు 69వ జయంతి సంధర్భంగా శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా జరిగిన పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. తొలుత తన స్వగృహంలో ఎర్రంనాయుడు చిత్రపటానికి అనంతరం, ఎనబై అడుగుల రహదారి, ఏడు రోడ్ల కూడలి, ప్రజా సదన్ కార్యాలయం, సింహద్వారం కూడలి, పెద్దపాడు కూడలి, నిమ్మాడ కూడలి లో ఎర్రంనాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం నిమ్మాడలోని ఎర్రన్న ఘాట్‌లో కుటుంబ సభ్యులతో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా జోహార్ ఎర్రన్న నినాదాలతో శ్రీకాకుళం జిల్లా మారుమ్రోగింది. ఈ సందర్భంగా మీడియాతో రామ్మోహాన్ నాయుడు మాట్లాడారు. ఎర్రన్న జ్ఞాపకాలను తమ భుజాలపై మోస్తున్న ఆయన అభిమానులకు ఈ సందర్భంగా రామ్మోహాన్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఎర్రన్న నాయకత్వం ఎప్పుడూ ఆదర్శప్రాయమని ఆయన రాజకీయ ప్రవేశంతో ఎన్నో మార్పులు చూశామని అన్నారు. ఆయన జీవితం ఓ రాజకీయ పాఠం అని తెలిపారు. ఆయన వారసత్వం నేను తీసుకుని వస్తే అశేషంగా అభిమానాన్ని చూపారని అన్నారు.

### ఏపి శాసనసభలో ఏడు కీలక బిల్లులకు

# ఆమోదం

**విజయవాడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ మేనేజ్ మెంట్ ఆఫ్ ఇరిగేషన్ సిస్టమ్స్ సవరణ బిల్లు 2026ను మంత్రి నిమ్మల రామానాయుడు శాసనసభలో ప్రవేశ పెట్టారు. 1997 ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య చట్టం ప్రకారం ఇద్దరు పిల్లలు కంటే ఎక్కువమంది కలిగి ఉన్నవారిని ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికకు అనర్హులుగా ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్ర సంతాన ఉత్పత్తి రేటును దృష్టిలో ఉంచుకుని 1997 చట్టానికి సవరణలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. చట్టంలోని 14వ సెక్షన్, సబ్ సెక్షన్(5)ను తొలగిస్తూ ప్రతిపాదనలు ఇస్తున్నామని అన్నారు. సవరణలు ప్రకారం ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు కలిగి ఉన్నా, ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యులుగా పోటీ చేయటానికి అర్హులు అని రామానాయుడు వెల్లడించారు. జైల్లు, సంస్కరణల చట్టంలో సవరణలకు సంబంధించిన బిల్లును శాసనసభ ఆమోదించింది. హోంమంత్రి అనిత ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టగా ఎమ్మెల్యేలు కూన రవికుమార్, ధూలిపాళ్ల నరేంద్ర బలపరుస్తూ మాట్లాడారు. ఖైదీలకు జైలులో సౌకర్యాలు కల్పించటంతో పాటు క్షమా బిక్ష, ఉద్యోగ ఉపాధి అవకాశాలపై సూచనలు చేశారు. మంత్రి అనిత మాట్లాడుతూ వివిధ నేరాల్లో జైలుకు వచ్చిన ఖైదీలను సంస్కరించి వారి ప్రవర్తనలో మార్పు తెచ్చేందుకు వీలుగా చట్టంలో మార్పులు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా ఖైదీల పిల్లల కోసం జైలులో ప్రత్యేకంగా అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఖైదీల నేరచరిత్ర, ప్రవర్తన ఆధారంగా కేటగిరీలుగా విభజిస్తామని తెలిపారు. వ్యవసాయంతో పాటు ఇతర వృత్తులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని వారు బయటకు వెళ్లాక కూడా ఉపాధి అవకాశాలు పొందేలా చర్యలుంటాయన్నారు.

# తిరుమల సమాచారం

## తెప్పోత్సవాలకు పుష్కరిణి సిద్ధం!

### - విజయవంతంగా తెప్ప ప్రయోగాత్మక నిర్వహణ



**తిరుమల,ఫిబ్రవరి 23ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమలేశుని సాలకట్ల తెప్పోత్సవాలకు ముందే సోమవారం సాయంత్రం పుష్కరిణిలో తెప్ప ట్రయల్‌రన్ విజయవంతంగా నిర్వహించారు. మరో మూడురోజుల్లో ప్రారంభంకానున్న వార్షిక తెప్పోత్సవాలకు పుష్కరిణిలో తెప్పను టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, నీటి విభాగం, అటవీశాఖ సంయుక్తంగా సర్వాంగసుందరంగా రూపొందించారు. ఆలయానికి పక్కనే ఉన్న పవిత్రమైన స్వామివారి పుష్కరిణిలో 26నుండి ఐదురోజులు జరిగే ఈ తెప్పోత్సవాలకు టిటిడి అన్ని ఏర్పాట్లుచేసింది. 26వతేదీ నుండి మార్చి 2వరకు ఈ తెప్పోత్సవాలు జరగనున్నాయి. ఇప్పటికే ఈనెల 20 నుండి మార్చి 2వరకు పుష్కరిణిలో స్నానాలు కూడా రద్దుచేసిన విషయం విదితమే. 26 గురువారం నుండి ఈ తెప్పోత్సవాలు ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు 26వతేదీ గురువారం సాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో మూడుచుట్లు తిరిగి భక్తులకు అభయమిస్తారు.

## లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన విఆర్వో

**భోగాపురం ( విజయనగరం జిల్లా ) : ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా భోగాపురం మండలం సవరవిల్లి గ్రామానికి చెందిన వీఆర్వో ఒక రైతు నుంచి లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీకి దొరికి పోయాడు. తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూపరమైన(మ్యూటేషన్ ) పనులు చేసేందుకు రైతు నుండి మూడు లక్షల రూపాయలు విఆర్ఓ డిమాండ్ చేశారు. రైతు నేనంత ఇవ్వలేనని ప్రాధేయ పడినా వీఆర్వో కనికరం చూపించలేదు. ఇస్తే గాని పని కాదని చాకివాలసకు చెందిన రైతు లంక బంగారు నాయుడుని ఇబ్బంది పెట్టాడు. దీంతో రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ప్రజారోగ్యం మరియు మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

నం. 01 to 03/DB/టాయిలెట్స్ & WS/2026 తేది: 19.02.2026

పులివెందుల, మైదుకూరు & జమ్మల మడుగు మునిసిపాలిటీలలో అంచనా విలువ రూ.3.84 లక్షలు 3 పనుల కొరకు మరుగుదొడ్లు మరియు త్రాగునీటి సౌకర్యాల యొక్క 3 నిర్మాణ పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 24.02.2026 ఉ.10.00గం. తదుపరి వివరాలకు www.apeprocurement.gov.in వీక్షించండి. ఫోన్ నం: 9666340103.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్, కడప.

DIPR.NO. 19160/CL/ADVT/1/1/2022-23 తేదీ: 23.02.2026



AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

## AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001(CIN:L36911RJ1996PLC011381)

**అనుబంధం IV (నిబంధన 8(1) చూడండి) స్వాధీనతా ప్రకటన**

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" ఏప్రిల్ 01, 2024 నుండి "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడిన సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు, క్రింద ఇవ్వబడిన పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలి.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 22660001281213, కె.మురళి, కె.మహేశ్వరి | 4-ఏప్రిల్-25 రూ.9,47,988/-, రూపాయలు తొమ్మిది లక్షల నలభై ఏడు వేల తొమ్మిది వందల ఎనభై ఎనిమిది మాత్రమే 26-మార్చి-25 నాటికి మాత్రమే | 19-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ఆ స్థిరాస్తి యొక్క మొత్తం అదంతా (రిజిస్టర్డ్ సెటిల్మెంట్ డీడ్ తేది. 11112022/డాక్.నం.3965/2022 ప్రకారం శ్రీ కె.మురళికి అనుకూలంగా) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తిరుపతి జిల్లా, తొట్టంబేడు ఉప జిల్లా, కె.వి.బి.పురం మండలం, కోవనూరు సర్వే గ్రూప్, కోవనూరు గ్రామ కంఠం సర్వే నం.65/1 ఆ ఇంటి స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం తలుపు నం.2-28, పాత అసెస్‌మెంట్ నం. 102, కొత్త అసెస్‌మెంట్ నం. 134 సరిహద్దుల్లో ఉంది. మధ్యలో కొలత: తూర్పు వైపు 61 అడుగులు లేదా 18.59 మీటర్లు; పశ్చిమ వైపు 61 అడుగులు లేదా 18.59 మీటర్లు; ఉత్తరం వైపు 27 అడుగులు లేదా 8.23 మీటర్లు; దక్షిణం వైపు 27 అడుగులు లేదా 8.23 మీటర్లు; 1647 కొలత చదరపు అడుగులు లేదా 183 చదరపు గజాలు లేదా 152.98 చదరపు మీటర్లు; స్థలం మరియు ఆ స్థలం నిర్మించిన భవనం తూర్పుపడమర 28½ అడుగులు, ఉత్తరదక్షిణ 17½ అడుగులు, 498¾ చదరపు అడుగులు కొలతలు మరియు ఆ భవనం బిగించిన తలుపులు, డోర్‌ఫ్రేమ్‌లు, వాస్తువిల్చి, విద్యుత్ సర్వీస్ నెం.5433126000243 మరియు ఆ భవనం దానిపై ఉన్న అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లు., తూర్పు: చిన్న గురవయ్య ఇల్లు, పడమర: సి.సి. రోడ్, ఉత్తరం: రాజా వీధి, దక్షిణం: కాంతమ్మ ఇల్లు.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 23660002129153, దేవండ్ల రామ్ మోహన్‌రావు, దేవండ్ల జ్యోతి | 17-అక్టోబర్-25 రూ.8,03,892/-, ఎనిమిది లక్షల మూడు వేల ఎనిమిది వందల తొంభై రెండు మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి | 19-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ప్రకాశం జిల్లాసింగరాయకొండ జిల్లా ప్రస్తుత SPSR నెల్లూరు జిల్లాఉలవపాడు రెవెన్యూ మండల్‌వీరవరం గ్రామకంఠం S నం. 498/1/B/3 డోర్ నెం. 6-115 ఇల్లు మరియు స్థలం సరిహద్దులు: సరిహద్దుల లోపల 110 చదరపు గజాలు లేదా 92.40 చదరపు మీటర్ల స్థలం, దీనిలో 506 చదరపు అడుగుల విస్తీర్ణంలో అన్ని ఫిక్చర్లు మరియు సౌకర్యాన్ని కలిగి ఉన్న ACC భవనం సొత్తులు, తూర్పు: తమ్మిశెట్టి ప్రసాద్ స్థలం, పశ్చిమం: చంద్రగిరి మురళి స్థలం, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: దేవండ్ల వాసు ఇల్లు స్థలం

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 23660000073981, బి. మీనాక్షి, బి. భాస్కర్ | 24-సెప్టెంబర్-24 రూ.6,03,725/-, రూపాయలు ఆరు లక్షల మూడు వేల ఏడు వందల ఇరవై ఐదు మాత్రమే 13-సెప్టెంబర్-24 నాటికి | 19-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తిరుపతి జిల్లా, తొట్టంబేడు ఉప జిల్లా, కె వి బి పురం మండలం, కోవనూరు సర్వే గ్రూప్‌లోని కోవనూరు గ్రామ కంఠం సర్వే నం 243-2 ఖాళీ స్థలంలో నిర్మించిన డోర్ నెం. 5-4, అసెస్‌మెంట్ నెం22, తూర్పు వైపు44 అడుగులు లేదా 13.41 మీటర్లు, పశ్చిమ వైపు 44 అడుగులు లేదా 13.41 మీటర్లు మరియు ఉత్తరం వైపు33 అడుగులు లేదా 10.05 మీటర్లు, దక్షిణం వైపు33 అడుగులు లేదా 10.05 మీటర్లు కొలత1452 చదరపు అడుగులు లేదా 161.33 చదరపు గజాలు లేదా 134.87 చదరపు మీటర్ల స్థలం. తూర్పు: వేము వెంకటయ్య ఇల్లు, పశ్చిమం: ఖాళీ స్థలం, ఉత్తరం: సి సి రోడ్, దక్షిణం: బి.రవీంద్ర ఇల్లు

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 23660002068976, పుట్ట అశోక్, పుట్ట కరుణమ్మ | 8-మే-25 రూ.6,16,608/-, రూపాయలు ఆరు లక్షల పదహారు వేల ఆరు వందల ఎనిమిది మాత్రమే 13-సెప్టెంబర్-24 నాటికి | 8-మే-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
(రిజిస్ట్రేషన్ సెటిల్మెంట్ డీడ్ డాక్యుమెంట్ నం. 2873/2023 తేది. 05.08.2023 ప్రకారం పి. అశోక్ కు అనుకూలంగా) తిరుపతి జిల్లా తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా కోట సబ్ రిజిస్ట్రేషన్ వాకాడు మండలం కొండూరు పంచాయతీ అందాలమల గ్రామం గ్రామం Sy. నం. 173 ఆర్‌సిసి ఇల్లు. కొలత 18.155 అంకణం లేదా 145.241 చదరపు గజాల స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి ఇల్లు అసెస్‌మెంట్ నం. 207 1 అంకణం లేదా 72 చదరపు అడుగులు నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో కలిపి, తూర్పు: బి. సుబ్బరాయులు ఇల్లు 31 అడుగుల విస్తీర్ణం, పశ్చిమం: రోడ్డు 31 అడుగుల విస్తీర్ణం, ఉత్తరం: రోడ్డు 42 అడుగుల విస్తీర్ణం, దక్షిణం: పి. నరసయ్య ఇల్లు 42 అడుగుల విస్తీర్ణం.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 22660000641004, కార్లపూడి రమణమ్మ, కార్లపూడి పోలయ్య | 18-జూలై-24 రూ.6,36,264/-, రూపాయలు ఆరు లక్షల ముప్పై ఆరు వేల రెండు వందల అరవై నాలుగు మాత్రమే 17-జూలై-24 నాటికి | 8-మే-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ఆస్తి నెం. కలిగిన తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, కోట సబ్‌రిజిస్ట్రార్, కోట మండలం, కొత్తపాడు గ్రామ పంచాయతీ కోట బిట్ 1 రెవెన్యూ సూరిసెట్టిపాలెం గ్రామం Sy. నెం. 531Aలో ప్రస్తుతం ఉన్న 18 అంకణం లేదా 144 చదరపు గజాల ఖాళీ స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన ఇంటి అసెస్‌మెంట్ నెం.261 మొదలైనవి. 18 అంకణం లేదా 144 చదరపు గజాల ఖాళీ స్థలం సరిహద్దుచే మరియు వెరాండా 144 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నాయి మరియు ఆ భవనం వెంటిలేషన్లు, డోర్‌ఫ్రేమ్‌లు, తలుపులు విద్యుత్తు MTR డిపాజిట్, అన్ని గృహోపకరణాలు సాధారణ ప్రవేశ మరియు నిష్క్రమణ అన్ని సౌకర్య మార్గాలు ప్రీంటి హౌస్ డి. నం. 7-27, అసెస్‌మెంట్ నెం.261, విద్యుత్తు సేవ నం. 312113000716 మరియు దానిపై ఉన్న అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లను ఆభవనం, తూర్పు: చింతల పెంచలయ్య ఇల్లు, పశ్చిమం: సిమెంట్ రోడ్డు, ఉత్తరం:చింతల కృష్ణయ్య ఇల్లు, దక్షిణం: మామిడి కృష్ణయ్య ఇల్లు

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.)23660000866879, తీపలపూడి భువనేశ్వరీ, తీపలపూడి వెంకటాద్రి | 28-నవంబర్-24 రూ.7,23,739/-, రూపాయలు ఏడు లక్షల ఇరవై మూడు వేల ఏడు వందల ముప్పై తొమ్మిది మాత్రమే 13-నవంబర్-24 నాటికి | 19-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
స్థిర ఆస్తి నెం. తిరుపతి జిల్లా తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా కోట సబ్‌రిజిస్ట్రేషన్ వాకాడు మండలం నిడిగుర్తి పంచాయతీ రెడ్డిపాలెం మధ్య గ్రామం Sy. నం.1014 కొలత 20 అంకానం లేదా 160 చదరపు గజాల స్థలంలో, దానిలో 4.86 అంకానం లేదా 350 చదరపు అడుగుల విస్తీర్ణంలో పెంపుడు జంతువులు మరియు A.C.C.సిమెంట్ షీట్ ఇల్లు, 4.86 అంకానం లేదా 350 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు మరియు ఫిక్చర్లతో కూడిన R.C.C.హౌస్ నిర్మించబడింది, తూర్పు: రోడ్డు, 36 అడుగులు, పడమర: వేణు స్థలం, 36 అడుగులు, ఉత్తరం: రమణయ్య స్థలం, 40 అడుగులు, దక్షిణం: M. నాగయ్య ఇల్లు, 40 అడుగులు.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 21660000001401, 22660001010655, రామిశెట్టి పవన్, రామిశెట్టి నాగరాజు, రామిశెట్టి లలిత | 31-డిసెంబర్-24 రూ.8,88,752/-, రూపాయలు ఎనిమిది లక్షల ఎనభై ఎనిమిది వేల ఏడు వందల యాభై రెండు మాత్రమే 12-డిసెంబర్-24 నాటికి | 19-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోట ఉప జిల్లా, చిట్టమూరు మండలం, మల్లం పంచాయతీ, మల్లం గమము ఒబార్వీది నం.274, పటూదర్ మేట సర్వే నం.321-3 Ac.O.68 సెంట్లు లేదా ఆ ప్లాట్ నంబర్ 6లో 17.98 అంకణాలు ఉన్న ప్లాట్లు 3.57 అంకణాలు లేదా 28.56 చదరపు గజాల స్థలంలో 3.57 అంకణాలు 28.56 చదరపు గజాల స్థలం, సరిహద్దు,ఆ ప్లాట్‌లో 225 చదరపు అడుగుల కొలత గల దుకాణం కోసం ACC సిమెంట్ స్లాబ్ మరియు విద్యుత్ సర్వీస్ నం.1079 మొదలైన దుకాణం, అన్ని సౌలభ్య హక్కులు, ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నం.333, మరియు ఆ ACC సిమెంట్ స్లాబ్ దుకాణం అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లను, తూర్పు: కోడూరులోని ప్లాట్ నంబర్ 7లో దుకాణం కోడూరు వెంచమ్మ యొక్క ప్లాట్ నం.7లో షాప్ 27 అడుగులు, పశ్చిమం: ఈ వైపు షేక్ రజియాబీ ప్లాట్ నెం.5లో దుకాణం 29.5 అడుగులు, ఉత్తరం: ఈ వైపు మల్లపు సుందరరామయ్యలో షాప్ ప్లాట్ నెం.9, దక్షిణం: రోడ్డు, ఈ వైపు 9 అడుగులు.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 23660001486576, బి.సుబ్బు, జి.చలపతి | 8-జూలై-25 రూ.3,71,919/-, రూపాయలు మూడు లక్షల డెబ్బై ఒకటి వేల తొమ్మిది వందల పంతొమ్మిది మాత్రమే 8-జూలై-25 నాటికి | 19-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
చిత్తూరు జిల్లా బంగారుపాలెం ఉప జిల్లా మరియు మండలం బేరిమండ జీపి మరియు గ్రామ ఖాతాలు మజర బేరిమండ గ్రామం ఆర్‌సిసి ఇల్లు HD నం.1-388 లో Sy.నం 16/2B తూర్పు నుండి పడమరకు సరిహద్దుగా 50 అడుగులు లేదా 15.24 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణానికి 14.5 అడుగులు లేదా 4.57 మీటర్లు కొలత 725 చదరపు అడుగులు లేదా 80.55 చదరపు గజాల ఖాళీ స్థలం దీనిలో నిర్మించిన ఆర్‌సిసి ఇల్లు తూర్పు నుండి పడమరకు కొలతలు 21 అడుగులు ఉత్తరం నుండి దక్షిణానికి 14.5 అడుగులు నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో కలిపి 304.5 చదరపు అడుగుల విస్తీర్ణం, తూర్పు: రాజా వీధి, పడమర: ఎస్ రత్నయ్య ఇల్లు, ఉత్తరం: బాలాజీ ఇల్లు, దక్షిణం: ఖాళీ బి. భాస్కర్ ఖాళీ స్థలం.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 24660002023960, గుడి చెంచయ్య, గుడి వెంకటరమణమ్మ | 7-నవంబర్-25 రూ.8,62,817/-, రూపాయలు ఎనిమిది లక్షల అరవై రెండు వేల ఎనిమిది వందల పదిహేడు మాత్రమే 6-నవంబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
స్థిరాస్తుల సంఖ్య S.P.S.R నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోవూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, కోవూరు మండలం, వేగూరు పంచాయతీ, వేగూరు గ్రామం, సర్వే నెం. 670-A యొక్క స్థలం 9వ వార్డు, పల్లెపాలెం, డి.నెం. 9/80 దగ్గర, ఆస్తి పన్ను రసీదు ఇం.నెం. 9/86 ప్రకారం, ఇంటి అసెస్‌మెంట్ నెం. 931, స్థలం సరిహద్దు: మొత్తం కొలత 144 చదరపు గజాలు, ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణంతో పాటు, ఈ సరిహద్దుల లోపల 18 అంకణం లేదా 144 చదరపు గజాల విస్తీర్ణం. గజాలు లేదా 120.42 చదరపు మీటర్ల స్థలం, దానిలో 3 అంకణం లేదా 216 చదరపు అడుగుల స్లాబ్ హౌస్, 2 అంకణం లేదా 144 చదరపు అడుగుల షీట్ల ఇల్లు, ఈ ఇంటికి స్థిర తలుపులు, డోర్ ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, విద్యుత్ సర్వీస్ నం. 3711107002274 మీటర్లు, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు మొదలైనవి మరియు దానిలోని అన్ని సౌలభ్య హక్కులతో సహా, తూర్పు: తాళ్లూరు వెంకటేశ్వర్లు ఇల్లు, పశ్చిమం: నెల్లూరు వెంకట రమణమ్మ ఇల్లు,ఉత్తరం: ప్రధాన రహదారి, దక్షిణం: గుడి వెంకటేశ్వర్లు ఇల్లు.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 23660000073881, కుందా మహేశ్వరమ్మ, కుంద రామయ్య | 28-నవంబర్-24 రూ.9,95,112/-, రూపాయలు తొమ్మిది లక్షల తొంభై ఐదు వేల ఒక వంద పన్నెండు మాత్రమే 13-నవంబర్-24 నాటికి | 20-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోవూరు సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయం, విడవలూరు మండలం మునిపర్తి గ్రామ పంచాయతీ మునిపర్తి రెవెన్యూ, విలికలు గ్రామం, S.No 60-2, D.No. 1-30, 18 అంకణాలు లేదా 144 చదరపు గజాల ఖాళీ స్థలం అసెస్‌మెంట్ నంబర్ 648 తో ఉంది, ఈ సరిహద్దులలో 18 అంకణాలు లేదా 144 చదరపు గజాల ఖాళీ స్థలంతో ఇంటి సరిహద్దు ఉంది, 360 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన RCC గృహ సౌకర్యాలు, తూర్పు: దేవుని మన్యం స్థలం, పశ్చిమం: కుంద సుబ్బయ్య స్థలం, ఉత్తరం: కుంద గోపాల్ ఇల్లు, దక్షిణం: వీధి.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 22660000323513 & 23660000795842, బల్లోలు సీనయ్య, బల్లోలు సుజాత | 18-జూలై-24 రూ.11,79,696/-, రూపాయలు పదకొండు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఆరు వందల తొంభై ఆరు మాత్రమే 17-జూలై-24 నాటికి | 18-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
శ్రీమతి బి సుజాతకు అనుకూలంగా రిజిస్టర్డ్ సెటిల్మెంట్ డీడ్ తేది 19032022 డాక్యుమెంట్ నం. 1114/2022 ప్రకారం) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా గూడూరు రిజిస్ట్రార్ గూడూరు మండలం వెడిచెర్ల గ్రామ పంచాయతీ వెడిచెర్ల గ్రామ సర్వే నం. 104 స్థలంలో ఇంటి అసెస్‌మెంట్ నం. 169. కొలత 24 అంకణాలు లేదా 192 చదరపు గజాల స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన RCC భవనం 504 చదరపు అడుగుల కొలతలు మరియు ACC బాత్‌రూమ్ 108 చదరపు అడుగుల కొలతలు మరియు ఆ ఇంటికి విద్యుత్ సర్వీస్ నంబర్. 3111519000304 సాధారణ ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాల అన్ని సౌలభ్య హక్కులు మొదలైనవి. మరియు ఆ ఇల్లు దానిపై ఉన్న అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లు., తూర్పు: సిసి రోడ్, పడమర: మంగళపురు రత్నయ్య ఖాళీ స్థలం, ఉత్తరం: ఎలగనూరు పుల్లయ్య ఇల్లు, దక్షిణం: సిసి రోడ్

తేది: 23/01/2026
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 22630000032841, ఓబుల సుబ్బారావు,, ఓబుల వెంకటరమణమ్మ | 27-మార్చి-25 రూ.7,21,301/-, రూపాయలు ఏడు లక్షల ఇరవై ఒక్క వేల మూడు వందల ఒక్కటి మాత్రమే 26-మార్చి-25 నాటికి | 18-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తేదీ 25112021 శ్రీ సుబ్బారావు అనుకూలంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా గూడూరు ఉప జిల్లా గూడూరు మండలం, గూడూరు మునిసిపాలిటీ దివిపాలెం గ్రామ పంచాయతీ ప్రాంతం దివిపాలెం గ్రామ సర్వే నం. 1678 అసెస్‌మెంట్ నం. 453 ఇల్లు మరియు ఖాళీ స్థలం 10 అంకణం లేదా 80 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది మరియు ఆ స్థలంలో నిర్మించబడిన RCC భవనం 434.88 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది మరియు ఆ భవనం స్థిర విద్యుత్ సేవ తలుపులు వెంటిలేషన్లు అన్ని ముఖ్యమైన వస్తువులు అన్ని ఎసెమెంట్ హక్కులు మరియు ఆ భవనం దానిపై ఉన్న అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లు, తూర్పు: సరోజనమ్మ ఇల్లు మరియు రాజేశ్వరమ్మ ఇల్లు, పశ్చిమం: ఓబుల వెంకటేశ్వర్లు ఇల్లు, ఉత్తరం: S D ఖాదర్ బాషా ఇల్లు, దక్షిణం: వీధి

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 23660001277660, గుండుబోయిన ప్రసాద్, గుండుబోయిన అనూష | 7-మార్చి-25 రూ.5,07,892/-, రూపాయలు ఐదు లక్షల ఏడు వేల ఎనిమిది వందల తొంభై రెండు మాత్రమే 24-ఫిబ్రవరి-25 నాటికి | 18-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తిరుపతి జిల్లా గూడూరు సబ్ రిజిస్ట్రేషన్ గూడూరు మండలం దివిపాలెం గ్రామ పంచాయతీ ప్రాంతం ప్రస్తుతం గూడూరు మున్సిపాలిటీ పడమర గూడూరు గ్రామం సర్వే నం 1678 అసెస్‌మెంట్ నం 1029019984 12½ అంకనం లేదా 100 చదరపు గజాల స్థలం RCC మరియు ACC విస్తీర్ణం 12½ అంకనం లేదా 100 చదరపు గజాల స్థలం మరియు దానిలో 216 చదరపు అడుగుల RCC ఇల్లు నిర్మించబడింది 144 చదరపు అడుగుల ACC ఇల్లు నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో పాటు విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నం 3111433006503 మొదలైనవి. తూర్పు: రోడ్డు, పడమర:మంచాల మోహన్ ఇల్లు, ఉత్తరం: ఖాళీ స్థలం షేక్ మౌలాలి, దక్షిణం: రోడ్డు

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 23660000848973, పేరం లక్ష్మీనారాయణ, పేరం శైలజ | 31-అక్టోబర్-25 రూ.7,26,851/-, రూపాయలు ఏడు లక్షల ఇరవై ఆరు వేల ఎనిమిది వందల యాభై ఒకటి మాత్రమే 31-అక్టోబర్-25 నాటికి | 19-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
SPSR నెల్లూరు జిల్లానెల్లూరు ఆర్.డి. కావలి ఎస్.ఆర్. గూడూరు మండలం, మోచెర్ల గ్రామ పంచాయతీమోచెర్ల గ్రామం మజారా తెట్టు గ్రామం S.No. 224/1- 55 అంకణం లేదా 440 చదరపు గజాల విస్తీర్ణంలో ఇల్లు మరియు స్థలం సరిహద్దులుగా ఉన్నాయి. సరిహద్దుల లోపల 55 అంకణం లేదా 440 చదరపు గజాల విస్తీర్ణంలో అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన స్థలం, తూర్పు: రైల్వే భూమి, పశ్చిమం:రోడ్డు, ఉత్తరం: పేరం జలావా స్థలం, దక్షిణం: గొరిసెట్టి సుధాకర్ స్థలం.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 23660000580986, వెంకళ రాజు రమణ రాజు, వెంగళ రాజు కోటేశ్వరమ్మ | 24-అక్టోబర్-25 రూ.3,84,212/-, రూపాయలు మూడు లక్షల ఎనభై నాలుగు వేల రెండు వందల పన్నెండు మాత్రమే 23-అక్టోబర్-25 నాటికి | 18-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
స్థిరాస్తులు ప్రకాశం జిల్లాచీమకుర్తి జిల్లా చీమకుర్తి మండలంనేకునంబాద్ గ్రామ పంచాయతీ ప్రాంతం నేకునంబాద్ గ్రామం S.No.164/3-ఎకరాల విస్తీర్ణం 1-48 సెంట్లుఇందులో 145.2 చదరపు గజాల స్థలం సరిహద్దులో ఉంది. సరిహద్దుల లోపల తిరిగి విస్తీర్ణం 0-03 సెంట్లు లేదా 18 గదీలు లేదా 145.2 చదరపు గజాలు లేదా 120.42 చదరపు మీటర్ల స్థలం అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో, తూర్పు: 14 లింక్‌లు వెడల్పు ఈ వైపు రోడ్డు 26½ లింక్‌లు, పశ్చిమం: మిగిలిన మామిళ్లపల్లి నరసింహారావు స్థలం ఈ వైపు 26½ లింక్‌లు, ఉత్తరం: విరుదురాజు వీర నారాయణరాజు స్థలం ఈ వైపు 114 లింక్‌లు, దక్షిణం: వెంగళరాజు కోటిలింగమ్మ స్థలం ఈ వైపు 114 లింక్‌లు

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 23630000023036, శిఖా నాగేశ్వరరావు, శిఖా రాజెమ్మ | 29-అక్టోబర్-25 రూ.8,37,045/-, రూపాయలు ఎనిమిది లక్షల ముప్పై ఏడు వేల నలభై ఐదు మాత్రమే 28-అక్టోబర్-25 నాటికి | 18-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ప్రకాశం జిల్లా ఒంగోలు రోడ్డు చీమకుర్తి Sd చీమకుర్తి మండలం రాజుపాలెం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ రాజుపాలెం లక్ష్మీపురం గ్రామం D నెం 149/3 డోర్ నెం 1-4 అసెస్‌మెంట్ నెం 820 సరిహద్దుల లోపల సరిహద్దులుగా ఉన్న 363 చదరపు గజాల స్థలం విస్తీర్ణం అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన 363 చదరపు గజాల స్థలం విస్తీర్ణం, తూర్పు: పిల్లి కోటేశ్వరరావు భూమి,పశ్చిమ: బజార్, ఉత్తరం: ఇల్లి కృష్ణ ఇల్లు, దక్షిణం: గుంటూరి ఇజ్రాయెల్ స్థలం

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 22660000640636, వల్లం మస్తానయ్య, వల్లం వల్లెమ్మ | 30-సెప్టెంబర్-24 రూ.8,24,500/-, రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై నాలుగు వేల ఐదు వందలు మాత్రమే 13-సెప్టెంబర్-24 నాటికి | 18-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా జిల్లా ప్రస్తుతం తిరుపతి జిల్లా తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా కోట ఉప జిల్లా చిట్టమూరు మండలం ఆరూర్ గ్రామ పంచాయతీ ఆరూర్ రెవెన్యూ గ్రామ సర్వే నెం. 234-1లో 25 అంకం స్థలం మరియు ఆ స్థలం నిర్మించిన ఇంటి అసెస్‌మెంట్ నెం. 272, 25 అంకం లేదా 200 చదరపు గజాల స్థలంలో ఉంది మరియు ఆ స్థలం నిర్మించిన భవనం 561.6 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది మరియు ఆ భవనం అన్ని గృహోపకరణాలను సాధారణ ప్రవేశ మరియు నిష్క్రమణ హక్కులను కలిగి ఉంది ప్రస్తుతం ఇంటి తలుపు నం. 3-59 మరియు ఆ భవనం దానిపై అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లు, తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: వల్లం గున్నయ్య ఇల్లు, దక్షిణం: ముసునూరు రాజేశ్వరమ్మ ఇల్లు

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 23630000016240, ఎ.సురేష్, ఎ.అనిత | 31-డిసెంబర్-24 రూ.10,30,668/-, రూపాయలు పది లక్షల ముప్పై వేల ఆరు వందల అరవై ఎనిమిది మాత్రమే 12-డిసెంబర్-24 నాటికి | 18-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
చిత్తూరు జిల్లా చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కార్వేటినగరం ఉప జిల్లా, ఎస్.ఆర్.పురం మండలం మేడవాడ గ్రామం జంగాలపల్లి గ్రామం జంగాలపల్లి గ్రామం R.C.C.ఇల్లు & ఖాళీ స్థలం Sy.No. 60/11సరిహద్దులో: ఈ కొలత మధ్య, తూర్పు నుండి పడమర30 అడుగులు లేదా 9.144 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం 33 అడుగులు లేదా 10.058 మీటర్లు. 990 చదరపు అడుగులు లేదా 1 10 చదరపు గజాల స్థలం, నిర్మించబడ్డయితే R.C.C.ఇల్లు మరియు నిర్మాణాలు మొదలైనవి, తూర్పు: కె. మార్కొండ రెడ్డి ఇల్లు, పడమర: ఎ.ధనమ్మ ఇల్లు, ఉత్తరం: CC రోడ్డు, దక్షిణం: పి.శశిరేఖ భూమి

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 24660001723250, టి.అహ్మద్ బాషా, తైలూర్ రుక్సానా | 24-అక్టోబర్-25 రూ.8,68,334/-, రూపాయలు ఎనిమిది లక్షల అరవై ఎనిమిది వేల మూడు వందల ముప్పై నాలుగు మాత్రమే 23-అక్టోబర్-25 నాటికి | 18-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
స్థిరాస్తుల వివరాలు చిత్తూరు జిల్లా, పుంగనూరు ఉప జిల్లా, పుంగనూరు మండలం, పుంగనూరు మునిసిపాలిటీ, పుంగనూరు పట్టణం, 27వ బ్లాక్, ఉబేదుల్లాఖాన్ కాంపౌండ్ వాల్ ఎటిగడ్డపాళ్యం రోడ్ నివాస ప్రాంతం, మేలుపట్ల గ్రామ ఖాతాలు సర్వే నం. 141/4 ఆ స్థలంలో నిర్మించబడిన RCC భవనం తలుపు నం. 27-141/15-4, అసెస్‌మెంట్ నం. 1010006319, H.S.C.నం. 3694 సరిహద్దు మధ్య కొలతలు: తూర్పుపడమర 21.5 అడుగులు లేదా 6.553 మీటర్లు, ఉత్తర దక్షిణం 93 అడుగులు లేదా 28.346 మీటర్లు: 222.16 చదరపు గజాల ఖాళీ స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన RCC భవనం తూర్పుపడమర 21.5 అడుగులు: ఉత్తర దక్షిణం 93 అడుగులు. 1999.5 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న భవనం, తలుపులు, తలుపుల చట్రాలు, వెంటిలేషన్లు, ఐనుప షట్టర్, విద్యుత్ మీటర్, వైరింగ్, లైట్లు, నీటి కుళాయి, తూర్పు వైపు గోడ 1/2 వాటా కుడివైపు మిగిలిన గోడకు పూర్తి హక్కులు మరియు దానిపై అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లను నిర్మించడం, తూర్పు: పీరాసాహెబ్ ఇల్లు,పశ్చిమ: ఆర్. ఫైరోజా బేగం ఇల్లు, ఉత్తరం: ఉబేదుల్లాఖాన్ కాంపౌండ్ వాల్‌కు దారితీసే రహదారి, దక్షిణం: ఎటిగడ్డపాళ్యంకు దారితీసే రహదారి.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 22660000793647,ముస్తూరి ముని వెంకటప్ప, యం. ఈశ్వరమ్మ | 31-అక్టోబర్-25 రూ.5,03,908/-, రూపాయలు ఐదు లక్షల మూడు వేల తొమ్మిది వందల ఎనిమిది మాత్రమే 31-అక్టోబర్-25 నాటికి | 18-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
చిత్తూరు జిల్లా పుంగనూరు ఉప జిల్లా చౌడేపల్లి మండలం లద్దిగాం గ్రామ పంచాయతీ లద్దిగాం సర్వే గ్రూప్ లద్దిగాం గ్రామం బస్తీ డి.నెం. 2-23-1 అసెస్‌మెంట్ నం. 358-హెచ్.ఎస్.సి. నం. 5234108000618-గ్రామకంఠకం సర్వే నం. 57-సరిహద్దు: తూర్పు నుండి పడమర 22 అడుగులు లేదా 6,706 మీటర్లు. ఉత్తరం నుండి దక్షిణం 52 అడుగులు లేదా 15.850 మీటర్లు. 127.11 చదరపు గజాల స్థలం మరియు దానిలో 648 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడింది. Fts Rcc హౌస్ టుగెదర్ స్ట్రక్చర్స్ & ఫిక్చర్స్, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం. 5234108000618 ఇన్ అసెస్‌మెంట్ నెం. 358, మొదలైనవి. తూర్పు: రోడ్డు,పశ్చిమ: పి. మునిస్వామి ఇల్లు, ఉత్తరం: రెడ్డెప్ప ఇల్లు, దక్షిణం: ఎం. చిన్న పాపమ్మ ఇల్లు.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 22660000951171, ఎస్.షబీర్, ఎస్.మెహర్ తాజ్, షేక్ ఫరీదా, సబ్హాన్ | 06-ఆగస్టు-25 రూ.5,97,972/-, రూపాయలు ఐదు లక్షల తొంభై ఏడు వేల తొమ్మిది వందల డెబ్బై రెండు మాత్రమే 05-ఆగస్టు-25 నాటికి | 18-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
చిత్తూరు జిల్లా, జెడ్.పి.పి. పుంగనూరు ఉప జిల్లా, పుంగనూరు మండలం, ఎం.పి.పి. ఊంగనూరు సర్వే గ్రూప్, పుంగనూరు మునిసిపాలిటీ, పుంగనూరు పట్టణం, 3వ రోడ్ బ్లాక్, వాములదిన్ని రోడ్డు, డ్రై సర్వే నం. 57/3, మొత్తం విస్తీర్ణం 4.72 సెంట్లు నుండి 1.18 సెంట్లు ఆ ఖాళీ స్థలం మధ్య సరిహద్దులో కొలతలు: తూర్పుపడమర 283/4 అడుగులు లేదా 8.458 మీటర్లు; ఉత్తర-దక్షిణం 39½ అడుగులు లేదా 11.963 మీటర్లు; విస్తీర్ణం 121 చదరపు గజాలు. ఖాళీ స్థలం మరియు దాని నిర్మాణంలో ఉన్న గజాలు ప్రస్తుతం ఇంటి తలుపు నెం. 3-96/49-1/4-5, పుంగనూరు మునిసిపాలిటీ అసెస్‌మెంట్ నెం. 1010013137, విద్యుత్ సేవ నెం. 5234406020966 మరియు ఆ భవనం అన్ని ఫిక్చర్లు మరియు దానిపై ఫిట్టింగ్‌లు. R.C.C. నిర్మాణం., తూర్పు: అమెరికన్ బంగ్లా కాంపౌండ్ వాల్;, పశ్చిమం: షేక్ నూర్జన్ ఖాళీ స్థలం;, ఉత్తరం: చింతపల్లి కృష్ణప్ప ఖాళీ స్థలం;, దక్షిణం: 12 అడుగుల వెడల్పు రోడ్డు.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం.పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (Loan A/C No.) 23630000044066, చిన్న చంగన్న గారి క్రిష్ణరెడ్డి, చిన్న చంగన్న ప్రమీల | 25-జూలై-25 రూ.9,80,461/-, రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై వేల నాలుగు వందల అరవై ఒకటి మాత్రమే 25-జూలై-25 నాటికి | 18-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
చిత్తూరు జిల్లా పుంగనూరు ఉప జిల్లా పుంగనూరు మండలం మేలుందొడ్డి సర్వే గ్రూప్ సింగిరికుంట పంచాయతీ అరవపల్లె గ్రామం 144.44 చదరపు గజాల స్థలం 273/11 నుండి 0-50 సెంట్లు 273/13 విస్తీర్ణం 0-11 సెంట్లు మరియు 273/14 విస్తీర్ణం 1-48 సెంట్లు 273/14 విస్తీర్ణం 1-48 సెంట్లు తూర్పు నుండి పడమర వరకు సరిహద్దులతో రెండు వైపులా 65 అడుగులు లేదా 19.812మీ. ఉత్తరం నుండి దక్షిణం వరకు రెండు వైపులా 20 అడుగులు లేదా 6.096 మీటర్లు మొత్తం 144.44 చదరపు గజాలు ఖాళీ స్థలం, తూర్పు: 15 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: విక్రేత స్వంత భూమి. ఉత్తరం: విక్రేత స్వంత భూమి. దక్షిణం : విక్రేత స్వంత భూమి

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు (చట్టం 2002) సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8(6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాము".
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏదైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

సం/-
అధీకృత అధికారి
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.

వార్త


పొదుపు చేయాల్సిన చోట ఖర్చు పెట్టకు. ఖర్చు పెట్టాల్సిన చోట పొదుపు చేయకు. పొదుపే ఒక పెద్ద ఆదాయం.

-ఎమ్. షాగిన్యాన్

# కాటేస్తున్న కల్తీపాలు

కల్తీ, కల్తీ.. ఎటుచూసినా కల్తీ. ఇక్కడ, అక్కడ అని కాదు. తాగే నీటిలో కల్తీ, పాలల్లో కల్తీ, తినే పప్పులో కల్తీ, ఉప్పులో కల్తీ, విత్తనాల్లో కల్తీ, నూనెలో కల్తీ,చివరకు ప్రాణాపాయస్థితి నుండి కాపాడే అత్యవసర మందుల్లో కల్తీ, అది, ఇదిఅనికాదు. ఎక్కడ చూసినా కల్తీమయం అయిపోతున్నది. ఇది కలియుగం కాదు, కల్తీయుగంగా మారిపోతున్నదేమోననిపిస్తున్నది.రానురాను కల్తీ మనిషి మనుగడకే ప్రమాదంవాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. అన్నిటి కంటే ముఖ్యంగా పసిపిల్లల నుండి వయోవృద్ధుల వరకు నిత్యంవాడే పాలల్లో కల్తీ రానురాను తీవ్రరూపం దాల్చడం ఆందోళన కలిగించే అంశం. తాజాగా పశ్చిమగోదావరి జిల్లా, రాజమహేంద్రవరంలో కల్తీపాలు తాగి ఇప్పటికే నలుగురుమరణించగా, మరో పన్నెండు మందివరకు ఆస్పత్రుల్లో మృత్యువుతో పోరాడుతున్నారు. లాలాచెరువు సమీపాన చౌడేశ్వరీనగర్ పరిసర ప్రాంతాల్లో ఈ నెల పదిహేనోతేదీ శివరాత్రి రోజు నుండి కొంద రికి వాంతులు అవడం, మూత్ర విసర్జన కాకపోవడంతో పొట్ట ఉబ్బడం తదితర సమస్యలతో దాదాపు పద్నాలుగు మంది ఒక్కొక్కరుగా వివిధ ఆస్పత్రుల్లో చేరారు. వీరిలో ఇద్దరు ఆదివారం మృతిచెందగా, మరో ఇద్దరు నేటి తెల్ల వారుజామున మృతిచెందారు. బాధితుల్లో ఎక్కువ మంది అరవైయేళ్ల పైబడిన వారే కాగా, ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అనారోగ్యానికి గురికావడం, ఈ సంఖ్య అంతకంతకు పెరుగుతుండడంతో ఆదివారం అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆస్పత్రులపాలైన బాధితులందరికీ ఒకేవ్యక్తి పాలు పోస్తుండటంతో అక్కడ కల్తీ జరిగి ఉండవచ్చునని అనుమానిస్తున్నారు. ఆవ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. పాలల్లో కల్తీ జరగడం తెలుగు రాష్ట్రాల్లో ఇది మొదటిసారి కాదు.చివరిది కూడా కాకపోవచ్చు. గతంలో తెలంగాణలో నల్గొండజిల్లాలో ఒక వ్యాపారి ఇంటిపైదాడి చేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేసిన కృత్రిమపాలను స్వాధీనం చేసుకున్నారు. అక్కడే కాదు తరుచుగా వివిధ ప్రాంతాల్లో కల్తీ పాలు పట్టుబడుతూనే ఉన్నాయి.దేశవ్యాప్తంగా సేకరించిన ప్రతి మూడు పాల నమూనాల్లో ఒక దాంట్లో కల్తీ ఆనవాళ్లు కనపడుతున్నట్లు నిర్ధారించారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశంలో కూడా పాల ఉత్పత్తికి, వినియోగానికి తేడా అంతకంతకు పెరిగి పోతున్నది. దీని భర్తీ చేసేందుకు రసాయనికాలతోకూడిన పాలతోపాటు రకరకాల మార్గాలలో కల్తీపాలను పెంచు కుంటున్నారు. కొందరు వ్యాపారులు పశువుల్లో కృత్రిమంగా పాలఉత్పత్తిని పెంచేందుకు అత్యంత ప్రమాదకరంగా ఆక్సీ దూసిన్ ఇంజక్షన్‌లు విచ్చలవిడిగా వాడుతున్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా తెప్పించి ఒక ముఠా పాల ఉత్పత్తిదారులకు సరఫరా చేస్తున్న వైనాన్ని,ఔషధ నియంత్రణ అధికారులువలపన్ని గతంలో పట్టుకున్నారు. ఈఇంజక్షన్లు చేయడం వల్ల గెదె సహజంగా ఇచ్చే పాలకంటే రెండు, మూడు రెట్లు ఎక్కువగా ఇస్తాయంటున్నారు. దీంతో పాలఉత్పత్తిదారులు కొందరు ఇంజక్షన్‌లు ఇచ్చి తమ ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అవలంబిస్తున్నారు. కానీ ఈ ఇంజక్షన్ ఇచ్చిన గెదెల పాలు తాగడం వల్ల హార్మన్ల సమతుల్యత దెబ్బతింటుందని,చిన్నతనంలోనే మోకాళ్ల సమస్యలు, తదితర శారీరక రుగ్మతలు సంభవించే అవకాశాలున్నట్లు వైద్య నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఎంతోకాలంగా ఇలాంటివ్యాపారులు కొందరు పాలశీతల కేంద్రాలకుకూడా సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు కూడాఉన్నాయి. గ్రామాల నుండి పాలు తీసుకొనివచ్చి అమ్ముకునేవారు ఎక్కడ పడితే అక్కడ ఏ నీళ్లు అంటే ఆ నీళ్లు కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనాలు ఉన్ననీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం పడుతున్నది. ఉత్పత్తికి, డిమాండ్‌కు ఉన్న లోటును భర్తీచేసేందుకు ప్రభుత్వపరంగా త్రికరణశుద్ధిగా ప్రయత్నాలు జరగడంలేదనేచెప్పొచ్చు. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు విఫలమవుతున్నాయి. భారీఎత్తున చిన్న,సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలుఇచ్చే సంకరజాతి ఆవులను, బర్రెలను ఏనాటినుంచో సరఫరా చేస్తూనే ఉన్నారు. కానీ ఆ రైతులు అవసరమైన మౌలికవసతులు కల్పించకపోవడంతో ఎనభై శాతంపైగా గిట్టుబాటుకాక ఆ రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు. అందుకే గ్రామాలనుంచి పాల ఉత్పత్తి అంతకంతకు తగ్గిపోతున్నది. ఇప్పుడు నగరాల నుంచి గ్రామాలకు ప్యాకెట్ పాలు సరఫరా చేయాల్సి న దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి.ప్రైవేట్ డెయిరీలువిజృంభించిపోతున్నా అదేసమయంలో సహకార రంగం నడుస్తున్న అతిపెద్ద డెయిరీలు నష్టాలబాటలో మూసివేతకు దగ్గరలో ఉన్నాయి.కొన్నిమూసివేశారుకూడా. పాలకుల వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళికలులేవు. రైతులకు ప్రోత్సాహకాలు మాటలవరకే పరిమితమవుతు న్నాయి. ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొని ఒకస్పష్టమైన ముందస్తు ప్రణాళిక ప్రకారం పాలఉత్పత్తిని పెంచేచర్యలుతీసుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారనడంలో సందేహం లేదు. మన పూర్వీకులు ఈ విషయంలో ఎంతో ముందుచూపుతో వ్యవహరించారని చెప్పొచ్చు.మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితేతప్ప కోట్లాది గ్రామీణ పేదల ఆర్థిక పరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాలఉత్పత్తి అందుకు ఒక మార్గం. కానీనేటి పాలకులు దాన్ని విస్మరిస్తున్నారు.ఫలితంగాపాల కల్తీ పెరిగిపోతున్నది. ఇదేపరిస్థితి కొనసాగితే కొరత తీవ్రరూపందాల్చి దాన్ని భర్తీచేసేందుకు దళారులు కల్తీమార్గంలో విజృంభిస్తారు. ఇది మనిషి మనుగడకే ప్రమాదకరం.

ప్రతి ఒక్కరికీ తనని గురించి బహుకొద్దిగా మాత్రమే తెలుస్తుంది. మనిషికి తనని తాను తెలుసుకోవడం చాలా కష్టమైన పని.



సిసిరో

బలహీనతకి పరిష్కారం దాని గురించి చింతించడం కాదు. బలం పెంచుకోవడం గురించి ఆలోచించడం.



జార్జి ఎలియట్

# ప్రజావాక్కు



## ఇచ్చిన హామీలను నెరవేర్చండి

ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి రావాలని పార్టీలకు చెందినఅధికారులుముందువెనుకఆలోచించకుండా సాధ్యాసాధ్యాలనుపరిశీలించకుండా హామీలవర్షం కురిపేస్తుంటారు. అధికారంలోకి వచ్చాక హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుంటారు. అయితే ఒకరుమోసం చేసినా మరొకరు మంచిచేయకపోతారా అనేఆశతో ప్రభుత్వాలను మారుస్తుంటారు. అలానే సంవత్సరం ముందు ఎపిలో ప్రభుత్వ మార్పిడి చేశారు. వై.యస్ఆర్‌సిపిని తప్పించి తెలుగుదేశంకి పట్టం గట్టారు.ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలుకు నోచుకోలేదని అనుకుంటున్నారు.గత ప్రభుత్వానికి ఇప్పుడు పాలన చేస్తున్న వారికి మధ్య పని తీరులో తేడా కనిపించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

- ఎమ్.శ్రీనివాస్, హైదరాబాద్

## అతిథి గృహాలను నిర్మించాలి

ప్రతి పురాతన అనగా ఉమ్మడి మండల కేంనరదాలలో అతిథి గృహాలు నిర్మించాలి. మండల కేంద్రాలకు తరచు ఉన్నతాధికారులు, మంత్రులు వస్తుంటారు. మంత్రులు, ఉన్నత అధికారులు వచ్చినప్పుడు మండల ప్రజలు తమ సమస్యలు వారిదృష్టికితీసుకెళ్లడానికి ప్రయత్నిస్తుంటారు. తమ సమస్యలు చెప్పడానికి ఎలాంటి వేదిక ఉండదు. వారు అతిథి గృహాల దగ్గర ఉంటే వారిని కలవడానికి, తమ సమస్యలు చెప్పుకోవడానికి అనువుగా ఉంటుంది. ఈ అతిథి గృహాలు ఉంటే కొద్ది సేపు సేద తీరడానికి వీలుగా ఉంటుంది. ఈ గృహాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## సమస్యలకు పరిష్కారం చూపాలి

ప్రస్తుత కాలంలో ప్రజలు వివిధ వాణిజ్య, వ్యాపార, సేవలసంస్థల ద్వారాపొందుతున్న వాటిలో ప్రకటనలకు, వచ్చే వస్తువులకు నాణ్యత, అంగీకారం లోపిస్తున్నది. వినియోగదారుల ద్వారా వచ్చేనష్టం, తీవ్ర ఇబ్బందులను ఖాతరు చేయని వారికి చట్టపరంగా పరిహారం పొందుటకు కన్స్యూమర్ కమిషన్ జిల్లా,రాష్ట్రస్థాయిలో సేవలు ఒకేమార్గం ద్వారా ఉపశమనం పొందవచ్చు. ఏపి రాష్ట్ర, జిల్లాకమిషన్‌ల ఉన్నతాధికారుల పోస్టులుఖాళీగా ఉన్నప్పుడు ప్రజల వివాదాలు అన్ని చేరినా ఫలితం ఏమిటి?

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

## రాజకీయ అవకాశాలు కల్పించాలి

యువతను రాజకీయాల్లోకి ఆహ్వానించే దిశగా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్ననిర్ణయం ప్రగతిశీలమైన అడుగు. నేటి యువత సమాజంపై అవగాహన కలిగినవారు, సాంకేతికంగా నైపుణ్యం ఉన్న వారు,వారికి ప్రజా ప్రాతినిధ్యం లభిస్తే, ప్రభుత్వ వ్యవస్థలో కొత్త ఉత్సాహం, సృజనాత్మకత, పారదర్శకతను తీసుకురాగలరు. ఈ ప్రతిపాదన అమలులోకి వస్తే, భారతదేశ రాజకీయ వ్యవస్థలో యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయి. ఇప్పటికే అనేక దేశాల్లో యువతను శాసనసభల్లోకి ప్రవేశపెట్టే విధానాలు ఉన్నాయి. మన దేశంలో కూడా అదే దిశగా అడుగు వేయడం సమయానుకూలం. అయితే యువనాయకులు సమాజ సమస్యలను అర్థం చేసుకుని సమస్యను పరిష్కరించాలి.

- టి. శ్రీనివాస్, చొప్పదండి

## వృద్ధుల సంరక్షణ చేపట్టాలి

వృద్ధుల సంరక్షణ విధానాలలో మార్పులు తీసుకురావడం, వాటిని సమగ్రంగా అమలు చేయడం నేటి సమాజానికి అత్యవసరం. భారతదేశంలో వృద్ధుల సంఖ్యవేగంగా పెరుగుతోంది. ఈ పెరుగుదలకు అనుగుణంగా, వారికి మెరుగైన ఆరోగ్య సంరక్షణ,భద్రత జీవితనాణ్యతను మెరుగుపరిచే విధంగా పాలసీలు రూపొందించాలి. అయితే, దేశంలో వృద్ధాశ్రమాల సంఖ్య పెరుగుతూ ఉండడం, పిల్లలలో నిర్లక్ష్య ధోరణికి స్పష్టమైన సంకేతం. ఇది భారతీయ సమాజ విలువలకు, కుటుంబ బంధాలకు హానికరం. వృద్ధుల సంరక్షణ కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయి. ఆరోగ్య నిధులు, ఉచిత వైద్య సేవలు, వృద్ధులకు ప్రత్యేకపథకాలు వంటివి అమలు చేస్తున్నాయి. ఆయుష్మాన్ భారత్ పీఎంజేఏవై ద్వారా ఏడాదికి రూ. 5లక్షల వరకు ఆరోగ్య హామీ, పునరావాస కేంద్రాలు, జీరియాట్రిక్ నిపుణులకు శిక్షణ వంటి పాలసీలు అమలవుతున్నాయి. కానీ, ఈపథకాలు పూర్తిస్థాయిలో అమలుకావాలంటే,ప్రభుత్వ కుటుంబాలు, సమాజం సమర్థవంతంగా బాధ్యతను నిర్వహించాలి.

- డా. సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## గుర్తింపు కార్డులు ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వఉద్యోగికి ఆయా శాఖ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి. హోదా, ఉద్యోగి ఐడి నంబర్, ఫోటో, సంతకం, ఫోన్ నంబర్‌పై అధికారి సంతకం,ఇంటి అడ్రస్ ఉండాలి. ప్రభుత్వం త్వరలో ప్రవేశ పెట్టే హెల్త్ ప్రోగ్రాంకు ఉపయోగకరంగా ఉంటుంది.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మన విని | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ముంచుకొస్తున్న నీటి సంక్షోభం

**భూగర్భ జలాలు అడుగంటిపోతుండటంతో పాటు వాటి నాణ్యత కూడా క్షీణించడం ద్వంద్వ సంక్షోభాన్ని సృష్టిస్తోంది. ఇప్పటికైనా శాస్త్రీయ ఆధారిత నీటి నిర్వహణ విధానాలు అమలు చేయాలి. వర్షపు నీటి సంరక్షణ, చెరువులపునరుద్ధరణ, పారిశ్రామిక కాలుష్య నియంత్రణ, వ్యవసాయంలో నీటి సమర్థ వినియోగం, గ్రామీణ స్థాయిలో నీటి పరీక్షా సదుపాయాల ఏర్పాటు వంటి చర్యలు అత్యవసరం. ప్రజల్లో అవగాహన పెంచి నీటి వృథాను తగ్గించడం కూడా సమానంగా ముఖ్యం. కేవలం పథకాలు ప్రకటిస్తే సరిపోదు. అమలు దశలో పారదర్శకత, నిరంతర పర్యవేక్షణ అవసరం. మొత్తంగా చూస్తే దేశం నీటి విషయంలో ఒక కీలక మలుపు వద్ద నిలిచింది. పరిశుభ్రమైన తాగునీరు అందించడం ప్రభుత్వాల ప్రాథమికబాధ్యత. కానీ అది సాధించాలంటే రాజకీయ సంకల్పం, శాస్త్రీయ దృష్టికోణం, సమగ్ర ప్రణాళిక, ప్రజల భాగస్వామ్యం అన్నీ కలగాలి. లేకపోతే నీటికొరత, కాలుష్యం కలిసి దేశాన్ని ఆరోగ్య సంక్షోభ దిశగానెట్టే ప్రమాదం ఉంది. నీరు జీవమైతే, దాని రక్షణే భవిష్యత్తు రక్షణ.**

భూమిమీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. కానీ నీటి లభ్యత కంటే దాని నాణ్యత మరింత కీలకం. భారతదేశంలో ప్రస్తుతం ఎదురవుతున్న నీటి సంక్షోభం కేవలం నీటికొరత సమస్య మాత్రమే కాదు, అది ప్రజా ఆరోగ్యానికి, ఆర్థిక వ్యవస్థకు, భవిష్యత్తు తరాలకు సంబంధించిన పెను ముప్పుగా మారింది. తాజా ప్రభుత్వ నివేదికలు, శాస్త్రీయ అధ్యయనాలు, పార్లమెంటు వేదికగా వెల్లడైన గణాంకాలు చూస్తే దేశం తాగుతున్న నీటి నాణ్యతపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.దేశజనాభాలో అధిక శాతం ప్రజలు భూగర్భ జలాలపై ఆధారపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చేతి పంపులు, బావులు, చెరువులు ప్రధాన వనరులు కాగా, పట్టణాల్లో కూడా బోరువెల్స్‌పై ఆధారపడే కుటుంబాలు గణనీయంగా ఉన్నాయి. అయితే తాజా భూగర్భ జలాల నాణ్యత అంచనాలప్రకారం సేకరించిన నమూనాల్లో గణనీయమైన శాతం నీటిలో నిర్దేశిత ప్రమాణాలను మించిన కాలుష్యాలున్నట్లు గుర్తించారు. నైట్రేట్, ఫ్లోరైడ్, ఆర్సెనిక్, ఇనుము, సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం వంటి లోహాలు అనేక రాష్ట్రాల్లో ప్రమాదకర స్థాయిలో ఉన్నట్లు వెల్లడైంది. కొన్ని రాష్ట్రాల్లో లీటరుకు అనుమతించిన పరిమితిని మించి ఆర్సెనిక్ ఉండటం వల్ల దీర్ఘకాలంలో చర్మ వ్యాధులు, క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుంది. ఇనుము అధికమైతే నాడీ సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. సీసం పిల్లల మెదడు అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. కాడ్మియం, యురేనియం వంటి లోహాలు మూత్రపిండాల వ్యాధులకు, కణితుల ప్రమాదానికి కారణమవుతాయి. పార్లమెంటు వేదికగా వెల్లడైన గణాంకాల ప్రకారం వందలసంఖ్యలో జిల్లాలు ఫ్లోరైడ్,ఆర్సెనిక్, ఇనుము, లవణీయత, నైట్రేట్ సమస్యలతో బాధపడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో యురేనియం కూడా గణనీయంగా గుర్తించబడింది. దేశవ్యాప్తంగా లక్షలాది ప్రజలు ప్రతిరోజూ కనీసం రెండు లీటర్ల నీరు తాగుతారు. ఆ నీటిలో స్వల్ప పరిమాణంలోనైనా విషపూరిత లోహాలు ఉండటం వలన సంవత్సరాల పాటు శరీరంలో అవి చేరి అనారోగ్యాలకు దారితీస్తున్నాయి. ఇది ఒక నిశ్శబ్ద ఆరోగ్య సంక్షోభం. ప్రజలు తాగుతున్న నీరు శుద్ధమని నమ్ముతున్నప్పటికీ, వాస్తవానికి అది వారి ఆరోగ్యాన్ని మెల్లగా దెబ్బతీస్తోంది.



నీటి సంక్షోభం కేవలం నాణ్యత సమస్య మాత్రమే కాదు, పరిమాణ సమస్య కూడా. దేశానికి లభించే త్రాగునీటి వనరులు ప్రపంచ స్థాయిలో పరిమితంగా ఉన్నప్పటికీ, జనాభా భారంతో డిమాండ్ విపరీతంగా పెరుగుతోంది. గతంలో విడుదలైన సమగ్ర నీటి నిర్వహణ సూచిక నివేదిక ప్రకారం రాబోయే సంవత్సరాల్లో నీటి డిమాండ్ ప్రస్తుత సరఫరా కంటే రెండింతలు కావచ్చని అంచనా. కొన్ని అంచనాల ప్రకారం 2030 నాటికి దేశ జనాభాలో గణనీయమైన శాతం ప్రజలు తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది. వ్యవసాయ రంగం మాత్రమే దేశ నీటి వినియోగంలో సుమారు ఎనభై శాతం వాటాను కలిగి ఉండటం వల్ల భూగర్భ జలాలపై ఒత్తిడి మరింత పెరుగుతోంది. ప్రభుత్వం ఈ సమస్యను ఎదుర్కొనేందుకు పలు పథకాలను ప్రారంభించింది. 2019లో ప్రారంభమైన జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి గ్రామీణ ఇంటికి పైప్‌లైన్ ద్వారా తాగునీరు అందించాలనే లక్ష్యం పెట్టుకున్నారు. గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ అన్ని కుటుంబాలకు సురక్షిత నీరు చేరేదశ ఇంకా పూర్తికాలేదు. పట్టణప్రాంతాల కోసం అమృత్ 2.0 పథకం అమల్లో ఉంది. అయినప్పటికీ నీటి రాష్ట్ర అంశమని కేంద్రం స్పష్టం చేస్తూ బాధ్యతను రాష్ట్రాలపై ఉంచుతోంది. వాస్తవానికి ఈ సంక్షోభం కేంద్రం, రాష్ట్రాలు, స్థానిక సంస్థలు, సమాజం కలిసి పరిష్కరించాల్సిన జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశం. నీటి కాలుష్యం ఆరోగ్య రంగంపై కూడా భారంగా మారుతోంది. కలుషిత నీటివల్ల కలిగే వ్యాధుల చికిత్సకు ప్రజలు భారీగా ఖర్చు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలకొరత వల్ల పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోంది. పరిశుభ్రమైన నీరు అందక ప్రతి ఏడాది లక్షలసంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని పలు నివేదికలు హెచ్చరించాయి. భూగర్భ జలాలు అడుగంటిపోతుండటంతో పాటు వాటి నాణ్యత కూడా క్షీణించడం ద్వంద్వ సంక్షోభాన్ని సృష్టిస్తోంది. ఇప్పటికైనా శాస్త్రీయ ఆధారిత నీటి నిర్వహణ విధానాలు అమలు చేయాలి. వర్షపు నీటి సంరక్షణ, చెరువులపునరుద్ధరణ, పారిశ్రామిక కాలుష్య నియంత్రణ, వ్యవసాయంలో నీటి సమర్థ వినియోగం, గ్రామీణ స్థాయిలో నీటి పరీక్షా సదుపాయాల ఏర్పాటు వంటి చర్యలు అత్యవసరం. ప్రజల్లో అవగాహన పెంచి నీటి వృథాను తగ్గించడం కూడా సమానంగా ముఖ్యం.కేవలం పథకాలు ప్రకటిస్తే సరిపోదు. అమలుదశలో పారదర్శకత, నిరంతర పర్యవేక్షణ అవసరం. మొత్తంగా చూస్తే దేశం నీటి విషయంలో ఒక కీలకమలుపు వద్ద నిలిచింది. పరిశుభ్రమైన తాగునీరు అందించడం ప్రభుత్వాల ప్రాథమికబాధ్యత. కానీ అదిసాధించాలంటే రాజకీయ సంకల్పం, శాస్త్రీయ దృష్టికోణం, సమగ్ర ప్రణాళిక, ప్రజల భాగస్వామ్యం అన్నీ కలగాలి.లేకపోతే నీటికొరత, కాలుష్యం కలిసి దేశాన్ని ఆరోగ్య సంక్షోభ దిశగానెట్టే ప్రమాదం ఉంది. నీరు జీవమైతే, దాని రక్షణే భవిష్యత్తు రక్షణ. ●

# బంగారం భద్రమా! భారమా?

మర్రాపు వసుంధరా దేవి

ధరలు పెరుగుతున్న కొద్దీ బంగారం అలంకరణ నుంచి పెట్టుబడిగా, గౌరవం నుంచి భారంగా మారుతోంది. మహిళల జీవనశైలి నుంచి పెళ్ళిళ్ళు, నేరాలు, వ్యాపారం దాకా పసిడి ప్రభావం భారతీయ సమాజాన్ని నిశ్శబ్దంగా కానీ లోతుగా మార్చేస్తుంది.) బంగారం, వెండి ధరలు ఎడతెగకుండా పెరుగుతున్న ఈ కాలంలో, అవి కేవలం మార్కెట్ సూచికలుగా మాత్రమే కాకుండా భారతీయ సమాజపు అంతర్లీన మార్పులకు ప్రతీకలుగా మారుతున్నాయి. ఒకప్పుడు శుభకార్యాల మెరుపుగా, కుటుంబ గౌరవానికి ప్రతిష్ఠగా భావించిన బంగారం నేడు భయం,భద్రత, పెట్టుబడి, సామాజిక ఒత్తిడి ఈ అన్నింటినీ కలగలిపిన సంక్లిష్ట అంశంగా మారింది. ధరల పెరుగుదల వేగం ఇదే విధంగా కొనసాగితే, రాబోయే రోజుల్లో భారతీయ జీవన శైలి, కుటుంబ వ్యవస్థ, వ్యాపార రంగం, శాంతిభద్రతలు అన్నింటిపైనా దీని ప్రభావం మరింత లోతుగా పడటం ఖాయం. భారతీయ మహిళల అలంకరణ అలవాట్లలో ఇప్పటికే స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఒకప్పుడు వివాహాలు, శుభకార్యాలంటే భారీగా బంగారు ఆభరణాలు ధరించడం గౌరవ సూచికగా భావించేవారు. ఇప్పుడు అదే బంగారం ధరించడం కంటే భద్రపరచడం ముఖ్యం అన్న ఆలోచన బలపడుతోంది. తేలికపాటి డిజైన్లు, లైట్వెయిట్‌జ్యూయలరీ, ఇమిటేషన్ ఆభరణాలు నెమ్మదిగా ప్రధాన ప్రవాహంలోకి వస్తున్నాయి. భవిష్యత్తులో ఈ ధోరణి మరింత బలపడితే, బంగారం అలంకరణ వస్తువుగా కాకుండా అవసరమైతే అమ్ముకునే ఆస్తిగా మాత్రమే మిగిలిపోయే పరిస్థితి రావచ్చు. ఇది మహిళల వ్యక్తిగత స్వేచ్ఛను ఒకవైపు పరిమితం చేసినట్టే కనిపించినా, మరోవైపు ఆర్థికంగా చైతన్యవంతమైన నిర్ణయాలకు దారితీసే అవకాశం కూడా ఉంది.ధరలు పెరిగే కొద్దీ బంగారం చుట్టూ నేరాల సంఖ్య పెరుగుతున్న వాస్తవాన్ని విస్మరించలేం. చైన్ స్నాచింగ్లు, ఇంటి దొంగతనాలు, జ్యూయలరీ షాపుల దోపిడీలు, ఇప్పటికే పోలీసు శాఖకు తలనొప్పిగా మారాయి. రాబోయే కాలంలో ఈ నేరాలు మరింత వ్యవస్థీకృతంగా, సాంకేతికంగా మారే ప్రమాదం ఉంది. నకిలీ హాల్మార్కులు, తక్కువ క్యారెట్ బంగారం మోసాలు, ఆన్లైన్ జ్యూయలరీ లావాదేవీల్లో ఫ్రాడ్స్ వంటి కొత్త తరహా నేరాలు పెరిగే అవకాశం ఉంది. ఫలితంగా ప్రజల్లో భయం పెరగడమే కాకుండా, బంగారంపై నమ్మకం కూడా క్రమంగా తగ్గే పరిస్థితి రావచ్చు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసింగ్ విధానాలు కూడా సంప్రదాయ స్థాయి



నుంచి సాంకేతిక ఆధారిత విధానాల వైపు మారాల్సిన అవసరం ఏర్పడుతుంది. ధరల పెరుగుదల బంగారాన్ని పెట్టుబడి సాధనంగా మరింత బలపరిచింది. భూమి, షేర్లు, ఇతర ఆస్తులు మార్కెట్ ఒడిదుడుకులకు లోనవుతున్న వేళ, బంగారం సేఫ్ హెవన్‌గా కనిపిస్తోంది. అయితే భవిష్యత్తులో భౌతిక బంగారం కొనుగోలు కంటే గోల్డ్ బాండ్స్, గోల్డ్ ఈటీఎఫ్లు, డిజిటల్ గోల్డ్ వంటి మార్గాలే ప్రధానంగా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇంట్లో దాచుకునే బంగారం స్థానంలో డీమ్యాట్ ఖాతాల్లో కనిపించే బంగారం కొత్త సాధనంగా మారవచ్చు. ఇది దొంగతనం భయాన్ని తగ్గించినా, బంగారానికి ఉన్న సంప్రదాయ భావోద్వేగబంధాన్ని కొంతమేర తగ్గించే అవకాశం ఉంది.జ్యూయలరీ వ్యాపార రంగం ఈ మార్పుల మధ్య తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ధరలు పెరగడంతో వినియోగదారుల కొనుగోలు సామర్థ్యం తగ్గుతోంది. స్టాక్ నిర్వహణ ఖర్చులు, భద్రతా ఏర్పాట్లు, బీమా, కార్మికుల మజూరీలు అన్నీ కలిపి వ్యాపారంపై భారంగా మారుతున్నాయి. భవిష్యత్తులోచిన్న, సంప్రదాయ జ్యూయలరీ షాపులు నిలబడటం కష్టమవుతుండగా, పెద్ద కార్పొరేట్ చైన్లు, బ్రాండెడ్ షోరూములు మార్కెట్ను ఆక్రమించే అవకాశం ఉంది. దీని ప్రభావం ఉపాధి రంగంపైనా పడవచ్చు. నైపుణ్యం కలిగిన కార్మికులు కూడా కొత్త పరిస్థితులకు తగినట్లుగా తమ వృత్తిని మార్చుకోవాల్సిన పరిస్థితి రావచ్చు.కుటుంబ జీవనంలో, ముఖ్యంగా పెళ్లిళ్ల సందర్భంలో బంగారం పాత్ర భవిష్యత్తులో కీలక చర్చాంశంగా మారే సూచనలు ఉన్నాయి. ఇప్పటికే పెళ్లి ఖర్చులు ఆకాశాన్నంటుతుండగా, బంగారం ధరల పెరుగు దల ఈ భారాన్ని మరింత పెంచుతోంది. అప్పులు, ఆర్థిక ఒత్తిళ్లు, కుటుంబ విభేదాలు పెరిగే ప్రమాదం ఉన్నప్పటికీ, అదే సమయంలో ఆడంబరం లేని పెళ్లిళ్లకు సామాజిక ఆమోదం పెరిగే అవకాశమూ ఉంది. ఎంత బంగారం ఇచ్చారు? అన్న ప్రశ్న స్థానంలో ఎంత అప్పులేకుండా జీవితం మొదలు పెట్టారు? అన్న ఆలోచన బలపడితే, కట్న వ్యవస్థపై కూడా మెల్లగా ప్రభావం పడవచ్చు. యువతలో బంగారాన్ని చూసే దృష్టికోణం ఇప్పటికే మారుతోంది.భావోద్వేగం కంటే లెక్కలు, సంప్రదాయం కంటే రాబడి ఇవే నిర్ణయాలకు ఆధారంగా మారుతున్నాయి. ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్స్, స్టార్టప్ పెట్టుబడుల వైపు యువత మొగ్గు పెరిగితే, భారతీయ పెట్టుబడి సంస్కృతి ఒక కొత్త దశలోకి అడుగు పెట్టినట్టే. దీని వల్ల దీర్ఘకాలంలో ఉత్పాదక రంగాలకు పెట్టుబడులు పెరిగే అవకాశమూ ఉంది. ఆడంబరానికి కాదు అవగాహనకు విలువనిచ్చే దశకు సమాజం చేరాల్సిన సమయం ఇది. బంగారం సంపదగా ఉండాలి గానీ, సామాజిక భారంగా మారకూడదు. పసిడి మెరుపును కాదు, దాని ప్రభావాన్ని అర్థం చేసుకున్నప్పుడే భారతీయ సమాజం ఈ బంగారు సవాల్‌ను సమతుల్యంగా ఎదుర్కొనగలదు. ●

# వాణిజ్య ఒప్పందాల వల్ల ఎవరికి లాభం?



డా. ఎ . భాగ్యరాజ్

నేటి ప్రపంచీకరణ యుగంలో ప్రస్తుత మన వాణిజ్య విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థలనుఎంతగానో ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశానికి విదేశీ వాణిజ్య ఒప్పందాలు, దిగుమతి ఎగుమతి సుంకాలు, టారిఫ్ యుద్ధాలు నేరుగా రైతుల, కార్మికుల, చిన్న పరిశ్రమలపై ప్రభావం చూపుతాయి. ఇటీవలి సంవత్సరాల్లో భారత ప్రభుత్వం ముఖ్యంగా ప్రధాన మంత్రి నాయకత్వంలో, అమెరికాతో సంబంధాలు బలపరిచింది. అదే సమయంలో డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అమెరికా ఫస్ట్ విధానంతో టారిఫ్ యుద్ధాలకు శ్రీకారం చుట్టింది. ఈ పరిణామాలు భారత్ వ్యవసాయం, వస్త్ర పరిశ్రమ, చిన్నమధ్య తరహా పరిశ్రమలకు ఎలా నష్టం కలిగించాయో తెలిసిందే. అమెరికా, చైనా మధ్య జరిగిన టారిఫ్ యుద్ధం ప్రపంచ సరఫరా గొలుసులను కుదిపేసింది. అమెరికా సుమారు చైనా ఉత్పత్తులపై సుంకాలు పెంచితే దానికి ప్రతిగా చైనా కూడా అమెరికా ఉత్పత్తులపై సుంకాలు పెంచింది. కానీ మన పాలకులు ఆ పని చేయలేకపోయారు. భారతదేశంలో సుమారు 45 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయరంగం స్థూల జాతీయోత్పత్తిలో సుమారు 15 నుండి 18 శాతం వాటా కలిగి ఉంది. అమెరికా నుంచి దిగుమతి చేసుకోడానికి ఆల్మండ్స్, వాల్నట్స్, సోయాబీన్ ఆయిల్, డి.డి.జి (మొక్కజొన్న ఉప ఉత్పత్తి) పాలు, పాల ఉత్పత్తులకు అనుమతివ్వడం మన దేశ రైతులకు మంచిది కాదు, దీర్ఘకాలంలో దేశానికీ రక్షణ ఉండదు. దిగుమతుల వల్ల మన రైతుకు లాభం తగ్గింది. అసలే కష్టాల్లో ఉన్న రైతుకు మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టుంది మన వాణిజ్య విధానం. సుమారు 27 శాతం అమెరికాకుభారత గార్మెంట్స్ ఎగుమతుల్లో ఉండగా టారిఫ్ మార్పులు, పోటీ కారణంగా బంగ్లాదేశ్, వియత్నాం దేశాలు తక్కువ సుంకాలతో అమెరికా మార్కెట్లో పోటీ పెరిగింది, బంగ్లాదేశ్, వియత్నాంకు కొన్ని ఉత్పత్తులపై 0-5 శాతం కారణంగా సూరత్, తిరుప్పూర్ వంటి కేంద్రాల్లోకార్మికులకు ఉపాధి లేకుండా పరిస్థితి మరింత దిగజారే అవకాశముంది. ద్వైపాక్షిక ఒప్పందాల్లో పూర్తిగా పారదర్శకత లోపించింది. వ్యవసాయ రంగానికి సరైన రక్షణ లేకపోవడం ప్రధానమైన కారణంగా చెప్పవచ్చు. ప్రపంచ వాణిజ్యసంస్థ(డబ్ల్యూ.టి.ఓ) పరిధిలో సమస్యలను పరిష్కరించకుండా రాజకీయ ఒప్పందాల వల్ల భారత్ వంటిదేశం, అమెరికా వంటి మహా ఆర్థిక శక్తితో ఒప్పందం కుదుర్చుకున్నప్పుడు, తన స్వదేశ ప్రయోజనాలను కాపాడే సమర్థమైన వ్యూహం అత్యవసరం.భారత వైమానిక దళం కోసం 114 రాఫెల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేయడానికి రూ.3 లక్షల25 వేల కోట్ల విలువైన (ఒకటికి 2300 కోట్లు)ప్రతిపాదనను ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఇది దేశ చరిత్రలో అతిపెద్ద రక్షణ సముపార్జనగా గుర్తించబడింది. కానీ మొదట 126 విమా



నాలు అవసరమని భావించగా, కేవలం 36 విమానాలు మాత్రమే కొనుగోలు చేసారు. ప్రస్తుతం ఐ.ఏ.ఎఫ్‌కు అవసరమైన స్క్వాడ్రన్ బలం సుమారు 42, కానీ ఉన్నవి 30-32 మాత్రమే. అంటే, రాఫెల్ ఒప్పందం పూర్తి అవసరాన్ని తీర్చలేదని తెలుస్తోంది. ప్రత్యేకంగా పాకిస్థాన్, చైనాపై ఎయిర్ సుపీరియారిటీ, సరిహద్దుల్లో ఆధునిక సాంకేతిక సమతుల్యత బలమోతుంది. ఇంత పెద్దమొత్తాన్ని విద్య, ఆరోగ్యరంగంపై ఖర్చు పెడితే దేశం మరింత బలపడుతుంది. సామాజిక, ఆర్థిక ప్రభావం వలన ఇప్పటికే గ్రామీణ ఆదాయవృద్ధి మందగించింది, వ్యవసాయ వృద్ధి రేటు సుమారు 3-4 శాతంగాను, యువత నిరుద్యోగం రేటు సుమారు 7-8 శాతం మధ్యలో ఉంది.వస్త్ర రంగంలో మహిళలకు ఉపాధి పూర్తిగా తగ్గే అవకాశముంది. అమెరికా మన చమురు సారఫరాలను నిర్దేశించడానికి అనుమతించడం ద్వారా భారతదేశ ఇంధన భద్రత లేకుండా, ఎటువంటి వాగ్దానాలు లేకుండా సంవత్సరానికి 100 బిలియన్ల డాలర్ల (సుమారు పదివేల కోట్ల రూపాయల)అమెరికా దిగుమతులను ఎందుకు అంగీకరించాలి. ఈఆర్థిక సంవత్సరం ఏప్రిల్, జనవరికాలంలో అమెరికాకు దేశ ఎగుమతులు 5.85 శాతం పెరిగి 72.46 బిలియన్ డాలర్లకు చేరుకోగా, దిగుమతులు 13.87 శాతం పెరిగి 43.92 బిలియన్ డాలర్లకు చేరుకుంది. మొక్కజొన్నను దిగుమతికి అనుమతించమని చెప్పి, జంతువులకు దాణా అని చెప్పి (డి.డి.జి) డిస్టిలర్లు ఎండిన ధాన్యాల పేరుతో ఒప్పందంలో ఉండడం మన రైతుల నోట్లో మట్టివేయడమే. మనం రష్యా నుంచి తక్కువ ధరతో క్రూడ్‌ఆయిల్ను దిగుమతి చేసుకుంటుంటే, అమెరికా వద్దంటే గంగిరెద్దులా తలూపి వెనిజులా నుంచి ఆయిల్ను దిగుమతి చేసుకుంటామనడం దారుణం. మనము అమెరికాలో 500 బిలియన్ అమెరికన్ డాలర్లు పెట్టుబడి పెట్టబోతున్నామని మనప్రభుత్వం గొప్పలు చెబుతోంది.మన 140కోట్ల ప్రజల జీవితాలను ఇద్దరు వ్యక్తుల కోసంపణంగా పెట్టడం హర్షించదగినది కాదు. నిన్నటి అమెరికా సుప్రీం కోర్టు తీర్పు ట్రంప్ సుంకాల విధింపు విధానాన్ని కొట్టేస్తూ ఇప్పటివరకు సుంకాల రూపంలో వాసులు చేసిన దాదాపు 16 లక్షల కోట్ల రూపాయలను తిరిగి చెల్లించాలంటూ కోర్టును దిగుమతి దారులు ఆశ్రయించి గెలిచారు. ఈ వాణిజ్య ఒప్పందం భారతదేశానికి అనుకూలమైన, సమతుల్యతను నిర్వహించడానికి రూపొందించబడిందిగా కనబడలేదు. అమెరికా వస్తువుల దిగుమతులను నిర్వహిస్తూనే అమెరికాకు దాని వ్యవసాయ ఎగుమతులను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే 2017-2022 మధ్య సుమారు 10-15 లక్షల చిన్న యూనిట్లు మూతపడినట్లు డేటాలు చెబుతున్నాయి. మరి ఇటువంటి ఒప్పందాల వలన చాలా తీవ్రమైన పరిస్థితులను దేశం ఎదుర్కోవలసి వస్తుంది. ప్రశ్నించే వారు దేశద్రోహులైతే మరి మనదేశ భవిష్యత్తును పణంగా పెట్టిన వారిని ఏమనాలి.భారత వాణిజ్య విధానాలు, ఒప్పందాలు అంతర్జాతీయ రాజకీయాలకు అనుసంధానమై ఉన్నాయి. అమెరికాతో స్నేహ సంబంధాలు అవసరమే అయినప్పటికీ, దేశీయ వ్యవసాయం, వస్త్ర పరిశ్రమ, చిన్న పరిశ్రమల ప్రయోజనాలను తాకట్టు పెట్టి కుదుర్చుకునే ఒప్పందాలు దీర్ఘకాలంలో దేశానికే ప్రమాదకరంగా వుండకూడదు. ●

# మాఫియా డాన్ ఎల్ మెంచో హతం




## సైన్యం మెరుపుదాడిలో మెంచో అనుచరులు మరో ఆరుగురు కూడా మృతి

## దేశవ్యాప్తంగా ప్రజ్వరిల్లిన హింసాకాండ

## మెక్సికోలో పరిస్థితి ఉద్రిక్తం

**మెక్సికో సిటీ, ఫిబ్రవరి 23:** మెక్సికోలో మోస్ట్ వాంటెడ్ డ్రగ్ మాఫియా డాన్ నెమెసియో రూబెన్ ఒసెగుయెరా అలియాస్ 'ఎల్ మెంచో' హతమయ్యాడు. ఆదివారం జరిగిన ఆపరేషన్‌లో మెంచోను మట్టుబెట్టినట్లు మెక్సికో ఆర్మీ వెల్లడించింది. అయితే ఈ ఘటన మెక్సికో వ్యాప్తంగా హింసాత్మక ఘటనలకు తెరలేపింది. ఎల్ మెంచో అనుచరులు దేశంలోని పలు రాష్ట్రాల్లో హింసకు పాల్పడ్డారు. వాహనాలను, దుకాణ సముదాయాలను తగులబెట్టారు. కాగా 59 యేళ్ల ఎల్ మెంచోను పట్టుకోవడం కోసం మెక్సికో సైన్యం ఆదివారం స్పెషల్ ఆపరేషన్ చేపట్టింది. అమెరికా నిఘా వర్గాల సమాచారం మేరకు జాలిస్కో రాష్ట్రంలోని తప్పా పట్టణంలో అతడు దాగి ఉన్న ప్రాంతాన్ని చుట్టుముట్టింది. ఈ క్రమంలో మెంచో అనుచరులు సైనికులపై కాల్పులకు పాల్పడ్డారు. దాంతో సైన్యం ఎదురుదాడి చేసింది. ఈ భీకర ఆపరేషన్‌లో మెంచో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని సైనికులు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఈ విషయాన్ని మెక్సికో సైన్యం వెల్లడించింది.

మెక్సికో సైన్యం చేపట్టిన ఆపరేషన్‌లో ఎల్ మెంచోతోపాటు అతడి ముఠాకు చెందిన మరో ఆరుగురు కూడా మరణించినట్లు అధికారులు తెలిపారు. అయితే మెంచోను అంతం చేయడానికి ప్రతీకారంగా అతడి అనుచరులు మెక్సికోలోని పలు రాష్ట్రాల్లో హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారు. పలు ప్రాంతాల్లో వాహనాలను తగలబెట్టారు. రహదారులను దిగ్బంధించారు. సూపర్ మార్కెట్లు, బ్యాంకులకు నిప్పంటించారు. ఆందోళనలను అణిచివేసేందుకు సైన్యం బలగాలను భారీగా మోహరించింది. దాంతో మెక్సికోలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కాగా, ఎల్ మెంచో 2009లో జాలిస్కో న్యూ జనరేషన్ కార్టెట్ (సిజెఎన్‌జి) అనే మాదకద్రవ్యాల ముఠాను స్థాపించాడు. దాని ద్వారా దశాబ్ద కాలంలో మెక్సికోలోనే అత్యంత శక్తిమంతమైన నేర సిండికేట్‌గా మారాడు. అమెరికాకు ప్రధాన డ్రగ్స్ అక్రమ రావాణాదారుగా ఎదిగాడు. జాలిస్కో కార్టెల్‌ను అగ్రరాజ్యం ఉగ్ర సంస్థగా పరిగణించింది. మెంచో తలపై 15 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ. 136 కోట్లు) రివార్డు ప్రకటించింది. ఇదిలా ఉండే ఎల్ మెంచోను అంతమొందించడంపై వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ స్పందించారు. ఎల్ మెంచోను పట్టుకోవడం కోసం మెక్సికో ప్రభుత్వానికి అమెరికా ఇంటెలిజెన్స్ సహకారం అందించిందని తెలిపారు. మెంచో తమ దేశానికి ఫెంటనిల్‌ను అక్రమంగా తరలిస్తున్నాడని, అలాంటి నార్కో టెర్రరిస్టులను అగ్రరాజ్యం ఎన్నికటికీ సంహించబోదని వైట్‌హౌస్ సెక్రెటరీ తన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాగా మెక్సికోలో అల్లర్ల నేపథ్యంలో అక్కడి భారత పౌరులకు మన ప్రభుత్వం అడ్వైజరీ జారీ చేసింది. ప్రస్తుత హింసాత్మక పరిస్థితుల దృష్ట్యా మెక్సికోలోని భారత పౌరులంగా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని, సాయం కోసం ఎంబసీని సంప్రదించాలని సూచించింది.

# బెంగాల్ చాణక్యుడు ముకుల్‌రాయ్ కన్నుమూత



## తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక సభ్యుడైన ముకుల్ తర్వాత బిజెపిలో చేరిక

## యుపిఎ హయాంలో రైల్వే మంత్రిగా బాధ్యతలు

## సంతాపం ప్రకటించిన పలువురు ప్రముఖులు

**కోల్‌కత్తా, ఫిబ్రవరి 23:** పశ్చిమబెంగాల్ రాజకీయాల్లో అపర చాణక్యుడిగా పేరుపొందిన నాయకుడు, రైల్వే మాజీ మంత్రి, అధికార తృణమూల్ కాంగ్రెస్ టిఎంసి పార్టీ అగ్రనేత ముకుల్ రాయ్ కన్నుమూసారు. అనారోగ్య కారణాలతో గత కొంతకాలంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 71 ఏళ్ల రాయ్ సోమవారం తెల్లవారుజామున కార్డియాక్ అరెస్ట్‌కు గురై కన్నుమూశారు. ముకుల్ రాయ్ కుమారుడు సుభ్రాన్ష్ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. రాయ్ మరణవార్త తెలిసి పశ్చిమబెంగాల్‌కు చెందిన పలువురు రాజకీయ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. కాగా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ముకుల్ రాయ్ ఒకరు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జికి ఆయన అత్యంత నమ్మకస్తుడు. టీఎంసీలో రెండో అత్యంత శక్తిమంతమైన నేతగా పేరొందిన ముకుల్ రాయ్ 2017లో పార్టీని వీడి అందరినీ ఉలిక్కిపాటుకు గురిచేశారు. 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు బీజేపీలో చేరిన ఆయన బెంగాల్‌లో పార్టీని విస్తరించడంలో కీలకపాత్ర పోషించారు. ఆ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ బెంగాల్‌లో 18 స్థానాల్లో గెలుపొందింది. 2021లో జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో రాయ్ బీజేపీ నుంచే పోటీ చేసి విజయం సాధించారు. అదే ఏడాది మళ్లీ తృణమూల్ కాంగ్రెస్ గూటికి తిరిగొచ్చారు. ఒకప్పుడు ఆయనను బెంగాల్ రాజకీయ చాణక్యుడిగా పిలిచేవారు. కేంద్రంలో యూపీఏ సర్కారు రెండో దఫా అధికారంలో ఉన్న సమయంలో రైల్వే శాఖ మంత్రిగా వ్యవహరించారు. 2023లో డిమెన్షియా బారిన పడిన ఆయన అప్పటి నుంచి క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నారు. డిమెన్షియా కారణంగా గత ఏడాది ముకుల్ రాయ్ శాసనసభ సభ్యత్వాన్ని కూడా కలకత్తా హైకోర్టు రద్దు చేసింది. 2011లో లెఫ్ట్ ఫ్రంట్ పాలనను గద్దె దించడంలో కీలక పాత్ర పోషించారు. అయితే, 2017లో బీజేపీలో చేరి అందరినీ ఆశ్చర్యపరిచారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లో బీజేపీ 18 స్థానాలు గెలవడం వెనుక ఆయన వ్యూహాలే ముఖ్య కారణమని చెబుతారు. 2021 అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఆయన తిరిగి టీఎంసీ గూటికి చేరారు. అయితే, అనారోగ్యం కారణంగా ఆయన రాజకీయంగా క్రియాశీలకంగా ఉండలేకపోయారు. ముకుల్ రాయ్ మృతిపై ముఖ్య మంత్రి మమతా బెనర్జీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పార్టీ ఒక మేధావిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, గత ఏడాది ఫిరాయింపుల నిరోధక చట్టంకింద కలకత్తా హైకోర్టు ఆయనపై ఎమ్మెల్యేగా అనర్హత వేటు వేసిన విషయం తెలిసిందే.

## స్నూకర్ క్లబ్‌లో పదో తరగతి విద్యార్థికి కత్తిపోట్లు



**భోపాల్, ఫిబ్రవరి 23:** తమను చెంపదెబ్బ కొట్టాడన్న కోపంతో పదోతరగతి చదువుతున్న బాలుర మధ్య ఘర్షణ కత్తిపోట్లకు దాడితీసింది. స్నూకర్ క్లబ్‌లో ఒక విద్యార్థిపై మరో బాలుడు దాడికి పాల్పడ్డారు. ఒకరు కత్తి, మరొకరు డాగర్ తీసుకుని వచ్చి విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. కేవలం 30 సెకన్‌లలోనే 27 సార్లు పొడిచారు. ఆ దాడిని మొబైల్‌లో చిత్రీకరించి వాళ్లే వైరల్ చేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. భోపాల్‌లోని గౌతమ్ నగర్ ఏరియాకు చెందిన 16 ఏళ్ల విద్యార్థి రోజూ స్థానిక స్నూకర్ క్లబ్‌కు వెళ్తుండేవాడు. అతడు ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్నాడు. అతడితోపాటు పదో తరగతి చదివే ఇతర విద్యార్థులు కూడా ఆ స్నూకర్ క్లబ్‌కు వెళ్లేవారు. ఈ క్రమంలో గతంలో వారి మధ్య గొడవ జరిగింది. ఆ గొడవ సందర్భంగా ఒక విద్యార్థి మరో ఇద్దరు విద్యార్థులను చెంపదెబ్బలు కొట్టాడు. అది మనసులో పెట్టుకున్న ఇద్దరు విద్యార్థులు అందుకు ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఈ నెల 15న స్నూకర్ క్లబ్‌లో తమను కొట్టిన విద్యార్థిపై మిగతా ఇద్దరు విద్యార్థులు విచక్షణారహితంగా దాడిచేశారు. కత్తి, డాగర్‌తో ఇష్టమొచ్చినట్లు పొడిచారు. ఈ మొత్తం వ్యవహారాన్ని మొబైల్‌లో చిత్రీకరించారు. ఆ వీడియోను ఆదివారం సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దాంతో పోలీసులు ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులుఇద్దరిని అరెస్ట్ చేసి దాడి కేసు నమోదు చేశారు. అనంతరం వారు బెయిల్‌పై విడుదలయ్యారు.

## కుమార్తె వివాహానికి ముందు తండ్రి ఆత్మహత్య

## విషాదంలో మునిగిపోయిన కుటుంబం

**సూరత్, ఫిబ్రవరి 23:** కుమార్తె వివాహానికి కొన్ని రోజుల ముందు ఓ తండ్రి ఆత్మహత్య చేసుకోవడం సూరత్‌లో తీవ్ర కలకలం రేపింది. ఓ మహిళ బ్లాక్‌మెయిల్ చేసి, ఆర్థికంగా వేధించడమే ఈ దారుణానికి కారణమని తేలడంతో పోలీసులు నిందితురాలిని అరెస్ట్ చేశారు. పెళ్లి పనులతో సందడిగా ఉండాల్సిన ఇంట్లో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. సూరత్‌కు చెందిన వ్యాపారి ఫేలానీ గతనెల 31వ తేదీ రాత్రి తన లైసెన్స్‌డ్ రివాల్వర్‌తో మెడపై కాల్చుకున్నారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయన్ను ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఈనెల 4న మృతి చెందారు. తండ్రి మరణం వెనుక పూనమ్ బెన్ భదౌరియా అనే మహిళ ఉందని ఆరోపిస్తూ మృతుడి కుమార్తె ఈనెల 12న పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన పెళ్లికి ముందు పూనమ్ గొడవ చేస్తుందేమోనని నాన్న భయపడ్డారని, ఆమె వలలో చిక్కుకున్నట్లు తనతో చెప్పారని కుమార్తె పోలీసులకు వివరించారు. ఈ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఉమ్రా పోలీసులు ఫేలానీ, పూనమ్ మధ్య చాలా ఏళ్లుగా రహస్య సంబంధం ఉన్నట్లు గుర్తించారు. ఆయన బ్యాంకు ఖాతా నుంచి ఆమెకు పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ అయినట్లు ఆధారాలు సేకరించారు. ఆర్థిక వేధింపులు, బ్లాక్‌మెయిలే ఆత్మహత్యకు కారణమని ప్రాథమిక నిర్ధారణకు వచ్చిన పోలీసులు ఆత్మహత్యకు ప్రేరేపించిన అభియోగంపై (సెక్షన్ 306) పూనమ్‌ను ఆదివారం అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో ఇంకెవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# తక్షణమే ఇరాన్‌ను వీడి వచ్చేయండి

## ప్రవాసభారతీయులకు భారత్ ఎంబసీ అలర్ట్



**టెహ్రాన్, ఫిబ్రవరి 23:** ఇరాన్ పై అమెరికా ఏక్షణంలో అయినా దాడులు చేయవచ్చునన్న అంచనాలు, విద్యార్థుల ఆందోళనలతో ఆ దేశంలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌లోని భారత పౌరులకు అక్కడి మన ఎంబసీ తాజాగా అడ్వయిజరీ జారీచేసింది. తక్షణమే ఆ దేశాన్ని వీడాలని సూచించింది. ఇరాన్‌లో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా జనవరి 5న భారత ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలకు కొనసాగింపుగా మళ్లీ అడ్వయిరీ జారీ చేస్తున్నామని. ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న భారతీయులు (విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు, పర్యాటకులు) కమర్షియల్ విమానాలతో సహా అందుబాటులో ఉన్న ప్రయాణ మార్గాల ద్వారా ఇరాన్‌ను తక్షణమే విడిచిపెట్టి వెళ్లండి. భారత పౌరులు, భారత సంతతి వ్యక్తులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించండి. ఆందోళనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండండి. ఇరాన్‌లోని భారత ఎంబసీతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ ఉండండి అని ఇరాన్‌లోని భారత ఎంబసీ తన అడ్వ యిజరీలో పేర్కొన్నది. అలాగే తాజా పరిణా మాల సమాచారం కోసం స్థానిక మీడియాను గమనిస్తూ ఉండాలని సూచించింది. భారతీయులంతా పాస్ పోర్ట్‌లు, ఐడీ కార్డులతో సహా తమ ప్రయాణ, ఇమిగ్రేషన్ పత్రాలను ఎల్లప్పుడూ తమవద్ద సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పింది. ఈ విషయంలో ఎలాంటి సాయం కోసమైనా భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొంది. ఇప్పటివరకు ఎంబసీ వద్ద మీ పేర్లు నమోదు చేసుకోకపోతే వెంటనే రిజిస్టర్ చేయించుకోవాలని భారత ఎంబసీ తన అడ్వయిజరీలో తెలిపింది. ఇరాన్ అమెరికా దేశాల మధ్య అణు చర్చలు ఇప్పటికీ కొలిక్కిరాలేదు. ఈ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై దాడికి వెనుకాడబోమని అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ సంకేతాలిచ్చారు. ఇప్పటికే అమెరికా పలు విమాన వాహక నౌకలు, జలాంతర్గాములు, ఫైటర్ జెట్‌లను పశ్చిమాసియాలో మోహరించింది. ఈ నేపథ్యంలోనే టెహ్రాన్‌లో మరోసారి ఆందోళనలు చెలరేగాయి.

# బంగ్లాదేశ్ సైనిక అధిపతుల్లో భారీ మార్పులు..


## బాధ్యతలుచేపట్టిన వెంటనే ప్రధాని తారిక్ కొత్త వ్యూహాలు



**ఢాకా, ఫిబ్రవరి 23:** బంగ్లాదేశ్ నూతన ప్రధాన మంత్రిగా బీఎన్పీ అధ్యక్షుడు తారిక్ రెహమాన్ బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే సైన్యంలో కొత్త చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ నియామకం సహా ఉన్నతస్థాయిలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ఈనెల 12న జరిగిన బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఎన్పీ మూడింట రెండొంతుల మెజార్టీ సాధించి అధికారంలోకి వచ్చింది. 17న తారిక్ రెహమాన్ ప్రధాన మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో 18 నెలల మహమ్మద్ యూనస్ నాయకత్వంలోని తాత్కాలిక పాలనకు తెరపడింది. కొత్త ప్రధాని బాధ్యతలు చేపట్టిన రెండు రోజుల్లోనే మార్పులపై ఆర్మీ ప్రధాన కార్యాలయం ప్రకటించింది. ఆర్మీ ట్రెయినింగ్ అండ్ డాక్టరైన్ కమాండ్ చీఫ్ ఆఫ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్‌గా ఉన్న లెఫ్టినెంట్ జనరల్ ఎం మైనూర్ రెహమాన్‌ను చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్‌గా నియమించారు. ఇటీవలే సీజీఎస్ జనరల్ మైజనూర్ రెహమాన్ షమీమ్ పదవీ విరమణ చేయడంతో ఆ పదవి ఖాళీగా ఉంది. ఆర్మీ ప్రధాన కార్యాలయంలో బ్రిగేడియర్ జనరల్‌గా ఉన్న మేజర్ జనరల్ కైజర్ రషీద్ చౌధరికి పదోన్నత లభించింది. ఆయనను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫోరెన్స్ ఇంటెలిజెన్స్ డీజీగా అపాయింట్ చేశారు. ఇప్పటి వరకూ ఈ పదవిలో ఉన్న మేజర్ జనరల్ మహమ్మద్ జహంగీర్ అలమ్ విదేశీ వ్యవహారాల శాఖకు రాయబారిగా పంపారు. ప్రిన్సిపల్ స్టాఫ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ జనరల్ ఎస్ఎం కమ్రుల్ హసన్ స్థానంలో ఇటీవల పదోన్నతి పొందిన లెఫ్టినెంట్ జనరల్ మీర్ ముష్ఫికర్ రెహమాన్‌ను నియమించారు. హసన్‌ను విదేశాంగ మంత్రిత్వ శాఖకు అనుబంధంగా విదేశాల్లో రాయబారిగా నియమించారు. అలాగే, భారత్‌లోని బంగ్లాదేశ్ హైకమిషన్‌లో డిఫెన్స్ సలహాదారుగా పనిచేస్తున్న బ్రిగేడియర్ జనరల్ మొహమ్మద్ హాఫీజుర్ రెహమాన్‌ను తారిక్ రెహమాన్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) ప్రభుత్వం కూడా వెనక్కి పిలిపించింది. ఆయనకు మేజర్ జనరల్ హోదాలో పదోన్నతి కల్పించి 55వ ఇన్‌ఫ్రాంట్రీ డివిజన్ జీఓసీగా నియమించారు. ఇప్పటి వరకూ జీవోసీగా ఉన్న మేజర్ జనరల్ జేఎం ఇమ్దాదుల్ ఇస్లాంను ఈస్ట్ బెంగాల్ రెజ్మింటల్ సెంటర్ కమాండట్‌గా పంపారు.

# సంక్షిప్తంగా..

## అవిముక్తేశ్వరానందపై లైంగిక వేధింపుల కేసు



**ప్రయాగరాజ్, ఫిబ్రవరి 23:** ఆధ్యాత్మిక గురువు, జ్యోతిర్మఠం శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. బాలురపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న ఫిర్యా దుతో ఆయనపై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. ఈ ఘటన దేశవ్యాప్తంగా సన్యాస లోకంలో తీవ్ర కలకలం రేపుతోంది. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మాఘమేళాతో పాటు గురుకులంలో గతఏడాది కాలంగా గురుసేవ పేరుతో తమపై లైంగిక దాడి జరిగిందని ఇద్దరు బాలురు ఆరోపించారు. వీరిలో ఒకరు మైనర్. బాధితుల తరపున స్వామి రామభద్రాచార్య శిష్యుడు అశుతోష్ బ్రహ్మచారి మహరాజ్ ప్రయాగ్‌రాజ్‌లోని పోక్సో కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు ఝూన్సీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా శంకరాచార్య అవిముక్తేశ్వరానందను పేర్కొన్న పోలీసులు, ఆయన శిష్యుడు ముకుందానంద బ్రహ్మచారితో పాటు మరికొందరు గుర్తుతెలియని వ్యక్తు లపై కూడా కేసు నమోదు చేశారు.

## ఈ యేడాది 500 కేసుల్లో ఛార్జిషీట్లు దాఖలు లక్ష్యం: ఇడి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మనీ లాండరింగ్ కేసుల్లో 500 చార్జిషీట్‌లను దాఖలు చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. కేసు నమోదైన తర్వాత సంక్లిష్టమైన వ్యవహారాలను మినహాయించి మిగిలిన కేసు దర్యాప్తు ఒకటి రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని దర్యాప్తు అధికారులను ఆదేశించినట్లు ఆదివారం ఈడీ వెల్లడించింది. అస్సాం రాజధాని గువాహటిలో గత ఏడాది డిసెంబర్ 19, 21 తేదీల్లో ఈడీ డైరెక్టర్ రాహుల్ నవీన్ అధ్యక్షతన జరిగిన జోనల్ అధికారుల 34 త్రైమాసిక సమావేశంలో ఈ చర్యలను చర్చించి, ఖరారు చేసినట్లు ఈడీ ఇటీవల తెలిపింది. లక్ష్యాలను అర్థవంతమైన రీతిలో సాధించడం, దర్యాప్తులను తార్కికంగా ముగిం చడం, ప్రాసిక్యూషన్ ఫిర్యాదులను సకాలంలో దాఖలు చేయడం, జప్తులు, జరిమానాలు చట్టబద్ధంగా, స్థిరంగా, సమర్థవంతంగా అమలు జరిగేలా చూసుకోవడంపై దృష్టి పెట్టాలని అధికారులకు సమా వేశంలో సూచించినట్లు ఈడీ ప్రకటన విడుదల చేసింది.

## అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే టార్గెట్ చేస్తున్నారు: విజయ్



**చెన్నై, ఫిబ్రవరి 23:** ప్రభుత్వాల అవినీతిని, అక్రమాలను ప్రశ్నిస్తూ వాటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నందుకే అందరూ తనను లక్ష్యంగా చేసుకుంటున్నారని టివికె చీఫ్ విజయ్ ఆరోపించారు. తమ పార్టీ నిర్వహించే బహిరంగ సభలకు కూడా డిఎంకె ప్రభుత్వం అనుమతి ఇవ్వడం లేదన్నారు. అందువల్లే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలను కలవలేకపోతున్నానని వెల్లడించారు. టివికె ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన అనంతరం ప్రతి గ్రామాన్ని సందర్శిస్తానని హామీ ఇచ్చారు. ఎన్ని ఇబ్బం దులకు గురిచేసినా వెనక్కి తగ్గనని అవినీతిని ప్రశ్నిస్తూనే ఉంటానని అన్నారు. వేలూర్‌లో నిర్వహించిన బహిరంగసభలో విజయ్ మా ట్లా డుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అవి నీతి, నేరాలను అరికట్టడంలో స్టాలిన్ ప్రభుత్వం విఫలమయిందని విజయ్ ఆరోపించారు. త్వరలో జరగనున్నవి ఎన్నికలు కావని తమి ళనాడు ప్రజలకు, అవినీతి ప్రభుత్వానికి మధ్య యుద్ధమని అన్నారు. ఈ యుద్ధంలో ప్రజలే విజయం సాధిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో తనను ఎలాగైనా ఓడించాలనే ఆలోచనతో స్టాలిన్ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో డిఎంకెకు ఓటు వేస్తే బిజెపికి వేసినట్లేనని అన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతో స్టాలిన్ ప్రభుత్వం బిజెపితో పొత్తు పెట్టుకోవాలని చూస్తుందని ఆరోపించారు. పరిస్థితులకు అనుగుణంగా మారిపోవడం ఆ పార్టీ నేతలకు అలవాటేనని దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటానికి కఠిన చర్యలు తీసుకుంటానని విజయ్ అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవడానికి విద్యార్థులు లక్షల రూపాయలు వెచ్చించే అవసరం లేకుండా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే శిక్షణనిస్తా మన్నారు. రాష్ట్రంలోని అన్ని మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు పరిశుభ్రమైన, సురక్షితమైన బాత్రూంలను ఏర్పాటు చేస్తామన్నారు. దేశంలోనే సురక్షితమైన రాష్ట్రంగా తమిళనాడును మారుస్తామనని ప్రతిజ్ఞ చేశారు.

## తమిళనాట 5.67 కోట్ల మంది ఓటర్లు..



**చెన్నై, ఫిబ్రవరి 23:** మరికొద్ది రోజుల్లో శాసనసభ ఎన్నికలు జరగనున్న తమిళనాడులో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తయింది. ఈ క్రమంలోనే సోమవారం తుది ఓటరు జాబితాను ఇసి విడుదల చేసింది. రాష్ట్రంలో మొత్తం 5.67 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. గత ఎన్నికలతో పోలిస్తే 74 లక్షల మంది ఓటర్లు తగ్గడం గమనార్హం. గతేడాది అక్టోబర్ చివరి నాటికి రాష్ట్రంలో 6.41 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అయితే 'సర్' ప్రక్రియ పూర్తయిన తర్వాత గతేడాది డిసెంబర్ 19న ముసాయిదా ఓటర్ల జాబితాను ఇసి విడుదల చేసింది. అందులో ఓటర్ల సంఖ్యను 5.43కోట్లుగా పేర్కొంది. అంటే దాదాపు 97 లక్షల ఓటర్ల పేర్లను ఇసి తొలగించింది. అనంతరం ఓటు హక్కు కోల్పోయిన వారు అభ్యంతరాలు తెలిపేందుకు కొంత గడువు కల్పించింది. వారి దరఖాస్తులను పరిశీలించిన అనంతరం 27.53లక్షల మందిఅర్హులైన ఓటర్లను చేర్చింది. 4.23 లక్షల మంది అనర్హులను జాబితా నుంచి తొలగించింది. నేడు రాష్ట్రంలో ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. ప్రస్తుతం తమిళనాడులో 5.67కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ప్రకటించింది. వీరిలో 2.77కోట్ల మంది పురుషులు, 2.89 కోట్ల మంది మహిళలు ఉన్నారు. అంటే గతంతో పోలిస్తే ఓటర్ల సంఖ్య 74 లక్షల మేర తగ్గినట్ల యింది. అత్యధికంగా చెంగల్‌పట్టు జిల్లాలోని 27-శోలింగనల్లూర్ స్థానంలో 5.36 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. అత్యల్పంగా చెన్నైలోని 18- హార్బర్ నియోజకవర్గంలో 1.16లక్షల ఓటర్లు ఉన్నారని ఇసి వెల్లడించింది. తమిళ నాడు ప్రస్తుత అసెంబ్లీ గడువు ఈ యేడాది మే నెలతో ముగియనుంది. అంతకంటే ముందు ఏప్రిల్‌లో శాసనసభ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి షెడ్యూల్‌ను మార్చి మధ్యలో ఇసి విడుదల చేయనున్నట్లు సమా చారం. ఈ ఎన్నికలతో నటుడు విజయ్ టివికె పార్టీతో ప్రత్యక్ష ఎన్నికల్లోకి అడుగు పెడుతు న్నారు. డిఎంకె కూటమి, బిజెపి- అన్నా డిఎంకె, టివికెపోరుతో ఈసారి ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి.

## బిజెపి ఎంపికి బెంగాల్ పురస్కారం

# సిఎం మమత ఎన్నికల ఎత్తుగడ?




**కోల్‌కతా, ఫిబ్రవరి 23:** పశ్చిమ బెంగాల్‌లో మరి కొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో మరోసారి గెలిచేందుకు తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే ఇటీవల ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. బిజెపి ఎంపి నాగేన్‌రాయ్ సహా పలువురికి టిఎంసి అధినేత్రి, సిఎం మమతాబెనర్జీ రాష్ట్ర పౌర పురస్కారం 'బంగా విభూషణ్' అందజేశారు. టిఎంసి, బిజెపిల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్న వేళ ఈ అంశం రాజకీయంగా చర్చనీయాంశమైంది. నాగేన్‌రాయ్ రాజ్‌భాంగ్షీ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ నేత. ఉత్తర, మధ్య బెంగాల్‌లో ఈ వర్గం ప్రజలు పెద్ద సంఖ్యలో విస్తరించి ఉన్నారు. గత ఎన్నికల్లో ఈ ప్రాంతాల్లో టిఎంసి సవాళ్లు ఎదురయ్యాయి. బిజెపి మాత్రం మంచి ఫలితాలు సాధించింది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల వేళ ఆయనను తమవైపు ఆకర్షించేందుకు అధికార పార్టీ వ్యూహరచన చేసిందనే వార్తలు వెల్లువెత్తాయి. ఎన్నికల ముందు నాగేశ్ పార్టీ మారవచ్చునే వాదనలూ వినిపించాయి. అయితే, ఆయన వీటిని ఖండించారు.

నాగేన్ రాయ్ 2023లో బిజెపి ద్వారా రాజ్యసభ ఎంపిగా నామినేట్ అయ్యారు. రాజ్‌భాంగ్షీ వర్గం ప్రజలు ఆయనను 'అనంత్ మహారాజ్' అని పిలుచుకుంటారు. 2011 జనాభా లెక్కల ప్రకారం.. బెంగాల్‌లో ఈ వర్గం ప్రజలు సంఖ్య సుమారు 33 లక్షలుగా ఉంది. ముర్షిదాబాద్, మాల్దా, డార్జిలింగ్, ఉత్తర్ దీనాజ్‌పుర్, జల్‌పాయ్‌గుడీ వంటి ప్రాంతాల్లో ఎన్నికల్లో గెలుపోటములను నిర్ధారించే వర్గంగా ఉండటం గమనార్హం.

నాగేన్ ఒకప్పుడు టిఎంసికి దగ్గరగా ఉండేవారనే విశ్లేషణలు ఉన్నాయి. అనంతరం బిజెపికి చేరవయ్యారు. 2024లో ఓసారి సిఎం ఆయన ఇంటిని సందర్శించారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్)పై నాగేన్ ఇటీవల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియను అమలు చేస్తున్న తీరు తమ సామాజిక వర్గానికి ఇబ్బందిగా మారిందని ఆరోపిం చారు.

ఈ పరిణామాల వేళ పురస్కారాన్ని ప్రదానం చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. మొదట్లో 'బంగ విభూషణ్' జాబితాలో ఆయన పేరు లేదని, తర్వాత చేర్చారన్న ఊహాగానాలు ఉన్నాయి. తనకు ఈ అవార్డు వస్తుందని కలలో కూడా ఊహిం చలేదంటూ నాగేన్ పేర్కొనడం గమనార్హం.

## ఎడ్విన్ ల్యూటెన్స్ స్థానంలో రాజగోపాలాచారి విగ్రహం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** బ్రిటీష్ రాజ్యాధికారానికి చిహ్నాలుగా ఉన్న ఆనవాళ్లను ప్రభుత్వం తొలగిస్తున్నది. దీనిలో భాగంగా ఇవాళ ఎడ్విన్ ట్యూటెన్స్ ప్రతిమను తొలగించి, దాని స్థానంలో తొలి గవర్నర్ జనరల్ రాజగోపా లాచారి ప్రతిమను ప్రతిష్టించారు. రాష్ట్రపతిపభవన్ వద్ద చక్రవర్తి రాజగోపా లాచారి ప్రతిమను ఇవాళ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. అశోక మండపం వద్ద ఉన్న గ్రాండ్ ఓపెన్ స్టెయిర్‌కేస్ దగ్గర చక్రవర్తి రాజగోపా లాచారి బొమ్మను ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి భవన్‌ను నిర్మించిన ఎడ్విన్ ల్యూటెన్స్ స్థానంలో రాజగోపాలాచారి ప్రతిమను ఓపెన్ చేశారు. బ్రిటీష్ మైండ్‌సెట్‌ను పారద్రోలి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేయనున్నట్లు రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది.

## ఈశాన్య ప్రజలపై ఢిల్లీలో జాత్యహంకారం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** దేశ రాజధాని ఢిల్లీలో ఈశాన్య రాష్ట్రాల ప్రజలపై మరోసారి జాత్యహంకార దాడి జరిగింది. ఓ చిన్న వివాదం చిలికి చిలికి గాలివానలా మారి, తీవ్ర దూషణలకు దారితీసింది. దక్షిణ ఢిల్లీలోని మాల్వియా నగర్‌లో నివసిస్తున్న అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన ముగ్గురు యువతులపై పొరుగింటి దంపతులు నీచమైన వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. ఈనెల 20న నాలుగో అంతస్తులో ఉంటున్న యువతులు తమ ఇంట్లో ఏసీ బిగిస్తుండగా, గోడకు రంధ్రం చేసినప్పుడు వెలువడిన కొద్దిపాటిదుమ్ము కింద ఫ్లోర్‌లోని బాల్కనీలో పడింది. దీనిపై యువతులు వెంటనే క్షమాపణలు చెప్పినప్పటికీ, కిందఫ్లోర్‌లో నివసించే హార్ష్‌సింగ్, రూబీ జైన్ అనే దంపతులు తీవ్ర పదజాలంతో దూషణలకుదిగారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

# తిరుమలలో అసాంఘిక కార్యకలాపాలకు చెక్

## అనధికారులు కొండపై ఉండొద్దు - తిరుమల పోలీసుల ఆదేశం





**తిరుమల,ఫిబ్రవరి 23ప్రభాత వార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమల పవిత్రత ,ప్రశాంతతను, భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అసాంఘిక కార్యకలా పాలపై తిరుమల పోలీసులు ఉక్కు పాదం మోపుతు న్నారు. ఇందుకు అవసరమైన రీతిలో పటిష్ట చర్యలు చేపట్టింది. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ,టీటీడీ సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ ఆదేశాల మేరకు సోమవారం వేకువజామున తిరుమలలో పలు ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ ,డీఎస్పీ కె.విజయశేఖర్ పర్యవేక్షణలో బాలాజీ నగర్ ప్రాంతంలో విస్తృత స్థాయి నాఖా బందీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ శాఖతో పాటు టిటిడి విజిలెన్స్, అటవీశాఖ,అగ్నిమాపక శాఖ, టిటిడి రెవెన్యూ, ఎక్సైజ్ శాఖ, ఆరోగ్య విభాగాలనుండి సుమారు 90 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఆరు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో బాలాజీ నగర్ ప్రాంతంలో అణువణువూ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో టిటిడి కేటాయించిన నివాసాల్లో అనుమతిపొందిన వ్యక్తులు ఉంటున్నారా, కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా నివసిస్తున్నారా అనే కోణంలో ఆరా తీశారు. మొత్తం 820 ఇళ్లను తనిఖీ చేసి, సరైన గుర్తింపు కార్డులు లేని 16 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. గుర్తింపు పత్రాలు లేని 11 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు స్థానికులతో సమావేశమై, తమ ఇళ్లను అపరిచిత వ్యక్తులకు బాడుగకు ఇవ్వవద్దని, సరైన గుర్తింపు లేకుండా ఎవరినీ పనులకు నియమించవద్దని సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని స్పష్టం చేశారు.

# పెట్రోల్ బంక్ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి : సిపిఐ నారాయణ



**తిరుపతి,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** పెట్రోల్ బంకుల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై సమగ్ర పోరాటాలు చేపడతామని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ హెచ్చరించారు. తిరుపతిలోని రేణిగుంట రోడ్డు లోని పెట్రోల్ బంకులను పరిశీలించిన ఆయన, అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ., రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,25,000 పెట్రోల్ బంకులు ఉండగా, వాటిలో దాదాపు 25 నుంచి 30 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారని, వీరు రోజంతా నిలబడి పెట్రోల్, డీజిల్, గ్యాస్ వాహనాలకు ఇంధనం నింపుతూ శ్రమిస్తున్నప్పటికీ, వారికి కనీస సౌకర్యాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య పరీక్షలు, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా పథకాలు లేకుండా కేవలం రూ.9 వేల నుంచి రూ.10 వేల వరకు వేతనాలకే పనిచేయించుకుంటూ అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో కార్మికులు పనిచేస్తున్నప్పటికీ, వారికి చట్టబద్ధ గుర్తింపు కూడా ఇవ్వడం లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకుని పెట్రోల్ బంక్ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, క్రమ బద్ధమైన హెల్త్ చెకప్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యోగికి కనీస వేతనంగా రూ.26 వేల జీతం కల్పించడంతో పాటు, విశ్రాంతి సమయం ఏర్పాటు చేయాలని కోరారు. అదనంగా మధ్యాహ్న భోజనం, ఉద యం, సాయంత్రం అల్పాహారం వంటి సదు పాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం పట్టించు కోకపోతే సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని నారాయణ హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాధాకృష్ణ, నగర కార్యదర్శి విశ్వనాథ్, ప్రజా సంఘాల నాయకులు ఎన్ డి రవి, పద్మనాభ రెడ్డి, బండి చలపతి,నదియా, మంజుల పాల్గొన్నారు.





# విలువలతో కూడిన విద్య సమాజానికి ఎంతో అవసరం:ఆధ్యాత్మిక వేత్త చాగంటి

**ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:**విలువలతో కూడిన విద్య నేటి సమాజానికి ఎంతో అవసరమని ,భవిష్యత్తు తరాలకు చాలా ఉపయోగకరమని ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. పిల్లల్లో సమయపాలన, ఆత్మస్థైర్యం సరిగా ఉండడం లేదని, వాటన్నింటినీ అధిగమించాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో విలువల విద్యా సదస్సు సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సదస్సుకు విచ్చేసిన తిరపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ మాట్లాడుతూ విలువలు లేని విద్య వ్యర్థమని, సమగ్ర అభివృద్ధికి విలువలతో కూడిన విద్య అవసరమని తెలిపారు. నేటి విద్యార్థులు రేపటి సమాజ నిర్మాణ శిల్పులని పేర్కొన్నారు. పాఠ్యాంశాల బోధనతో పాటు నైతిక విలువలను పెంపొందించడం అత్యవసరమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజున ఒక చక్కటి ఒరవడికి శ్రీకారం చుట్టిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మానవతా విలువలు తగ్గిపోతున్నాయని ముఖ్యంగా చిన్నపిల్లల స్థాయి నుండే వీటిని అలవర్చుకోవాలన్నారు. ప్రస్తుతం పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు వీటిని నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కానీ పాఠశాలలో విద్యార్థుల మధ్య పోటీ తత్వం పెరిగిపోవడంతో మానవతా విలువలను పక్కన పెడుతున్నారన్నారు. ఎక్కువ ప్రాధాన్యత పోటీ తత్వానికే ఇస్తూ విలువలను విస్మరిస్తున్నారన్నారు. ఈ అంశంలో ఉపాధ్యాయులు కూడా వీటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కాలానుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు రావడం వల్ల సమాజంలో ఎన్నో అరిష్టాలు కూడా జరుగుతున్నాయన్నారు. ఈమధ్య సామాజిక మాధ్యమం వైపు పిల్లలు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని దీనివల్ల అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి శ్రద్ధ పెట్టి విద్యా వ్యవస్థలో మానవతా విలువలను మళ్ళీ తీసుకురావాలని పాఠ్యాంశంలో వీటిని ఎలా భాగం చేయాలి అనే దానిపై ఆలోచన చేసి మంచి కార్యక్రమానికి నేడు శ్రీకారం చుట్టారని తెలిపారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుని అడ్వైజర్ గా నియమించి విద్యా విలువలను పెంపొందించడానికి అర్థమయ్యే విధంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదన్నారు.



# ఆర్‌బి సెంటర్ సమీపంలో భక్తురాలిపై పాము స్పర్శ

## - కాటేయలేదని తేల్చిన వైద్యపరీక్ష

**తిరుమల,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండలపై సర్పాలసంచారం ఎక్కువగా ఉంది. అయితే భక్తుల రద్దీగా ఉండే ప్రాంతాల్లో, క్యూలైన్ల ప్రాంతాల్లో ఇప్పటివరకు పాముల సంచారం లేదనేది స్థానికులు కూడా చెబుతున్న విషయం. తాజాగా ఆదివారం అర్ధరాత్రి ప్రాంతంలో ఓ భక్తురాలు కుటుంబంతో కలసి వైకుంఠమ్ 2 సమీపంలోని ఆర్‌బి సెంటర్‌కేంద్రంకు పక్కనే ఉన్న ఖాళీస్థలంలో వేచివున్నారు .ఆ సమయంలో ఓ పాము ఆమె కాలికి తగలడంతో ఆమె భయపడి కాటేసిందని ఆందోళనకు గురైంది. స్థానికులు, ఆమె కుటుంబసభ్యులు వెంటనే అంబులెన్స్‌లో తిరుమల అశ్వినీ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆమెకు పాము కాటేయలేదని నిర్ధారించారు. ప్రాథమిక వైద్య చికిత్స అందించి తదుపరి మెరుగైన వైద్యం కోసం తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఆమె పూర్తిగా కోలుకుని కుటుంబంతో కలసి సోమవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వారికి దర్శనం చేయించడంతో సంతోషం వ్యక్తం చేశారు.

# మైనారిటీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

## - రూ. 6090 కోట్లు బడ్జెట్ కేటాయింపు గర్వకారణం

## - 2026- 2027 బడ్జెట్ చర్చలో మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రసంగం..

## - గత ప్రభుత్వంలో నిలిపివేయబడిన పనుల పునరుద్ధరణకు చర్యలు

**విజయవాడ, ఫిబ్రవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని మైనారిటీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీ సమావేశంలో 20262027 బడ్జెట్ పై జరిగిన చర్చలో మంత్రి ఫరూక్ మాట్లాడారు. భిన్నత్వంలో ఏకత్వం మన బలం సౌభ్రాతృత్వం, సమానత్వం, వివక్ష లేని సమాజ నిర్మాణమే మనందరి, మన నాయకుడు చంద్రబాబు ధ్యేయంగా కూటమి ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని ఆయన అన్నారు. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో మైనారిటీల సంక్షేమానికి రూ. 5434 కోట్లు కేటాయిస్తే, ఇందుకు అదనంగా రూ. 656 కోట్లు జత చేసి, మొత్తం రూ. 6090 కోట్లు భారీ మొత్తం తో 20262027 బడ్జెట్లో మైనారిటీలకు కేటాయించడం జరిగిందని అన్నారు. మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా రూ. 3133 కోట్లు, సంక్షేమ విభాగం ద్వారా రూ. 2957 కోట్లు ఖర్చు చేయనున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా కింద రూ. 1617 కోట్లు, ప్రధానమంత్రి జన వికాస్ కార్యక్రమం కింద రూ. 300 కోట్లు, ముస్లిం మైనారిటీల స్వయం ఉపాధి ఆర్థిక భరోసా రాయతీ రుణాలకు రూ. 183.90 కోట్లు, క్రైస్తవ మైనారిటీల స్వయం ఉపాధి ఆర్థిక భరోసా కోసం రూ. 21.20 కోట్లు, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల వసతి గృహాల నిర్మాణం కోసం రూ. 20 కోట్లు కేటాయించామని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి హజ్ యాత్రకు వెళ్లే ప్రతి యాత్రికునికి రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. గతంలో ఉర్దూ అకాడమీకి కేవలం రూ. లక్ష బడ్జెట్ మాత్రమే ఉండేదని, ఉర్దూ అకాడమీకి రూ. 7 కోట్లు కేటాయించామని, దీన్నిబట్టి మైనారిటీల సంక్షేమానికి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తున్నదో స్పష్టమవుతున్నదని అన్నారు. ఉర్దూ ఘర్ కం షాదిఖానాల కోసం రూ. 2.85 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అయితే వీటి నిర్మాణాల కోసం బడ్జెట్ పెంచాలని ఎమ్మెల్యేల నుంచి డిమాండ్ వస్తున్న దృష్ట్యా విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ఇమాములు, మోజన్ లకు రూ. 90 కోట్లు గౌరవ వేతనాలు, క్రైస్తవుల సంక్షేమం కోసం రూ. 115.50కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం కోసం విప్లవాత్మకమైన పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత స్వర్గీయ ఎన్.టి.రామారావు దేనని, అప్పటినుండి ఇప్పటివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో మైనారిటీ సంక్షేమ పథకాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయని, భారీగా బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సభలో వెల్లడించారు. బడ్జెట్ కేటాయింపులపై చాలా ఏళ్ల తర్వాత డిమాండ్ల పైన సభలో చర్చ జరగడం శుభ పరిణామంగా అభివర్ణించారు.

2018-2019 లో తాను మైనారిటీ మంత్రిగా ఉన్న సమయంలో రూ. 600 కోట్ల అంచనాలతో మసీదుల మరమ్మత్తులు, చర్చిల మరమ్మత్తులు, షాదిఖానాల నిర్మాణం కోసం చంద్రబాబు నిధులు మంజూరు చేయడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# శివయ్య పండగను విజయవంతం చేయటంలో శాఖల సహాకారం అమోఘం :ఆర్‌డిఒ భానుప్రకాష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఎలాంటి అవాంతరాలు అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించుటకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సహాకారం అందించటం అభినందనీయ మని శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి అన్నారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయిప్రసాద్ అధ్యక్షతన సోమవారం బ్రహ్మగుడి ఆవరణలో అభినందన సభ ఏర్పాటు చేసారు.సభలో మొదట ఇఓ బాపిరెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 13రోజుల పాటు నిర్వహించటానికి ముందు నాలుగైదు సార్లు సమావేశమయ్యామని అన్ని శాఖ అధికారులు సహకరిస్తామని భరోసా ఇచ్చారని ఈ మేరకు అందరు సహాకరించారని వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యంగా బాల్యవివాహాలను కట్టడి చేయటంలో రెవెన్యూశా ఖ,శాంతి భద్రతల విషయంలో పోలీసు శాఖ,శానిటేషన్ నిర్వహణలో మున్సిపల్ శాఖ,విద్యుత్ సరఫరాలో విద్యుత్ శాఖ, తెప్పోత్సవంలో ఇరిగేషన్‌శాఖ, రోడ్లు భవనాల శాఖ ముఖ్యంగా ప్రతి రోజూ ఉత్సవంతో పాటు అగ్నిమాపక మొబైల్ సేవలు ఎంత పొగిడినా తక్కువే అని ఇఓ బాపిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ఏ కార్యక్రమం అయినా అన్ని శాఖలు సమన్వయంతో సహాకారంతో సంయుక్తంగా ఆచరిస్తే విజయవంతం అవుతుందన్నారు. ఉత్సవాలకు ముందు తిరుపతిజిల్లా కలెక్టర్ సమావేశాలు ఏర్పాటు చేసి తమకు దిశ,దెశ నిర్దేశం చేసారన్నారు.ఈ మేరకు శ్రీకాళహస్తిలోని అన్ని శాఖల అధికారులు జవాబుదారితనంతో పని చేసి శివయ్య పండగను విజయవంతం చేసారన్నారు. శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యం పర్యవేక్షణకు తమ వద్ద ఉన్న సిబ్బందితో పాటు దేవస్థానం ఎంత మంది సిబ్బంది కావవాలంటే అంతమందిని కేటాయించారన్నారు. ఉత్సవం బయలుదేరుతూనే వెనుకనే శుభ్రం చేయటానికి తమ శానిటరీ శాఖ ఉద్యోగులు ఎంతో శ్రమించారన్నారు. పారిశుద్ధ్యం విషయంలో దేవస్థానం ఇఓ బాపిరెడ్డి ఎప్పటికప్పుడు మున్సిపాలిటితోసహకరించారన్నారు. దాంతో తాము సమర్థవంతంగా పని చేసామన్నారు.

# ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ 2025-26లో ఆంధ్రప్రదేశ్ జట్టు ప్రతిభ





ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న ఆంధ్రప్రదేశ్ జట్టు

**విజయవాడ, ఫిబ్రవరి 23: ప్రభాతవార్త:**న్యూఢిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో డైరెక్టరేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్, జీఎన్‌సీటీ ఆఫ్ ఢిల్లీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ 2025-26 పోటీలు ప్రారంభమయ్యాయి. దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్రాలకు చెందిన సివిల్ సర్వీసెస్ ఉద్యోగులు ఈ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు. క్రికెట్, చెస్, క్యారమ్, హాకీ, బెస్ట్ ఫిజిక్, బాస్కెట్‌బాల్ విభాగాల్లో పోటీలు జరుగుతున్నాయి. క్యారమ్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బి.కే. జవహర్ (సీనియర్ అసిస్టెంట్, ఎర్రగొండపాలెం,( ప్రకాశం జిల్లా), ఎం.ఎస్.కె. హారిక (వెల్ఫేర్ అసిస్టెంట్, విశాఖపట్నం), జ్యోతి మూర్తి (ఇంజినీరింగ్ అసిస్టెంట్, కాకినాడ), ఎస్.కె. మస్తాన్ వల్లి (ఎస్.జి. టీచర్, దర్శి, ప్రకాశం జిల్లా), ఎన్. గణేష్ (అసిస్టెంట్ అనలిటికల్ ఆఫీసర్, విశాఖపట్నం) రాష్ట్రం తరఫున పోటీ పడి తుది పోరుకు అర్హత సాధించారు. మరో రెండు రోజుల్లో ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. జాతీయ వేదికపై ఆంధ్రప్రదేశ్ జట్టు మరోసారి తన ప్రతిభను చాటేందుకు సిద్ధంగా ఉంది.

# ఎస్సీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

**విజయవాడ ఫిబ్రవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరికం లేని సమాజమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని, షెడ్యూల్ కులాల అభివృద్ధి, సంక్షేమం కోసం 202627 బడ్జెట్ లో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ సంధర్భంగా మంత్రి డిఎస్ బీవీ స్వామి మాట్లాడుతూ...షెడ్యూల్ కులాల ప్రజల విద్యా, పురోగతి, సామాజిక, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం, వారి హక్కుల కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ ఏడాది బడ్జెట్ లో రూ.11,118 కోట్లు సాంఘిక సంక్షేమ శాఖకు కేటాయించాం. ఎస్సీసబ్ ప్లాన్ కింద రూ. 20,643.57 కోట్ల రూపాయల్ని కేటాయించడం జరిగింది. ఇది గతేడాది కంటే రూ. 362.65 కోట్లు ఎక్కువ. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు వినియోగంపై రెగ్యులర్ గా నోడల్ ఏజెన్సీ సమావేశాలు నిర్వహిస్తున్నాం. వసతి గృహాల నిర్మాణాలకు రూ.581 కోట్లు, ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల కింద రూ. 389 కోట్లు, పోస్టు మెట్రిక్ ఉపకార వేతనాల కింద 3,23 కోట్లు, ఉచిత విద్యుత్ కి రూ. 300 కోట్లు, ఆదర్శ గ్రామీణ యోజనకు రూ. 185 కోట్లు, అత్యాచార బాధితులకు ఆర్థిక సాయం కోసం రూ. 90 కోట్లు, హాస్టల్ భవన నిర్మాణాలకు రూ. 64 కోట్లు, కులాంతర వివాహ పథకానికి రూ.13.95 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. పేద పిల్లల ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మెరుగుపడాలి, వారు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలి అనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మెదట్లోనే రూ.143 కోట్లతో 783 హాస్టళ్లకు మరమ్మతులు చేయిటం జరిగింది. రూ. 55 కోట్లతో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా అదనపు టాయిలెట్లను ఏర్పాటు చేశాం. రూ. 60 కోట్లు సాస్కి నిధులతో ఆర్వో ప్లాంట్లు, మస్కిటో నెట్ లు ఏర్పాటు చేశాం. 202526 బడ్జెట్ లో సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు రూ. 365 కోట్లు ఖర్చు చేశాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ ఖర్చు పెట్టలేదు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఉమ్మడి జిల్లాకొక వైద్యాకారిని నియమించాం.అనారోగ్యం పాలైన విద్యార్థులకు ప్రత్యేక చొరవతో కార్పోరేట్ వైద్యం అందిస్తున్నాం. తీవ్ర అనారోగ్యానికి గురైన పలువురు విద్యార్థులకు సీఎం చంద్రబాబు నాయుడు సీఎం.ఆర్.ఎఫ్ నిదులిచ్చి ప్రాణాలు కాపాడారు. 150 మంది నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ భాషలో ఉచిత శిక్షణ ఇస్తున్నాం, శిక్షణ అనంతరం వారికి జర్మనీలో ఉపాధి కల్పిస్తాం. 340 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్దులకు ఉచిత సివిల్స్ కోచింగ్ ఇస్తున్నాం. 140 మందికి ఎస్సెస్సీ, ఆర్.ఆర్.బీ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నాం. డీఎస్సీ ఉచిత కోచింగ్ వల్ల 300 మంది టీచర్ ఉద్యోగాలు సాధించారు. అంబేద్కర్ గురుకులాల విద్యార్దులు గతేడాది ఐఐటీ నీట్ లో 57 మంది సీట్లు సాధించారు. ముఖ్యమంత్రి సూచన మేరకు ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 3 నుంచి 10 కి పెంచాం, ఈ ఏడాది 161 విద్యార్దులు జేఈఈ మెయిన్స్ లో అర్హత సాధించారు.

# శివపార్వతులకు శాంతి అభిషేకాలు


## ఉత్సవాల ముగింపులో అధికారులు, నాయకులు



**శ్రీకాళహస్తి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో 13 రోజుల పాటు నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో సోమవారం శాంతి అభిషేకాలు నిర్వహించారు.స్థానిక ఆచారం మేరకు సంప్రదాయం ప్రకారం అభిషేకాలు నిర్వహించారు.సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కావటంతో స్థానిక భక్తులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా పాల్గొన్నారు.దాంతో కన్నుల పండువగా మారింది.అలంకార మండపం వద్ద స్థానిక సంప్రదాయం మేరకు ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేద మంత్రాలనుచదువుతుండగా ఆలయ అభిషేక ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్ పూజలు జరిపారు.ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, సూరిగురుకుల్, శ్రీనివాసులు గురుకుల్,దక్షిణమూర్తి ఆలయంలోని అలంకార మండపంలో పంచమూర్తులను ఏర్పాటు చేసారు. అలంకార మండపం సమీపంలో హోమాలు ఏర్పాటు చేసారు. కలశ స్థాపన జరిపారు.ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్ అందరిచే సంకల్పం చేయించారు. మొదట పంచమూర్తులకు అభిషేకించిన తరువాత స్వామి అమ్మవార్లను తీసుకొచ్చి అభిషేకించారు.తరువాత పంచమూర్తులకు అఖండ హారతులిచ్చారు.13 రోజుల పాటు గ్రామోత్సవంలో ఎలాంటి ఒడుకులు లేకుండా జరిగినందుకు పరిహారంగా శాంతి అభిషేకాలు నిర్వహించారు.

# నారువ హైస్కూల్ హెడ్మాస్టర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

## - హెడ్మాస్టర్ స్కూల్లోనే నిద్రిస్తున్నారని స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఆవేదన



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం, (ఇన్‌సెట్)లో స్కూల్లో నిద్రిస్తున్న హెడ్మాస్టర్

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), ఫిబ్రవరి 23ప్రభాతవార్త:** విద్యార్థులకు మెరుగైన ప్రభుత్వ విద్యను అందించాలనే సంకల్పంతో ఆశాఖా మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో నూతన విద్యా విధానాన్ని అవలంభిం చేందుకు ఎంతో శ్రమిస్తుంటే కొంతమంది ఉపాధ్యాయులు మాత్రం ప్రభుత్వం విద్యా విధానాలు ఉల్లంఘిస్తూ గ్రామాల్లో రాజకీయ వ్యవహారాలు సాగిస్తూ ఆయా గ్రామాలను ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో రణస్థలం మండలం, నారువ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ ప్రదానోపాధ్యాయుడు ఎమ్ భాస్కరరావుపై స్కూల్ మేనెజ్మెంటు కమిటీ చైర్మన్ నిద్రబంగి ముగతమ్మతో పాటు కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుడ్కర్‌కు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ (గ్రీవెన్స్)లో పిర్యాదు చేయడమే ఇందుకు నిదర్శంగా చెప్పవచ్చు. హెడ్మాస్టర్ అనుసరిస్తున్న తీరు కారణంగా విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందని, అంతేకాకుండా చాలా మంది విద్యార్థులు హెడ్మాస్టర్ తీరు నచ్చక పరిసర ప్రాంతమైన పైడిభీమవరం హైస్కూల్‌లో చేరిపోయారని పిర్యాదులో పెర్కొన్నారు. స్కూల్‌లో మద్యాహ్న భోజన చేసిన తరువాత కుర్చీలో నిద్రపోతున్నారని ఆసమయంలో నిద్రాభంగం కలిగిస్తే హెడ్మాస్టర్ విచక్షణ కోల్పోయి విద్యార్థులను తీవ్రంగా దండిస్తున్నారని స్కూల్ మేనెజ్మెంటు కమిటీ చైర్మన్, సభ్యులు పెర్కొన్నారు. అలాగే గత ప్రభుత్వంలో నాడు-నేడు పథకం కింద మంజూరైన నిధులను స్వాహా చేయడంతో స్కూల్‌కు మంజూరైన అదనపు గదుల నిర్మాణం కోసం తెచ్చిన విలువన సామాగ్రిని వ్యాన్‌తో తీసుకువెళ్లిపోయారని పిర్యాదు వివరించారు. విద్యా చట్టాన్ని ఉల్లంఘించేలా హెడ్మాస్టర్ వ్యవహరిస్తూ గ్రామంలో రాజకీచిచ్చులు రేపుతూ రాజకీయ నాయకుల మద్య గొడవల సృష్టిస్తున్నారని దింతో గ్రామస్తులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయంపై చాలా సార్లు మండల విద్యాశాఖాధికారి ఎమ్ త్రినాధరావుకు పిర్యాదు చేసిన పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఎన్‌డిఎ ప్రభుత్వంలో స్కూల్ మేనెజ్మెంటు కమిటీ ఎంపికై ఏడాదిపైనే కావస్తున్నా వారిని హెడ్మాస్టర్ పట్టించుకోకుండా గత వైసీపీ ప్రభుత్వంలో నియమితులైన విద్యాకమిటీ సభ్యులతోనే స్కూల్ వ్యవహారాలు నడుపుతున్నాడని కలెక్టర్‌కు పిర్యాదు చేశారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు: కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి



**చీపురుపల్లి, (విజయనగరం జిల్లా ) ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. 28 వ తేదీన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కోసం సీఎం జిల్లాకు రానున్న నేపధ్యంలో, చీపురుపల్లి మండలం రావివలస సమీపంలోని పైలపేట వద్ద ఏర్పాటు చేయనున్న సభా ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం సందర్శించారు. అధికారులు సిద్ధం చేసిన మ్యాపులను, ఆ యా ప్రాంతాలను, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ ఎస్ సేధు మాధవన్, ఏఎస్పీ సౌమ్యలత, ఇతర అధికారులతో చర్చించి, గ్రామ సమీపంలోని లే అవుట్ లో హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని, అక్కడికి దగ్గర లోని ఖాళీ స్థలంలో బహిరంగ సభ నిర్వహించాలని సూచించారు. అలాగే ఈ ప్రాంతాన్ని కలుపుతూ ప్రతిపాదించిన, నిర్మాణంలో ఉన్న రహదారుల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పర్యటనలో ఇంచార్జి ఆర్డీవో ప్రమీల గాంధీ, పీఆర్, ఆర్ అండ్ బి ఎస్ఈలు శ్రీనివాసరావు, కాంతిమతి, రెవెన్యూ, పోలీసు, సర్వే శాఖ అధికారులు, మండల అధికారులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు నది దాటడమే ఓ 'పరీక్ష'



**( పార్వతీపురం మన్యం జిల్లా ), ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** కొమరాడ మండలంలో నాగావళి నదికి తూర్పు వైపునున్న దాదాపు 8 గ్రామ పంచాయతీల ప్రజలు మండల కేంద్రానికి చేరుకోవాలంటే వ్యయ ప్రయాసల కూర్చోవాల్సిందే. వర్షాకాలంలో వీరు పడే బాధలు వర్ణతీతం సాధారణ రోజుల్లో నాగావళి నదిలో నీటి ప్రవాహం లేనప్పుడు ఎటువంటి భయం లేకుండా రాకపోకలు సాగిస్తుంటారు. కానీ చిన్నపాటి వర్షం పడిన వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతుంటాయి. అత్యవసర, అనారోగ్య సమయాలలో అయితే అతి కష్టం మీద నదిని దాటుతున్న సందర్భాలు కోకోలలు. నేటి(సోమవారం) నుంచి ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. నాగావళి నదికి ఆవల వైపు ఉన్న విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు అతికష్టం మీద చేరుకుంటున్నారు. పరీక్ష రాయడం కంటే నది దాటడమే అసలైన పరీక్షగా మారిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంతెన నిర్మాణం పూర్తయితే కానీ తమ కష్టాలు తీరని చెప్తున్నారు. పూర్ణపడు లాభేసు వంతెన దశాబ్దాల కలగా నిలిచిపోయింది. 2006లో నిర్మాణం ప్రారంభించిన వంతెన ఇప్పటికీ కొలిక్కి రాలేదు. మొండి గోడలతో నే దర్శనమిస్తుంది. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే కొమరాడ మండలంతో పాటు కురుపాం, గుమ్మ లక్ష్మీపురం మండలాల్లో పదుల సంఖ్యలో గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. కానీ గత వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల పూర్తి కాకుండా మొండి గోడలతో దర్శనమిస్తుంది. తెదేపా హయాంలో నిర్మాణానికి 10 కోట్లు మంజూరు చేశారు.

# మద్యం తాగి బస్సు నడిపిన డ్రైవర్‌కు జైలుశిక్ష

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** మద్యం సేవించి బస్సు నడిపిన డ్రైవర్‌కు జైలు శిక్ష విధించినట్లు టూ టౌన్ సిఐ నాగార్జున్‌రెడ్డి సోమవారం తెలిపారు. వివరాలు ఆయన అందించిన సమాచారం మేరకు ఇలా ఉన్నాయి. ఇటీవల తరచూ ట్రావెల్స్ బస్సులు ప్రమాదాలకు గురౌతున్నందువల్ల జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు జాతీయ రహదారులపై ఉన్న పోలీసులకు తనికీ చేయాలని అదేశించినట్లు వివరించారు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి డివైయస్‌పి నరసింహామూర్తి సారథ్యంలో రహదారిపై ప్రత్యేక డ్రైవ్‌గా నిర్వహించి తనిఖీ చేసారు. ఈ నేపధ్యంలో ఆదివారం రాత్రి టూటౌన్ పరిధిలోని తిరుపతి-నాయుడుపేట జాతీయ రహదారిలో బ్రీత్ అనలైజర్ ద్వారా వాహనాలు తనిఖీ చేయగా తిరుపతి నుంచి హైదరాబాదు వెళుతున్న కావేరీ ట్రాన్స్‌పోర్టు బస్సును ఆపి పరిశీలించగా బస్సు డ్రైవర్ ఎం.జానయ్య అధిక మోతాదులో మద్యం సేవించినట్లు నిర్ధారణ అయ్యిందన్నారు.

ప్రయాణీకుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టె విధంగా నిర్లక్ష్యంగా వాహనం నడిపినందుకు సంబంధిత నిందితునిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచినట్లు వివరించారు.

కేసు విచారించిన కోర్టు నిందితుడు జానయ్యకు 12రోజుల పాటు సాదారణ శిక్ష విధిస్తూ తీర్పు చెప్పినట్లు సిఐ వివరించారు.

ఈ మేరకు తనిఖీల్లో నాగార్జున్‌రెడ్డితో పాటు ఎస్ఐ రామాంజనేయులు పాల్గొన్నట్లు వివరించారు.

# సిఐ ఇంట్లో ఎసిబి సోదాలు

## నగదు, బంగారాన్ని తరలించే యత్నం భగ్నం, సిఐ డ్రైవర్ పరార్

### అదుపులోకి తీసుకున్న అధికారులు

**పులివెందుల , ఫిబ్రవరి 23 , ప్రభాత వార్త :** పులివెందుల రూరల్ సీఐ వెంకటరమణ నివాసంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు సోమవారం ఆకస్మిక సోదాలు నిర్వహించారు. సింహాద్రిపురం మండలంలో ఓ వ్యాపారి వద్ద నుంచి డబ్బులు స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు ఎస్సై అనిల్ తో పాటు రూరల్ సీఐ రమణ ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న విషయం తెలిసిందే. ఈ పరిణామం నేపథ్యంలో సీఐపై వచ్చిన ఆరోపణల ఆధారంగా ఆయన నివాసంతో పాటు బంధువుల ఇళ్లలో కూడా ఏసీబీ అధికారులు దాడులు చేపట్టారు.

సీఐ ఇంట్లో సోదాలు జరుగుతాయన్న సమాచారం ముందుగానే అందుకున్న వెంకటరమణ, డ్రైవర్ సహాయంతో ఇంట్లో ఉన్న నగదు, బంగారాన్ని ఇతర ప్రాంతాలకు తరలించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. అయితే ఈ కదలికలను గమనించిన ఏసీబీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవడంతో డ్రైవర్ అక్కడి నుంచి వాహనాన్ని వదిలి పారిపోయినట్లు తెలిసింది. అనంతరం పరారైన డ్రైవర్‌ను అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

సోదాల్లో భారీ మొత్తంలో నగదు, బంగారం బయటపడే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. గత రెండేళ్లుగా అక్రమంగా సంపాదించిన ఆస్తులపై కూడా ఏసీబీ అధికారులు దర్యాప్తు జరుపుతున్నట్లు తెలుస్తోంది. పత్రాలు, బ్యాంకు లావాదేవీలు, ఆస్తుల వివరాలు తదితర అంశాలపై లోతుగా పరిశీలన కొనసాగుతోంది.

ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది. పూర్తి వివరాలు అధికారిక ప్రకటన వెలువడిన తర్వాత వెల్లడయ్యే అవకాశం ఉంది.

# మండలిలో గందరగోళం .. సిసి పుటేజ్ కావాలని ఆందోళన చేసిన వైసిపి

**సచివాలయం,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** శాసనమండలి 8వరోజు సోమవారం ఉదయం 10గంటలకు రాష్ట్ర శాసనసభా మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు అధ్యక్షతన ప్రారంభమైంది. అనంతరం ఎమ్మెల్సీలు మొండితోక అరుణ్‌కుమార్, వై.శివరామిరెడ్డి, సూర్యనారాయణ రాజులు కోరిన హెరిటేజ్ సంస్థకు అనుబంధంగా ఉన్న ఇందాపూర్ డెయిరీ టిటిడికి నెయ్యి సరఫరా చేయడం, తిరుపతి లడ్డూ ప్రసాదం అంశం గురించి చర్చించేందుకు ఇచ్చిన వాయిదా తీర్మానాలు తిరస్కరించబడ్డాయని మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు తెలిపారు. దీంతో వైసీపీ సభ్యులు మండలిలో చర్చకు అనుమతించాలంటూ నినాదాలు చేస్తూ సభలో గందరగోళం చేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో భాగంగా సార్వత్రిక ఆరోగ్యబీమా పై ఆలపాటి రాజేంద్రప్రసాద్, కావలి గ్రీష్మ ప్రసాద్, బి.తిరుమల నాయుడులు అడిగిన ప్రశ్నకు మంత్రి సత్యకుమార్ యాదవ్ సమాధానం చెబుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఆరోగ్యభీమా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు హోమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ప్రాధమిక సమాచారం ప్రకారం రాజమహేంద్రవరం ఆరోగ్య అధికారికి కిమ్స్ వైద్యశాల నుంచి సమాచారం అందిందని, కిమ్స్ వైద్యశాలకు పెద్దసంఖ్యలో రోగులు ఆరోగ్యసమస్యతో వచ్చారని వైద్యశాల వైద్యులు చెప్పారన్నారు. వారిలో ఎక్కువమందికి కడుపునొప్పి, మూత్రం నిలిచిపోవడం, డయాలసిస్ సమస్యలతో బాధపడుతున్నారని గుర్తించారన్నారు. నల్లచెరువు ప్రాంతంలోని చౌడేశ్వరీ నగర్, స్వరూపానగర్‌లకు చెందిన వారిగా గుర్తించారన్నారు. క్లినికల్ టెస్ట్ ద్వారా పాలు సేవించడం కారణం కావచ్చని గుర్తించారన్నారు. కోరుకొండ మండలం వరలక్ష్మీ మిల్క్ డెయిరా నుంచి పాలు సరఫరా జరిగినట్లు గుర్తించడం జరిగింది. ఇప్పటివరకు ఈ దురదృష్టకర సంఘటనలో 4మృతి చెందారని, 8మంది రోగులు వైద్యశాలలో చికిత్స పొందుతూన్నరని, 6గురు ప్రమాదం నుంచి బయటపడ్డారని, ఇరువురు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారని మంత్రి తెలిపారు. వైకాపాకు చెందిన సభ్యులు శుక్రవారం కౌన్సిల్లో వెంకటేశ్వరస్వామి పటాన్ని ప్రదర్శించడం దురదృష్టకరమని టిడిపి సభ్యులు విమర్శించారు. ఆ సమయంలో కొందరు చెప్పులు వేసుకొని చిత్రపటాన్ని కౌన్సిల్లోకి తీసుకొచ్చారని దీనిపై టిడిపి సభ్యుల విమర్శలకు నిరసనగా వైకాపా సభ్యులు సిసి పెటేజ్ పరిశీలించే అవకాశం ఇవ్వాలని చైర్మన్ చాంబర్ వద్ద నిరసన వ్యక్తంచేశారు.

# 35 తేజాస్ విమానాలు గ్రౌండింగ్ మెయింటెనెన్స్ తనిఖీకోసమేనంటున్న ఐఎఎఫ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** తేజస్ యుద్ధ విమానాల ను గ్రౌండ్ చేశారు. ప్రస్తుతం భారతీయ వైమానిక దళంలో సుమారు 35 తేజస్ యుద్ధ విమానాలు ఉన్నాయి. మెయింటెనెన్స్ చెకింగ్ నేపథ్యంలో ఆ యుద్ధ విమానాలను గ్రౌండ్ చేసినట్లు ఐఏఎఫ్ వర్గాలు వెల్లడించాయి. ఫిబ్రవరి 7వ తేదీన ఓ తేజస్ విమానం కూలిన ఘటన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. టేకాఫ్ తీసుకుంటున్న సమయంలో రన్‌వే మీద నుంచి పక్కకు వెళ్లి ఆ విమానం కూలింది. వెస్ట్రన్ ఫ్రంట్‌లో ఈ ఘటన జరిగింది. రన్‌వే సమీపంలో ఉన్న బురద గుంటలో ఆ విమానం పడింది. వాస్తవానికి ఆ ప్రమాదానికి చెందిన పూర్తి నివేదిక లేదు. కానీ తమ దళంలో ఉన్న అన్ని తేజస్ విమాలను చెక్ చేయాలని ఐఏఎఫ్ ఆదేశించింది. విమానాలను గ్రౌండ్ చేసిన తర్వాత వాటిని పూర్తిగా, క్షుణ్ణంగా పరీక్షిస్తారు. వీల్స్‌కు చెందిన ఎలక్ట్రోమ్యాగ్నటిక్ బ్రేకింగ్ సిస్టమ్, ఆన్‌బోర్డ్ సాఫ్ట్‌వేర్ ను తనిఖీ చేస్తారు. ఆ రోజు సింగిల్ సీటు విమానం ప్రమాదానికి గురైంది. దాంట్లో ఉన్న పైలెట్ సురక్షితంగా ఉన్నారు. అయితే ప్రమాదం జరిగిన సమయంలోకేవలం టేకాఫ్ స్పీడ్‌తో జెట్ ఉన్నట్లు గుర్తించారు. ఆ స్పీడ్ కేవలం 170 కిలోమీటర్ల మాత్రమే ఉన్నది. ఈనెల ఏడో తేదీ ఘటన గురించి కానీ, ఫ్లీట్‌లో ఉన్న విమానాల గ్రౌండింగ్ గురించి కానీ ఐఏఎఫ్ ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఆ ప్రమాదం పట్ల కోర్టు విచారణకు ఆదేశించారు. ఇప్పటి వరకు మూడు తేజస్ విమానాలు కూలాయి. 2016లో తొలి తేజస్ కూలింది. 2024 జైసల్మేర్‌లో ఆ ఘటన జరిగింది. 2025 నవంబర్‌లో రెండో ఘటన జరిగింది. దుబాయ్ ఎయిర్‌షోలో విన్యాసం చేస్తూ ఓ విమానం పేలింది. ఆ ప్రమాదంలో వింగ్ కమాండర్ నమాన్ష్ సయల్ ప్రాణాలు కోల్పోయారు. ఫిబ్రవరి 7వ తేదీన జరిగిన ఘటన క్రాష్ కాదు అని హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ తెలిపింది. 40 తేజస్ విమానాలకు ఆర్డర్ చేయగా, ప్రస్తుతం 35 సర్వీసులో ఉన్నాయి. మరో రెండు డెలివరీ చేయాల్సి ఉన్నది. మరో 180 తేజస్ మార్క్ 1ఏ విమానాల డెలివరీ ఇప్పటికే రెండేళ్ల ఆలస్యమైంది.

# భక్తులపట్ల మర్యాదగా వ్యవహారించండి: ఇఓ వికె శీనా నాయక్ ఆదేశం



సమీక్ష చేస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆలయ ఇఓ వికె శీనా నాయక్ ఆదేశించారు.... సోమవారం ఆయన ఆలయ సిబ్బంది, సెక్యూరిటీ, కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ భక్తుల సంతృప్తి ధ్యేయంగా దేవస్థానం నుండి ఎన్నో కోట్లు ఖర్చుచేసి సౌకర్యాలు కల్పిస్తున్నామని, దీంతో దుర్గమ్మవారి దర్శనం ఆనందంగా చేసుకున్న భక్తులు బయటకు రాగానే చెప్పులస్టాండ్, క్లోక్‌రూం, పార్కింగ్ వద్ద, కొబ్బరికాయలు కొట్టేచోట ఎటువంటి ఇబ్బంది కలిగినా వెంటనే దేవస్థానానికి చెడ్డపేరు వస్తుందన్నారు. ఎవరైనా భక్తులపట్ల అమర్యాదగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కాంట్రాక్టర్లకయితే వెంటనే కాంట్రాక్టు రద్దు చేసి, డిపాజిట్‌ను పెనాల్టిగా జమచేస్తామని హెచ్చరించారు.

-వైభవం శ్రీ సుబ్రహ్మణ్య కళ్యాణం: దుర్గమ్మవారి ఆలయంలో పాల్గుణమాసం శుద్ధ షష్ఠి సందర్భంగా సోమవారం వైభవోపేతంగా శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామివార్ల కళ్యాణం నిర్వహించారు. చైర్మన్ బొర్రా రాధాకృష్ణ పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోగ నిర్ధారణలో రేడియోగ్రాఫర్ల పాత్ర కీలకం

### మంత్రి దామోదర రాజనర్సింహా

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** రోగ నిర్ధారణలో రేడియోగ్రాఫర్స్ పాత్ర ఎంతో కీలకమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అన్నారు. రేడియోగ్రాఫర్స్‌ల క్యాలండర్‌ను మంత్రి సోమవారం ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఇండియన్ సొసైటీ ఆఫ్ రేడియోగ్రాఫర్స్ అండ్ టెక్నాలజిస్ట్ తెలంగాణ స్టేట్ చాప్టర్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 క్యాలెండర్, నేషనల్ కాన్ఫరెన్స్ కోసం రూపొందించిన పోస్టర్‌లను మంత్రి ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ....రోగ నిర్దారణలో రేడియోగ్రాఫర్స్ పాత్ర ఎంతో కీలకమన్నారు.

# పనితీరు ఆధారంగా ఉద్యోగులకు వెయిటేజ్: సిఎం చంద్రబాబు



**విజయవాడ ఫిబ్రవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు మెరుగైన సేవలు అందించడం.. ప్రభుత్వ సేవలను సులభతరం చేయడమే లక్ష్యంగా ఉద్యోగులు, అధికారులంతా పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివిధ శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఉద్యోగుల పనితీరును మదింపు చేస్తున్న క్రమంలో పనితీరు సరిగా లేని వారిని మోటివేట్ చేయడంతోపాటు... బాగా పని చేస్తున్న వారిని గుర్తించి.. వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు సూచించారు. క్షేత్ర స్థాయిలో చక్కగా పని చేస్తూ... ప్రజల మెప్పు పొందిన ఉద్యోగులను గుర్తించి ప్రోత్సహిస్తే బాగుంటుందంటూ సీఎం చేసిన సీఎం సూచనపై పలువురు అధికారులు బాగుంటుందని అభిప్రాయపడ్డారు. బాగా పని చేసే ఉద్యోగులకు ఈ తరహా అభినందించడం ఇదే తొలిసారి అవుతుందని చెప్పారు. ఈ రకమైన విధానం వల్ల ఉద్యోగుల్లో పోటీతత్వం పెరుగుతుందని ఉన్నతాధికారులు అభిప్రాయపడ్డారు. బాగా పని చేస్తున్న ఉద్యోగులను గుర్తించడంతో పాటు వారికి అభినందన లేఖలు పంపాలని సీఎం ఆదేశించారు. ఓ వైపు పని తీరు మదింపు చేస్తూనే.. మరోవైపు ప్రతి నెల బాగా పని చేస్తున్న ఉద్యోగులకు అభినందన లేఖ పంపాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయా శాఖల ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని సీఎం చెప్పారు. బాగా పని చేస్తున్న ఉద్యోగులకు అప్రిసియేషన్ లెటర్లు ఇవ్వడమే కాకుండా... వారి వ్యక్తిగత రికార్డుల్లో కూడా వీటిని నమోదు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. బాగా పని చేస్తున్న వారిని ప్రోత్సహిస్తూనే... పనితీరు సరిగా లేని వారిని మోటివేట్ చేసేలా చర్యలు తీసుకునే అంశంపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఇక పనితీరు ఆధారంగా ఉద్యోగులకు వెయిటేజ్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వివిధ శాఖలపై సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."పీహెచ్సీల నుంచి మొదలుకుని అన్ని స్థాయిల్లోని ఆస్పత్రుల్లో పారిశుధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఎవరైనా పారిశుధ్యాన్ని సరిగా నిర్వహించకుంటే.. సదురు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలను బాధ్యులుగా చేయాలి. పారిశుద్ధం విషయంలో ఎన్నిసార్లు చెప్పినా పద్దతి మార్చుకోని ఆస్పత్రుల జాబితాను సిద్దం చేయండి. ఆస్పత్రుల్లో పారిశుద్ధం, మెడికల్ ఎక్విప్మెంట్ అందుబాటులో ఉందా...? లేదా..? అనే అంశంపై ఆయా ఆస్పత్రులకు చెందిన అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్లను బాధ్యులుగా చేయాలి. ఇక ప్రతి ఆస్పత్రిలో డాక్టర్ల కొరత రాకుండా చూసుకోవాలి. ఎక్కడైనా వైద్యుల కొరత ఉంటే.. డాక్టర్లను నియమించుకునేలా చర్యలు తీసుకోండి. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు ఆయా జిల్లాల్లోని కలెక్టర్లతో సంప్రదింపులు జరపాలి. గతంతో పోల్చుకుంటే దేవాలయాల్లో సిబ్బంది పనితీరు కొంత మెరుగైనా.. మరింత ఇంప్రూవ్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. భక్తులకు సౌకర్యాలు అందించడంతోపాటు... ఆధ్యాత్మిక వాతావరణం ఉండేలా చూసుకోవాల్సిన అంశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయొద్దు" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "ప్రజలకు సౌకర్యాలు కల్పించడంతోపాటు జీరో కరెప్షన్ ఉండేలా చూడాలి. ఏసీబీని యాక్టివేట్ చేసే పరిస్థితి రాకూడదు. సరిగా పని చేయని తహసీల్దార్లను పక్కన పెట్టే పరిస్థితి తెచ్చుకోవద్దు. బాగా పని చేసే డిప్యూటీ తహసిల్దార్లను గుర్తిస్తున్నాం. రెవెన్యూ శాఖకు ఫ్రెష్ లుక్ తీసుకురావాల్సిన అవసరం కన్పిస్తోంది. రెవెన్యూ శాఖకు ఉన్న చెడ్డపేరు పోవాలి. గతంతో పోల్చుకుంటే మార్పు



# సిఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ప్రభుత్వవిప్ డా: కంచర్ల శ్రీకాంత్

### - ఇంటింటికీ వెళ్లి సమస్యలు పరిష్కరించాలి - అర్హులకు ప్రభుత్వ పథకాలు అందాలి!

**కుప్పం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు కుప ్పంలో ఇప్పటికే పదిరెట్ల అభివృద్ధి పనులు చేపట్టారని వాటిని ప్రజల్లో తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం తెదేపా నేతలు, కుటు ంబ సాధికార సభ్యులు (కెఎస్ఎస్)లతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజలు ఓటు వేస్తారో లేదో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసు_న్న ప్రతి పథకాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ది కలుగుతోందా లేదా ఎందుకు అందడం లేదనే విషయాలు క్షుణ్ణంగా పరిశీలించి అర్హులకు పథకాలు అందేలా చూడాలన్నారు. 2024ఎన్నికల్లో 72వేలు, 2029ఎన్నికల్లో52వేలు సిఎం చంద్రబాబుకు వ్యతిరేకంగా పడ్డాయని వాటిని సానుకూలంగా మలచుకునే రీతిలో పనిచేయాలని సూచించారు.

కుప్పం ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా సిఎం చంద్రబాబునాయుడు 7వేల కోట్లకు పైగా పెట్టుబడులతో ఇప్పటికే 21 పరిశ్రమలు తెచ్చారని దీంతో కలిగే ప్రయోజనాలు ప్రజలు, యువతకు వివరించాలన్నారు. కుప్పంలో గేమ్‌ఛే ంజర్ అయిన కృష్ణాజలాలు రావడంతో రైతులకు కలిగే లాభాలు వివరించి వారి అభిప్రాయం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెదేపా నేతలు, కెఎస్ఎస్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా అమ్మను నాన్నే చంపారు: మాధవి దేవి మృతిపై పిల్లల ఆరోపణ



**బొబ్బిలి (విజయనగరం జిల్లా) ఫిబ్రవరి 23, ప్రభాతవార్త** పట్టణంలోని కుమ్మరి వీధిలో శనివారం రాత్రి జరిగిన మాధవి దేవి అనే మహిళ మృతి సంఘ టనపై ఆమె కుమారుడు, కుమార్తె సంచలన ఆరోపణ చేశారు. తమ తల్లి మాధవి దేవి ఉరి వేసు కుని ఆత్మహత్య చేసుకున్నంత పిరికిపంద కాద ని, తమ తండ్రి నరేష్ తమ తల్లిని చంపేసి ఉంటారని వారు ఆరోపించారు. మాధవి పిల్లలు, వారి కన్నా వారి కుటుంబ సభ్యులు సోమవారం విలేకరులతో మాట్లాడారు. శనివారం రాత్రి 10 గంటల వరకు మాధవి లత భర్త పిల్లలతో కలిసి ఆనందంగా ఉందని, పిల్లలు అమ్మమ్మ ఇంటికి వెళ్లిపోయిన తర్వాత మాధవిదేవి మృతి చెందడం వెనుక భర్త నరేష్ హస్తం ఉందని వారు ఆరోపించారు. మాధవి దేవి నిజంగా ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడితే, ఆ సమయంలో భర్త నరేష్ ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు. గత కొంతకాలంగా తమ తల్లి మాధవి దేవిని తండ్రి నరేష్ అనుమానిస్తూ ఎన్నో వేధింపులకు గురి చేశారని మృతురాలు తల్లి ఆరోపించింది. తమ తల్లి మాధవి దేవి మృతి సంఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేసి నిందితులను గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# 326 రోజుల నిరంతర ఆపరేషన్ త్రాషి వన్‌తో ఏడుగురు ఉగ్రముష్కరుల హాతం



**శ్రీనగర్, ఫిబ్రవరి 23:** భారత భద్రతా దళాలు దాదాపు 326 రోజుల పాటు అలుపెరగకుండా సాగించిన ఆపరేషన్ త్రాషి1 విజయవంతంగా ముగిసింది. ఈ సుదీర్ఘ ఆపరేషన్‌లో పాకిస్థాన్ ప్రేరేపిత జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు చెందిన ఏడుగురు కరడుగట్టిన టెర్రరిస్టులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. ఈ విజయంతో జమ్మూ ప్రాంతంలో ఉగ్రవాదాన్ని పునరుద్ధరించాలన్న కుట్రకు గట్టి దెబ్బ తగిలినట్లయింది. కిష్త్వాడ్ జిల్లాలోని ఛత్రూ అటవీ ప్రాంతంలోని అత్యంత కఠినమైన పర్వతాలు, దట్టమైన అడవులు ఉగ్రవాదులకు స్వర్గధామంగా మారాయి. సరైన రహదారి సౌకర్యం కూడా లేని ఈ ప్రాంతంలో దాక్కున్న ఉగ్రవాదులను ఏరివేసేందుకు భారత సైన్యం, జమ్మూ కశ్మీర్ పోలీస్, సీఆర్‌పీఎఫ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. భారీ వర్షాలు, గడ్డకట్టే చలి, మంచు వంటి తీవ్రమైన వాతావరణ పరిస్థితులను సైతం లెక్కచేయకుండా, భద్రతా సిబ్బంది దాదాపు ఏడాది పాటు ఇదే ప్రాంతంలో మోహరించి పోరాటం సాగించారు. ఈ ఆపరేషన్ ప్రధాన లక్ష్యం జైషే మహమ్మద్ కమాండర్ సైఫుల్లా సహా ఏడుగురు ఉగ్రవాదుల ఏరివేత. దాదాపు ఐదేళ్ల క్రితం కశ్మీర్‌లోకి చొరబడిన సైఫుల్లా, ఈ ప్రాంతంలో ఉగ్రవాదాన్ని మళ్లీ పునరుద్ధరించాలని ప్రయత్నిస్తున్నాడు. ఒకప్పుడు హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాది బుర్హాన్ వనీ తరహాలో, ఇతడు కూడా యువతను ఆకర్షించేందుకు పోస్టర్ బాయ్‌గా మారే ప్రయత్నం చేశాడు. ఈ మొత్తం ఆపరేషన్ పలు దశల్లో జరిగింది. 2025 ఏప్రిల్‌మే నెలల్లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. అనంతరం, ఈ ఏడాది జనవరి 14న ఆపరేషన్ త్రాషి1 పేరుతో తుది దశ ఆపరేషన్‌ను ప్రారంభించారు. ఈ క్రమంలో జనవరి 18న జరిగిన ఎన్‌కౌంటర్‌లో స్పెషల్ ఫోర్సెస్‌కు చెందిన హవల్దార్ గజేంద్ర సింగ్ వీరమరణం పొందారు. ఫిబ్రవరి 4న మరో ఉగ్రవాది ఆదిల్‌ను హతమార్చారు.

చివరగా, ఫిబ్రవరి 22న ఛత్రూ సమీపంలోని పస్సెర్‌కుట్ ప్రాంతంలో ఓ మట్టి గుహలో దాక్కున్న సైఫుల్లా సహా చివరి ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు చుట్టుముట్టి మట్టుబెట్టాయి. ఈ విజయం వెనుక భద్రతా దళాల మధ్య అద్భుతమైన సమన్వయం ఉంది. సైన్యంలోని వైట్ నైట్ కార్ప్స్, జమ్మూ కశ్మీర్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్, సీఆర్‌పీఎఫ్ దళాలు కలిసికట్టుగా పనిచేశాయి. స్థానిక ప్రజల నుంచి అందిన సమాచారం, కచ్చితమైన మిలిటరీ ఇంటెలిజెన్స్ ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించాయి. అత్యాధునిక ఎఫ్‌పీవీ డ్రోన్లు, యూఏవీలు, శాటిలైట్ ఇమేజరీ వంటి టెక్నాలజీని ఉపయోగించి ఉగ్రవాదుల కదలికలను పసిగట్టారు.

# ఎస్టీ వర్గీకరణ సాధించేవరకు పోరాటం: కెసి పెంచలయ్య



వర్గీకరణకై నిరసన చేస్తున్న దృశ్యం

**విజయవాడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఎస్టీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ 28 వ తేదివరకు కొనసాగనున్న దీక్షలు,...వెల్లడి,... యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ మరియు ఎస్టీ వర్గీకరణ చేసేవరకు పోరాటం చేస్తామని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య అన్నారు. విజయవాడలోని ధర్నాచౌక్ లో సోమవారం ప్రారంభమైన రిలేనిరాహార దీక్షలో ఆయన యానాది మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 10 లక్షల మంది యానాదులకు ఎస్టీ వర్గీకరణ కూడా చేసి ఉద్యోగ మరియు రిజర్వేషన్ పరంగా న్యాయం చేయాలన్నారు. కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల బ్రహ్మయ్య, గుంటూరు జిల్లా చైర్మన్ పొట్లూరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు 8 వారాల్లో ఇళ్ల స్థలాలు, పెన్షన్ ఇవ్వండి: హైకోర్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ఉద్యమకారులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా ఎనిమిది వారాల్లో ఇళ్ళస్థలాలు పెన్షన్ ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి విజయసేన్ రెడ్డి తీర్పు చెప్పారు. తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన ఉద్యమ జేఏసీ నాయకులు పిటిషనర్ల తరపున ఉద్యమకారుల తరుపున హైకోర్టు న్యాయవాది జి.కరుణాకర్ రెడ్డి వాదనలు వినిపించారు.

ఇరువురి వాదనలు విన్న అనంతరం అభయహస్తం స్కీం కింద అప్లై చేసుకున్న ఉద్యమ కారులకు ఎనిమిది వారాలలో ఇండ్ల స్థలాలు, పెన్షన్లు ఇవ్వాలంటూ ప్రిన్సిపాల్ సెక్రెటరీ, ఫ్రీడమ్ ఫైటర్ శాఖకు హైకోర్టు న్యాయమూర్తి విజయసేన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# మోడల్ సోలార్ విలేజ్‌గా ఆత్మకూరు

### కేంద్ర, రాష్ట్ర నిధులతో పైలట్ ప్రాజెక్టు

### 1,117 గృహాలు, 469 వ్యవసాయ కనెక్షన్లకు సోలార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మోడల్ సోలార్ విలేజ్‌గా రాష్ట్రంలోని హన్మకొండ జిల్లాలో ఆత్మకూర్ గ్రామం నిలిచింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఈ గ్రామాన్ని సోలార్ విలేజ్‌గా పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసింది. దేశంలో గ్రీన్ విద్యుత్‌ను ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని అమలు చేస్తోంది. మొత్తం రూ.75 వేల కోట్ల పెట్టుబడితో ఒక కోటి ఇళ్లకు రూఫ్ టాప్ సోలార్ ప్యానల్స్ అమర్చి నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా మోడల్ సోలార్ విలేజ్ ప్రోగ్రాం కేంద్ర రాష్ట్ర నిధులతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిధులను కూడా ఇచ్చి ప్రారంభించింది. ఆత్మకూరు గ్రామం మోడల్ సోలార్ విలేజ్ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైంది.

ఈ క్రమంలో మోడల్ సోలార్ విలేజ్ ప్రోగ్రాం కింద ఎంపికైన హనుమకొండ జిల్లా ఆత్మకూరులో సౌర విద్యుత్ ఉత్పాదక యూనిట్ తాజాగా ప్రారంభమైంది. ఈ గ్రామంలో ప్రతి ఇంటిపై రెండు కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ యూనిట్ ఏర్పాటు చేస్తు న్నారు. మోడల్ సోలార్ విలేజ్ కింద ఆత్మకూరు గ్రామంలో 1171 గృహ జ్యోతి సర్వీసులకు ప్రతి ఇంటిపై రెండు కిలోవాట్ల సామర్థం గల సోలార్ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. గ్రామంలోని 468 వ్యవసాయ పంప్ సెట్లకు సోలార్ యూనిట్లు గృహ అవసరాలకు సరిపడే విద్యుత్ వినియోగించిన తర్వాత మిగిలిన విద్యుత్‌ను నెట్ మీటర్ ద్వారా గ్రిడ్‌కు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. తద్వారా వినియోగదారులకు అదనపు ఆదాయం కల్పించే విధంగా ప్రణాళిక రూపొందించామని వివరించారు. అదేవిధంగా గ్రామంలోని 468 వ్యవసాయ పంప్ సెట్లకు 7.5 కిలోవాట్ల సామర్థం గల సోలార్ యూనిట్లు అమర్చనున్నట్లు పేర్కొన్నారు. ఈ సోలార్ యూనిట్ల ఏర్పాటుకు అయ్యే వ్యయం సుమారు 48.35 కోట్ల రూపాయలు కాగా, కేంద్ర రాయితీ మినహా మొత్తం వ్యయాన్ని తెలంగాణ ప్రభుత్వం భరించనుంది. ఇళ్ల, వ్యవసాయ పంపుసెట్లకు ఈ సదుపాయాలు ఉచితంగా తెలంగాణ పునరు త్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ ద్వారా అందించబడతాయని అధికారులు తెలిపారు.

# జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఆయుర్వేద విలేజ్ ప్రారంభం

**హైదరాబాద్ (సైదాబాద్), ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** సికా ప్రాంగణంలో జైళ్లశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయుర్వేద విలేజ్‌ను జైళ్లశాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్ర సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజి సౌమ్య మిశ్ర మాట్లాడుతూ ప్రజారోగ్య సేవలను ఖైదీల పునరావాసంతో అనుసంధానించే మోడల్ ప్రాజెక్టుగా ఆయుర్వేద విలేజ్ నిలుస్తుందన్నారు. సాధారణ ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన సంప్రదాయ ఆయుర్వేద చికిత్సలు అందుబాటులో ఉంటాయన్నారు. ఖైదీలకు ఆయుర్వేద చికిత్సలు, వెల్నెస్ సేవలపై పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, జైలు నుండి విడుదలైన అనంతరం వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని అన్నారు. అనుభవజ్ఞులైన ఆయుర్వేద వైద్యులు, అర్హులైన థెరపిస్టులు, శిక్షణ పొందిన సిబ్బందితో ఆయుర్వేద విలేజ్‌లో సేవలు అందించబడుతాయని అన్నారు. కాగా దాదాపు ఆరు సంవత్సరాల క్రితం మూసివేసిన జైళ్ల శాఖ ఆయుర్వేద విలేజ్‌ను సోమవారం తిరిగి పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జైళ్లశాఖ ఐజి ఎన్.మురళి బాబు, డిఐ జిలు డాక్టర్ డి.శ్రీనివాస్, ఎం.సంపత్, సూపరిం టెండెంట్ ఎన్.శివకుమార్ గౌడ్, సికా ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ వై.బి. రమేష్, డాక్టర్ ఎం.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న జాతరలో పసికందు మృతిపై విచారణకు ఆదేశించిన బిసి కమిషన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** జాతరలో చోటు చేసుకున్న రెండు నెలల పసికందు మృతి, బీసీ వర్గాలకు ఆలయ ప్రవేశం నిరాకరించారన్న ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ స్పందించింది. పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా సుమోటోగా స్వీకరించిన కమిషన్ ఈ అమానవీయ ఘటనపై తక్షణమే పూర్తిస్థాయి విచారణ జరిపి, మూడు రోజుల్లోగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించింది. ఈ మేరకు సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌తో పాటు, దేవాదాయ శాఖ కమిషనర్‌కు బిసి కమిషన్ నోటీసులు జారీ చేసింది. కాగా ఈ నెల 19న రాష్ట్రంలోని నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర జరిగింది. ఈ జాతరకు వచ్చిన నిరుపేద రజక కుటుంబానికి చెందిన చిల్కేశ్వరం గణేశ్, మోనిక దంపతులను కులం ఆధారంగా అగ్రకులాలకు చెందిన కొందరు జాతర నిర్వాహకులు ఆలయ ప్రవేశానికి నిరాకరించారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలోనే నిర్వాహకులకు, భక్తులకు మధ్య జరిగిన తోపులాటలో గణేష్ తన భార్యను పక్కకు తీసుకెళ్తుండగా, వారి చేతిలోని రెండు నెలల పసికందు కింద పడిపోయింది.

# మహిళల సమగ్రాభివృద్ధికి స్వీయరక్షణ, శిక్షణ తప్పనిసరి

## భద్రత, సాధికారతపై కీలక నిర్ణయాలు

## ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క



**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మహిళల సమగ్ర సంక్షేమం కోసం వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించేలా ప్రత్యేక కార్యాచంణ రూపొందించాలని అధికారులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశించారు. మహిళల సాధికారతే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, మహిళలకు భద్రత, సమాన అవకాశాలు, ఆరోగ్యం, గౌరవప్రద జీవనం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. అభివృద్ధి, సమాన అవకా శాలు, రక్షణ బలో పేతానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారుల అభిప్రాయాలు తెలుసుకుని, అంశాల వారీగా సబ్ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మహిళల అభివృద్ధి, సాధికారత, సమాన అవకా శాలు, భద్రత అంశాలపై పలు కీలక శాఖల అధికారుతో సోమవారం మంత్రి సీతక్క ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. లింగ వివక్షను నిర్మూ లించి మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలోనే లింగ సమానత్వ భావనను బలపరిచే విధంగా పాఠ్యాంశాల్లో మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగరంగంలో మహిళలకు సమాన హక్కులు, ప్రైవేటురంగంలోనూ మహిళలకు మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ అమలు వంటి అంశాలపై విధాన పరమైన మార్పులు అవసరమని అభిప్రాయపడ్డారు. మహిళాశిశు సంక్షేమ, పోలీసుశాఖల సమన్వ యంతో మహిళా భద్రతా విషయంలో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే స్వీయరక్షణ శిక్షణను తప్పనిసరి చేయడం ద్వారా బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాల్సిన అవసరాన్ని మంత్రి ప్రస్తావించారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు గ్రామ స్థాయిలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి బ్రెస్ట్ కేన్సర్, సర్వికల్ కేన్సర్ వంటి వ్యాధుల స్క్రీనింగ్ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. టినేజి బాలికల మానసిక ఆరోగ్యం, సోషల్ మీడియా మంచి చెడులపై అవగాహన కల్పించేందుకు కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. పిల్లలపై లైంగిక నేరాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని, మానవ అక్రమ రవాణా నియంత్రణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో వెలువడిన సూచనల అమలుకు అంశాల వారీగా సబ్‌కమిటీలు ఏర్పాటు చేసి, తక్షణమే కార్యాచరణ బృందాలను నియమించాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రతి శాఖ సమన్వయంతో సమగ్ర చర్యలు చేపట్టాలని, నిర్ణయాల అమలుపై నిరంతర సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మహిళా భద్రత అంశంపై విస్తృత చర్చ జరిగింది. సైబర్ నేరాలు, సోషల్ మీడియా మోసాలు, డేటింగ్ యాప్‌లు, మ్యాట్రిమోనియల్ సైట్ల ద్వారా జరుగుతున్న మోసాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక షీ సైబర్ ల్యాబ్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించనున్నారు. పోక్సో కేసులు, మానవ అక్రమ రవాణా బాధితుల కేసుల విచారణను వేగవంతం చేసేందుకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలనే అభిప్రాయం వ్యక్తమైంది. ఈ సమావేశంలో వచ్చిన ప్రతి సూచనను కార్యాచరణ ప్రణాళికగా మార్చి వేగవంతంగా అమలు చేసామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. డీజీ చారు సిన్హా, పీసీసీఎఫ్ డా. సి. సువర్ణ, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్ దివ్యా దేవరాజన్, సంగీతా సత్యనారాయణ, విద్యాశాఖ స్పెషల్ సెక్రటరీ వెంకటేశ్ దోత్రే, మున్సిపల్‌శాఖ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్‌న్యూస్ క్లిప్పులతో దుష్ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి

### డిజిపికి ట్యాగ్ చేసిన మాజీమంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 23:** బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్ర చారంపై తీవ్రంగా స్పందించారు. 'పోలీసుల అంతు చూసేదాకా వదలబోము' అంటూ తన పేరిట ఓ ఫేక్ వీడియో క్లిప్ సర్క్యులేట్ అవుతుండటంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో నిందితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ అండదండలు ఉన్నాయా? అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీని ట్యాగ్ చేస్తూ హరీశ్ రావు సోమవారం ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. 'తెలంగాణ డీజీపీ గారూ, పోలీసులను, ప్రజలను రెచ్చగొట్టి, తప్పుదోవ పట్టించేందుకు ఉద్దేశపూర్వకంగా కొన్ని ఫేక్ న్యూస్ క్లిప్పులను ప్రచారంలోకి వదులుతున్నారు. ఇది నేరుగా సంస్థాగత విశ్వసనీయతపై చేస్తున్న దాడి. ఈ విషయంలో తెలంగాణ పోలీసులు తక్షణమే చర్యలు తీసుకుంటారా? లేదంటే ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ఇలాగే అడ్డుఅదుపు లేకుండా వదిలేస్తారా? అని ప్రశ్నించారు. 'ఈ దుష్ప్రచారం చేస్తున్న వారికి రాజకీయ అండదండలు ఉన్నందువల్లే మీరు ఇలా ఎంపిక చేసుకుని మరీ మౌనంగా ఉంటున్నారా? పోలీసు శాఖ గురించి ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం' అంటూ హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

## బిసిలకు సబ్‌ప్లాన్ ఏర్పాటుచేసి నిధులు కేటాయించాలి

### మంత్రి పొన్నంను కలిసిన బిసి సంఘాల నేతలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చినా వాగ్దాలను అమలు చేయడంతోపాటు రాబోయే బడ్జెట్ లో బిసి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సామాజిక తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు ప్రొ. మురళి మనోహర్, తెలంగాణ బ్యాక్ వర్డ్ క్లాస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ దేవళ్ల సమ్మయ్య, టిపిసిసి ఒబిసి కన్వీనర్ డా. కేతూరి వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం గాంధీభవన్‌లోవెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి బిసి సబ్ ప్లాన్ లో అధిక నిధులు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ కాంట్రాక్టులలో బిసిలకు రిజర్వేషన్ లు కల్పించాలని సూచించారు బిసి కులవృత్తుల ఉపాధి కోసం బిసి సబ్‌ప్లాన్‌ను బడ్జెట్‌లో ప్రవేశపెట్టాలని వారు కోరారు. బిసిలకు అత్యధిక నిధులు కేటాయించాలని విన్నవించారు

## సిఎం రేవంత్‌రెడ్డిపై చౌకబారు విమర్శలు తగదు: చరణ్‌కౌశిక్‌యాదవ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చౌకబారు విమర్శలు చేయడం కెటిఆర్‌కు తగదనీ, ఇకనైనా మానుకుంటే మీ రాజకీయ భవిష్యత్తుకు మంచిదనీ పిసిసి అధికార ప్రతినిధి డా. చరణ్ కౌశిక్ యాదవ్ ఒక ప్రకటనలో హితవు చెప్పారు. తెలంగాణ నుంచి రూ.1000 కోట్లు కేరళ తీసుకెళ్తున్నాడంటూ మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపణలు అసత్యాలని ప్రకటించారు.

అందరూ మీలాగే అవినీతికి పాల్పడి కోట్లు వెనకేసుకుంటార నుకుంటే ఎలా కేటీఆర్? అని యాదవ్ ప్రశ్నించారు. దేశంలోనే ధనికమైన ప్రాంతీయ పార్టీగా బిఆర్ఎస్ ఎలా ఎదిగిందో అందరికీ తెలుసు. ప్రాజెక్టుల పేరుతో వేల కోట్లు వెనకేసుకుంది ఎవరో కూడా తెలంగాణ ప్రజలకు తెలుసు అంటూ కెటిఆర్ కుటుంబం అవినీతిని కౌశిక్ ఎండగట్టారు.

## విద్యుదాఘాతంతో ఇద్దరు రైతులు మృతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్ తగిలి రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన ఇరువురు రైతులు ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రంలోని మహ బూబాబాద్, హనుమకొండ జిల్లాల్లో ఈ విద్యుత్ షాక్ సంఘటనలు చోటు చేసుకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం రాష్ట్రంలోని మహ బూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కొటియాతండాకు చెందిన రైతు తేజావత్ హేమ (65) ఆదివారం ఉదయం పొలానికి వెళ్లాడు. నీళ్లు పెట్టేందుకు మోటర్ స్విచ్ ఆన్ చేస్తున్న క్రమంలో షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన మరో రైతు సోమన్న మృతుడిని కాపాడబోయి తానుకూడా కరెంట్‌షాక్‌కు గురికాగా, స్థానికులు అతడిని మహబూబాద్ ఏరియా దవాఖానకు తీసుకెళ్లారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. మరోపక్క హనుమకొండ జిల్లా దామెర మండలం సింగరాజుపల్లిలో కరెంట్ షాక్‌తో ఇంకో రైతు మరణించాడు. ఒడ్డేపల్లి సదయ్య తన వరి పొలానికి నీరు పెట్టాలని ఇదే గ్రామానికి చెందిన రైతు ఒడ్డేపల్లి మొగిళి (62)కి చెప్పాడు. దీంతో మొగిళి పొలానికి వెళ్లాడు. నీరు పారిస్తూ, ఒడ్డుపై ఉన్న గడ్డి కోస్తుండగా పక్కనే ఉన్న కరెంటు మోటారు సర్వీస్ వైరు తగిలి అతను ప్రాణాలు కోల్పోయాడు.



యంత్రాలను ప్రారంభిస్తున్న నందమూరి బాలకృష్ణ, చిత్రంలో ఆస్పత్రి వైద్యులు, ఇతర ప్రతినిధులు

## బసవతారకం ఆస్పత్రిలో నూతన సౌకర్యాలు

### ప్రారంభించిన చైర్మన్ నందమూరి బాలకృష్ణ

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆసుపత్రి, రీసర్చ్ ఇనిస్టిట్యూట్‌లోని ఆరోగ్య శ్రీ విభాగంలో అధునీకరించిన రోగుల గదులను, అధునాతన గ్యాస్ట్రో, కోలోనో విడియో స్కోప్ సౌకర్యాలను ఆస్పత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ ప్రారంభించారు. కియా సోషల్ కంట్రిబ్యూషన్ ప్రణాళిక కింద, నందమూరి బసవతారక రామారావు క్యాన్సర్ మెమోరియల్ ఫౌండేషన్‌లు రోగుల గదుల నవీకరణకు ఆర్థిక సహకారాన్ని అందించాయి. మొత్తం 24 రోగుల గదులను బాలకృష్ణ ప్రారంభించారు. అలాగే ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్(ఐఓసీఎల్) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరక్టర్(వాణిజ్య) పియూష్ మిట్టల్, ఐఓసీఎల్ డీజీఎం కైలాష్ కాంత్‌ల ఆధ్వర్యంలో ఎండోస్కోపి పరికరాలను లాంఛనంగా ఆసుపత్రి ఆడిటోరియంలో బాలకృష్ణ ప్రారంభించారు. ఈ కొత్త పరికరాలతో రోగనిర్ధారణ సామర్థ్యాలను గణనీయంగా మెరుగుపరుస్తాయని, జీర్ణాశయాంతర పరిస్థితులను ముందస్తుగా గుర్తించి మెరుగైన నిర్వహణ సాధ్యమవుతుందన్నారు. ఇందుకోసం ఆర్థిక సాయం అందించిన ఐఓసీఎల్‌ను బాలకృష్ణ అభినందించారు. కార్యక్రమంలో కియా సీనియర్ జనరల్ మేనేజర్ డాక్టర్ టి. సోమశేఖర్‌రెడ్డి, ఆసుపత్రి సీఈఓ డాక్టర్ కృష్ణయ్య, మెడికల్ డైరక్టర్ డాక్టర్ టీఎస్ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఫణి కోటేశ్వర్‌రావు, డాక్టర్ కల్పనా రఘునాథ్, ఐఓసీఎల్, కియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి పథకాల్లో జిల్లాలు మిస్

### దరఖాస్తు కోసం పోర్టల్‌లో కనిపించని పేర్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మైనార్టీల ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలు లబ్దిదార్లకు అందడం లేదు. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రకటించిన ఎలక్ట్రిక్ స్కూటర్, తురకకాశీ పథకాల ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియలో 8 జిల్లాలు మిస్ అయ్యాయి. అధికారిక టీజీవోబీఎంఎంఎస్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకునే సందర్భంలో రాష్ట్రంలోని నాగర్ కర్నూల్, నారాయణపేట, భూపాలపల్లి, ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, ములుగు జిల్లాల పేర్లు జాబితాలో కనిపించడం లేదు. దీనివల్ల ఆయా జిల్లాలకు చెందిన ముస్లిం, బౌద్ధ, సిక్కు, జైన, పార్శీ మైనార్టీ అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించలేకపోతున్నారు. మార్చి 1తో ఈ పథకాల దరఖాస్తుకు గడువు ముగుస్తుండటం, దానికి కేవలం ఆరు రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో వందలాది మంది అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. సాంకేతిక లోపం సాకుగా చూపుతూ జిల్లా అధికారులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొంటూ వారి తీరుపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించి తమకు అవకాశం కల్పించాలని ఆయా జిల్లాల అభ్యర్థులు కోరుతున్నారు.

## జీవవైవిధ్య పరిరక్షణ - యువత సాధికారతే లక్ష్యం

### అంతర్జాతీయ యువ జీవవైవిధ్య సదస్సు ముగింపు వేడుకల్లో మంత్రి కొండా సురేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 23:** రాష్ట్రంలో జీవ వైవిధ్య పరిరక్షణతోపాటు యువత సాధికారతను లక్ష ్యంగా పెట్టుకుని కన్హా శాంతి వనం లో నిర్వహించిన అంతర్జాతీయ యువ జీవవైవిధ్య సదస్సు-2026 ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. మూడు రోజుల పాటు రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి యువత, పర్యా వరణ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విధాన రూపకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ముగింపు కార్యక్రమానికి అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవ వైవిధ్య పరిరక్షణ, పర్యావరణ సమ తుల్యత, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో యువత పాత్ర అత్యంత కీలక మని పేర్కొన్నారు. సదస్సులో జీవ వైవిధ్య సంరక్షణ, పర్యావరణ అనుకూల జీవనశైలి (పర్యావరణం కోసం జీవనశైలి (లైఫ్)), యువత నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై సాంకేతిక సదస్సులు, చర్చలు నిర్వహించారని, యువతలో పర్యావరణ అవగాహన పెంపొందించడంతో పాటు ప్రకృతి పరిరక్షణకు సంబంధించిన ఆవిష్కరణలు, పరిశోధనలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. జీవ వైవిధ్య సంరక్షణ రంగంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అంతర్జాతీయ వేదికపై ప్రతి ష్ఠాత్మకంగా నిలుస్తు న్నా యని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత, డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం కేంద్రం సహ స్థాపకులు, సీఈఓ సృజన్ పాల్ సింగ్, అలాగే తెలంగాణ రాష్ట్ర జీవ వైవిధ్య మండలి సభ్య కార్యదర్శి కాళీచరణ్ పాల్గొన్నారు.

### ఆధ్యాత్మిక వికాసం, సమాజ సేవలో ఇస్కాన్ సేవలు ప్రశంసనీయం

నలగండ్లలో మార్చి 8న నిర్వహించనున్న నూతన ఇస్కాన్ సైబరాబాద్ దేవాలయం, లక్షమందికి అన్నదానం చేసే మహా వంటశాల భూమిపూజ కార్యక్రమానికి హాజరుకావలసిందిగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఇస్కాన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. శ్రీకృష్ణుడికి అంకితమై నిర్మించనున్న ఈ దేవాలయానికి సంబంధించిన స్థల కేటాయింపులో మంత్రి కీలక పాత్ర పోషించారని నిర్వాహకులు తెలిపారు. ఆమె సహకారంతోనే భూమిపూజ కార్యక్రమం త్వరితగతిన నిర్వహించే అవకాశం లభించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాటాడుతూ, ఆధ్యాత్మిక వికాసంతో పాటు సమాజ సేవలో ఇస్కాన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ముఖ్యంగా పేదలకు అన్నదానం అందించడం గొప్ప కార్యక్రమమని కొనియాడారు.

## నేడు భాగ్యలక్ష్మి ఆలయానికి కరీంనగర్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు

### వారితో కలిసి పాతబస్తీలో పర్యటించనున్న కేంద్రమంత్రి బండి సంజయ్, రామచందర్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఎన్నికైన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు మంగళవారం పాతబస్తీలోని భాగ్యలక్ష్మీ ఆలయాన్ని దర్శించుకోనున్నారు. ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయానికి చేరుకుంటారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్‌రావు వీరితో కలిసి పార్టీ కార్యాలయంలో అల్పాహార విందు ఇవ్వనున్నారు. అనంతరం ఆయా కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి ఉదయం 11 గంటలకు పాతబస్తీలోని భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుంటారు. ఆయా కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి బండి సంజయ్, రామచంద్రరావు భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహిస్తారు. అక్కడి నుండి మధ్యాహ్నం 12 గంటలకు లాల్ దర్వాజ మహంకాళి టెంపుల్‌కు చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు లాల్ దర్వాజలోని రాజన్న బౌలి రెడ్డి జన సంఘం ఫంక్షన్ హాలులో ఆయా కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, బిజెపి స్థానిక నాయకులతో కలిసి భోజనం చేయనున్నారు.

## రాష్ట్రంలో సెంచరీ దాటిన యాసంగి సాగు

### ఇప్పటి వరకూ 72.70 లక్షల ఎకరాల్లో పంటలు
### గతంలోకంటే 40 లక్షలు పెరిగిన సాగు
### అత్యధికంగా 53.89 లక్షల్లో వరి నాట్లు
### 5.65 లక్షల ఎకరాతో టాప్‌లో నల్లగొండ
### అతితక్కువగా 1,693 ఎకరాలతో ఆసిఫాబాద్


**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యాసంగి పంటల సాగు సెంచరీ దాటింది. ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 106 శాతం మేర 72,70,339 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. గత ఏడాది కంటే ఇది దాదాపు 4 లక్షల ఎకరాకు పైగా ఎక్కువ. గత యాసంగి సీజనులో ఇదే సమయానికి రాష్ట్రం మొత్తంగా 67,12,437 ఎకరాల్లో అన్ని పంటలూ కలిపి సాగు చేశారు. వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం ప్రస్తుత యాసంగిలో వరి, మొక్కజొన్న, జొన్న, ఉలవలు తదితర ఆహార పంటలు 69,87,006 లక్షల ఎకరాల్లో సాగు కాగా, వేరుశెనగ తదితర ఆయిల్ పంటల సాగు 2,26,840 ఎకరాల్లో వేశారు. ఈ యాసంగిలో సాగైన పంటల్లో అత్యధికంగా 105 శాతంతో 53,89,460 ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి. గత ఏడాది ఇదే సీజనులో వరి 51,77,231 ఎకరాల్లో సాగు కాగా, ఈసారి అంతకన్నా ఎక్కువగా 2 లక్షల ఎకరాల్లో నాట్లు పడ్డాయి. అలాగే 11,21,494 ఎకరాల్లో మొక్కజొన్న, 2,41,807 ఎకరాల్లో జొన్న, 1,80,655 ఎకరాల్లో శనగలు, 36 వేల ఎకరాల్లో మినుములు, 2,184 ఎకరాల్లో కందులు, 1,90,815 ఎకరాల్లో వేరుశెనగ, 14,997 ఎకరాల్లో సన్‌ఫ్లవర్ పంటలు సాగయ్యాయి. అదేవిధంగా రాష్ట్రంలో వాణిజ్య పంటలైన చెరకు 16,468 ఎకరాల్లో, పొగాకు 10,998 ఎకరాల్లో వేశారు. కాగా రాష్ట్రంలోనే అన్ని పంటలూ కలిపి అత్యధికంగా 5,65,780 ఎకరాల్లో నల్లగొండ జిల్లా అగ్రస్థానంలో ఉండగా, రెండో స్థానంలో 4,98,353 ఎకరాలతో నిజామాబాద్, 4,75,876 ఎకరాలతో మూడో స్థానంలో సూర్యాపేట్ జిల్లా మూడో స్థానంలో ఉంది. ఇక అన్ని రకాల పంటలూ కలిపి రాష్ట్రంలో 2 నుండి 4 లక్షల ఎకరాల లోపు సాగైన జిల్లాల్లో నిర్మల్ (2,99,070 ఎకరాలు), కామారెడ్డి (3,89,541), జగిత్యాల (3,13,467), కరీంనగర్ (2,51,256), పెద్దపల్లి (2,27,300), సంగారెడ్డి (2,27,343), సిద్దిపేట్ (3,55,085), మహబూబాబాద్ (2,13,665), జనగామ (2,07,353), ఖమ్మం (4,03,016), నాగర్‌కర్నూల్ (3,79,667), భువనగిరి జిల్లా (3,06,080) ఉన్నాయి. కాగా రాష్ట్రంలోనే అత్యంత తక్కువగా ఆసిఫాబాద్ జిల్లాలో ఇప్పటి వరకూ యాసంగి సాగు 1,693 ఎకరాల్లో అన్ని పంటలూ కలిపి సాగు కావడం విశేషం.

## ఆర్టీసీ ఉద్యోగులు నిరసనలు విరమించుకోవాలి

### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** నేడు(మంగళవారం) ఆర్‌టిసి ఉద్యోగులు చేయతలపెట్టిన నిరసనలను విరమించుకోవాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్‌టిసి ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోప్రజా పాలన ప్రభుత్వంలో ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల భద్రత లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్స్ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని, కార్మికులు ఎవరు ఎలాంటి నిరసనలు తెలపవద్దని విజ్ఞప్తి చేస్తున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహా లక్ష్మీ పథకాన్ని ప్రారంభించామని, అందుకు ఆర్టీసీ ఉద్యోగులు మహా లక్ష్మీ పథకం విజయ వంతం కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. అందుకు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఆర్టీసీని నిర్వీర్యం చేసింది.. ఆర్టీసీనీ మూసివేసే కుట్ర చేసిందన్నారు.

గతంలో తీవ్ర నష్టాల్లో ఉన్న ఆర్టీసీనీ మహాలక్ష్మీ వచ్చిన తర్వాత ఆర్టీసీని లాభాల బాటలోకి తెచ్చామన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వారా ఆర్టీసీకి రావాల్సిన నిధులు ప్రభుత్వం ఎప్పటికప్పుడు విడుదల చేస్తుందన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీనీ పూర్తిగా మూసివేసే దశ నుండి ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహాలక్ష్మీ పథకం ద్వారా ఎప్పటికప్పుడు నిధులు కేటాయిస్తూ ఆర్టీసీ లాభాల బాటలోకి తీసుకురావడం జరిగిందన్నారు. కార్మికుల డిమాండ్ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఈ తరుణంలో నిరసనలు విరమించుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆర్టీసీ ఉద్యోగులకు విజ్ఞప్తి చేస్తున్నట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటనలో తెలిపారు.



డిజిపికి వినతిపత్రం అందజేస్తున్న మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

## కుమ్మెర జాతరలో అమానుష ఘటనపై డిజిపికి మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 23:** కుమ్మెర జాతరలో అమానుష ఘటనపై మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ డిజిపికి ఫిర్యాదు చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలోకి వెళ్లి డీజీపీ శివధర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ అగ్రకులానికి చెందిన నాయకుడు రజక కులానికి చెందిన రెండు నెలల పసికందును తన్ని చంపినా వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి నిజాలు వెలికితీయాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిషోర్‌గౌడ్, ఉపేందర్‌చారి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ బాలరాజు యాదవ్, నేతలు స్వామి యాదవ్, రాజు తదితరులున్నారు.

## హాల్‌టికెట్లు ఇవ్వని ప్రైవేటు కాలేజీలపై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** ఫీజులు చెల్లించలేదని ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా ఆపేసిన ప్రైవేటు కాలేజీలపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రేపటి(బుధవారం) నుంచి రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలు ఫీజులు కట్టలేదనే పేరుతో హాల్‌టికెట్స్ నిలుపుదల చేయడం విద్యార్థుల హక్కులను హరించడమేనని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రజనీకాంత్, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు మండిపడ్డారు. విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా వేధింపులు చేస్తున్న కళాశాలలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

## నాగాలాండ్‌లో సంఘటన్ జన్‌శ్రీ అభియాన్ యోజన

### సంస్థాగతంగా కాంగ్రెస్ బలోపేతం: ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** నాగాలాండ్‌లో కాంగ్రెస్ పార్టీ సైద్ధాంతికంగా క్రమ శిక్షణతో పనిచేసేన కార్యకర్తలను క్షేత్రస్థాయి నుంచి తయారించుకొని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి నాగాలాండ్ సంఘటన్ జనశ్రీ యోజన కార్యక్రమాన్ని తీసుకొన్నామనీ ఎఐసిసి పరిశీల కులు బల్మూరి వెంకటన్ తెలిపారు.

సోమవారం ట్యూయెన్సాంగ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలు, ట్యూయెన్సాంగ్ సర్దార్ 1, ట్యూయెన్సాంగ్ సర్దార్ 2, నొకసేన్, షామేటర్, లోంకించారి అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి సమావేశం నిర్వ హించారు. జిల్లా కార్యవర్గ పదవుల కోసం దరఖాస్తు చేసుకున్న ఆశావహ అభ్యర్థులను ఎఐసిసి పరిశీలకులు ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ ఇంటర్వ్యూ చేశారు. స్థానికంగా పార్టీ పనితీరు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ, గతంలో చేసిన పదవులు, పార్టీకి అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా కాంగ్రెస్ నేతలు, నాయకులు, వివిధ అను బంధ సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

## కుమ్మెరలో జరిగిన ఘటనపై విచారణ జరిపించాలి

### 27న రాష్ట్రవ్యాప్త ప్రదర్శనలు: 14 బిసి సంఘాల పిలుపు



14 బిసి సంఘాల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అగ్ర కులాలు బిసిలపై దాడులు విధ్వంసాలకు పాల్పడుతున్నారని, దీనిపై ముఖ్యమంత్రి చర్యలు తీసుకోకపోతే పెద్దఎత్తున తిరుగుబాటు జరుగుతుందని 14 బిసి సంఘాలు హెచ్చరించాయి. సోమవారం విద్యా నగర్‌లోని బిసిభవన్‌లో రాజ్యసభ సభ్యుడు, జాతీయ బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో బిసి సంఘాల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ర్యాగ అరుణ్ కుమార్, నీల వెంకటేష్, జిల్లపల్లి అంజి, కృష్ణుడు, పగిళ్ల సతీష్, గుజ్జ కృష్ణ, బి.అనం తయ్య, రాజేందర్, పర్లగోర్ల మోడీ రాందేవ్, గోరిగె మల్లేష్ యాదవ్, కూనూరు నర్సిం హాగౌడ్, బర్క కృష్ణ తదితరులు పాల్గొ న్నారు. ఇటీవల నల్గొండ జిల్లాలో సర్పంచ్ ఎన్ని కలు సందర్భంగా నామినేషన్ వేయకుండా దౌర్జ న్యం, నిజామాబాద్‌లో బిసిలపై, సూర్యాపేట జిల్లాలో దళితులపై, వికారాబాద్ జిల్లాలో బిసి ఇళ్లను లాక్కోవాలని దౌర్జన్యం, గద్వాల్ జిల్లాలో దాడులు..ప్రస్తుతం నాగర్‌కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల సం దర్భంగా రజక దంపతులు స్వామివారి దర్శనం కోసం గుడిలోకి ప్రవేశించగా రజక కులస్తులు టికె ట్టు లేకుండా గుడిలోపలికి రావద్దు అని రజకులపై దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. కుటుంబ సభ్యులు దాడి జరపొద్దని, బాధితులు పెత్తందారుల కాళ్లపై పడి దండం పెట్టినా కనికరించని ఆ పెత్తందారులు, బిడ్డను కాళ్లతో తన్ని విసిరేశారని ఆరోపించారు. క్రూరంగా, కిరాతంగా మానవత్వానికి మచ్చ తెచ్చేవిధంగా దౌర్జన్యం చేశారనిఈ సంఘటనతో ఆ పసిపాప మృత్యువుతో పోరాడి మరణించిందన్నారు. ఇంత జరుగుతున్న పోలీసు యంత్రాంగం బాధితుల పక్షాన కేసు నమోదు చేయకుండా బాధితులపైనే తిరిగి కేసు నమోదు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. పసిపాప హత్యకు కారణమైన దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షిం చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న నిరసన ప్రదర్శన నిర్వ హిస్తున్నామని తెలిపారు. బిసిపై దాడులను అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెస్తున్న మాదిరిగా 'బీసీ రక్షణ చట్టం' తేవాలని డిమాండ్ చేశారు.



## కోపాన్ని అదుపు చేసే..

ప్రతిఒక్కరికి ఏదో సందర్భంలో కోపం రావడం సహజం కానీ కొందరిలో అది మరీ ఎక్కువగా ఉంటుంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా దాన్ని కంట్రోల్ చేసు కోలేరు. దాని కారణంగా పిల్లలు,భర్త ఇలా పక్కవారిని బాధపెట్టడమే కాదు వారి ఆరోగ్యమూ దెబ్బతింటుంది.

దాన్ని అదుపు చేసే చిట్కాలు చూసేయండి.

కోపం ఎప్పుడూ మనుషుల మధ్య దూరాన్ని పెంచడమే కాదు,కొన్ని రకాల అనారోగ్య సమస్యలకూ దారితీస్తుంది. కొంతమందిలో తలనొప్పి, హైపర్‌టెన్షన్ అధికంగా ఉంటుంది.అంతేకాదు. ఒత్తిడి స్థాయి పెరుగుతుంది. దీన్ని దూరం చేసేందుకు రోజూ ఉదయాన్నే వాకింగ్‌కు కాస్త సమయాన్ని కేటాయించండి. నడక వల్ల కండరాలకు సాంత్వన లభిస్తుంది. శారీరక, మానసిక కోపాన్ని అదుపు చేసే.. ఆరోగ్యం మెరుగుపడుతుంది. కోపాన్ని అదుపు చేసి.. మీకు ఆలోచించే సమయా న్నిస్తుంది. కొన్నిసార్లు కోపంలో వస్తువులను విసిరేయడమో, ఏడవడమో చేస్తుంటారు. కావాలని కాకున్నా ఆవేశంలో అలా చేసేస్తుంటారు. అందుకే ముందు ఆసలు కోపం దేనివల్ల వస్తోందో గ్రహించాలి. దాని గురించి మీ కుటుంబ సభ్యులతో స్నేహితులతో చర్చించండి. ఇలాచేస్తే మనసు తేలిక పడడమే కాదు. వారిచ్చే సలహాలు మీకు ఉపయోగపడొచ్చు కూడా. లేదా ఓ కాగితంపై రాసుకోండి. ఇలా చేయడం వల్ల మీకు కోపం తెప్పించే పరిస్థితులను ఎలా అధిగ మించాలో ఓ అవగాహన వస్తుంది. కోపాన్ని అదుపుచేయడానికి యోగా చక్కటి పరిష్కారం రోజూ నిద్ర లేవ గానే అలా పార్కు లేదా ఆరుబయట ఒక పది నిమిషాలు యోగా చేయడం వల్ల ఒత్తిడి, ఆందోళనలు తగ్గి ప్రశాంతత దొరుకుతుంది. అంతేకాదు, మనసుకు నచ్చిన పాటలు వినడం, డ్యాన్స్, డ్రాయింగ్ వంటివి చేయడం వల్లా కోసం అదుపులో ఉంటుంది. □

## ఎండకి రంగు మారితే..



వేడి దంచేస్తోంది కదా! రోజూ కొద్దిసేపు అలా బయటికి వెళ్లిచ్చినా చాలు. చర్మం రంగు మారి పోతుంది. ట్యాన్ పట్టేసిందని తెగ తిట్టేస ుకుంటాం. కానీ చర్మ కణాలను యూవి కిరణాల బారి నుంచి రక్షించే ప్రక్రియే ఇది. ఎంత మంచిదైనా చర్మం భిన్న రంగుల్లో కనిపిస్తోంటే ఏం బాగుంటుంది? ట్యాన్‌ని తేలిగ్గా పోగొట్టుకునే ఈ చిట్కాలను పాటిస్తే సరి.

✦ బంగాళదుంపను సన్నని చక్రాలుగా కోసి, సమస్య ఉన్నచోట రుద్దండి. దీనిలోని క్యాటకోలేజ్ అనే ఎంజైమ్ ట్యాన్‌ను తగ్గిస్తే.. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి.

✦ ఫైనాపిల్ ముక్కను తీసుకొని మెత్తని గుజ్జులా చేసుకోవాలి. దానికి చెంచా తేనె కలిపి, ట్యాన్ ఉన్న ప్రదేశంలో పూతలా వేయండి. ఇరవై నిమిషాలయ్యాక చల్లని నీటితో కడిగేస్తే చాలు. దీనిలోని ఎ,సి విటమిన్లు దెబ్బతిన్న చర్మకణాలను పునరుత్తేజం చేస్తాయి. బ్రోమెలైన్, యాంటీ ఆక్సి డెంట్లు చర్మం తిరిగి నిగారించేలా చేస్తాయి.

✦ స్ట్రాబెర్రీలో ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్లు ఉంటాయి. వీటిని తాజా క్రీమ్‌తో కలిపి, మెత్తగా మిక్సీ చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని సమస్య ఉన్నచోట రాసి, 20 నిమిషాల య్యాక చల్లని నీటితో కడిగేస్తే చాలు రంగు మెరుగవడమే కాదు, చర్మానికి కావాల్సిన తేమా అందుతుంది.

✦ కలబందలోని విటమిన్ ఇ కూడా ట్యాన్‌ను దూరం చేసేదే. దీని గుజ్జును చర్మానికి పట్టించండి. ఎండ వేడి నుంచి తక్షణ ఉపశమనం కలుగుతుంది. ట్యానే కాదు, ఎండ కారణంగా ఏర్పడే ఎర్రదనం, అలర్జీలకూ ఇది మెరుగైన ఔషధం. □

### చెలి చిట్కా

✦ ఫ్రిజ్‌లో నుంచి తీసిన వెన్న వెంటనే మెత్తబడాలంటే చల్లని గిన్నెలో వేయండి.

✦ బీట్‌రూట్ ను సన్నగా తురిమి ఎండబెట్టి మెత్తటి పొడరుగా చేసుకొనిఫుడ్‌కలర్‌గా ఉపయోగించ వచ్చును.

✦ పిల్లల పెంపకము విషయములో తల్లితండ్రుల పాత్ర అధికముగా వుంటుంది. □

## సేంద్రియ పంట భూమిని కలుషితం చేయద్దు!



అనారోగ్యాలు వచ్చాక చికిత్స తీసు కోవడం కంటే... వ్యాధులు రాకుండా నివారించడం మంచిది కావ్య ధోబలే అంటారు. దీనికి ప్రధాన కారణం కలుషిత ఆహారం తినడమే అని గుర్తించి దాన్ని అనుమతిస్తుంది సేంద్రియ సాగు లోకి అడుగుపెట్టారు. ప్రభుత్వోద్యోగాన్ని సైతం వదులు కున్నారు. నలుగురికి సహాయపడాలంటే మనస్తత్వం కావ్యది. ఈ విధంగానే ఆరోగ్య రంగంలోకి రావాలనుకున్నా రామె. దాంతో ముంబయి లోకమాన్య తిలక్ మున్సిపల్ మెడికల్ కాలేజీ నుంచి నర్సింగ్‌లో డిప్లొమా చేశారీమె. చదువయ్యాక అదే కాలేజీలో ట్యూటర్‌గానూ పని చేశారు. టాటా ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుగా పనిచేసే అవకాశం వచ్చింది.

2019లో నర్సుగా ప్రభుత్వోద్యోగం సంపాదించారు. అదే సమయంలో కొడ్డీ విజృంభించడంతో ఎంతోమంది కోవిడ్ బాధితులకు వైద్యం అందించి వారి పేరు తెచ్చుకున్నారు కావ్య. ఆ సమయంలోనే నాకూ వైరస్ సోకింది. దాదాపు మరణపు అంచుల వరకూ వెళ్లొచ్చా. అప్పుడే జీవితం ఎంత విలువైందో తెలిసింది. నిజానికి మన రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్ల వైరస్ బారిన పడ్డాం. మార్కెట్లో దొరికే పండ్ల దగ్గర నుంచి కాయగూరల వరకూ రసాయన పదార్థాలతో పండినవే. అవి మన ఇమ్యూనిటీపై దాడి చేయడంతో... రోగనిరోధక శక్తి బలహీనం అవు తుంది. అందుకే సేంద్రియ ఎరువుల తయారీ మొదలుపెట్టా. దీని కోసం కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలేశా'నంటారు కావ్య.

**ఉద్యోగం వదలొద్దన్నారు...** మంచి జీతం. ప్రభుత్వ ఉద్యోగం. మానేస్తానంటే ఇంట్లో ఒప్పుకోలేదు. వర్మీ కంపోస్ట్ తయారీకి ముంబయి నుంచి పుణెలోని దత్కల్వాడీ గ్రామం వచ్చా. అక్కడ మా భూమిలో దీన్ని మొదలుపెట్టా. మా కుటుంబంతో సహా ఇరుగుపొరుగు వాళ్లు ఇది నీ వల్ల కాదంటూ నిరాశపరిచారు. ఆ సమయంలో మావారే నన్ను ప్రోత్సహించారు. రూ.5 లక్షల పెట్టుబడితో చిన్న షెడ్డులో తక్కువ మొత్తంలో ప్రారంభించబడింది. ఆవుపేడ, వానపాములు, పంట, కాయగూరల వ్యర్థాలతో సేంద్రియ ఎరువుని తయారుచేశా.

అంతేకాదు, వర్మీ కంపోస్ట్ ఉపయోగించడం వల్ల కలిగే లాభాలను స్థానిక రైతులకి వివరించా. మొదట్లో కాస్త ఇబ్బంది పడ్డా క్రమంగా మంచి స్పందన వచ్చింది. దాంతో మా ఉత్పత్తి పెరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో పలు రాష్ట్రాల్లో విక్రయిస్తూ సంవత్సరానికి రూ.30 లక్షలు సంపాదిస్తున్నా. మరోవైపు కృషి కావ్య ఆగ్రో వర్మీ కంపోస్ట్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటుచేసి సేంద్రియ వ్యవ సాయంపై స్థానిక రైతులకు అవగాహన కల్పిస్తున్నా'నంటారామె. మహారాష్ట్ర, కర్ణాటక, పశ్చిమబెంగాల్, గోవా వంటి ప్రాంతాల్లో మహిళా రైతులకు శిక్షణ తరగతులు, వర్క్‌షాపులు చేస్తున్నారు. సేంద్రియ పంటలు భూమిని కలుషితం చేయవు. మనం నేలను కాపాడగలిగితే, అది మన ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అందుకే ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం వైపు సాగాల'ని చెప్పే కావ్య ప్రయత్నానికి అనేక అవార్డులూ, రివార్డులూ అందుకున్నారు. □

## బృందావనంలో శ్రీకృష్ణుడు

హోలీని డోల్‌లో జాత్రా, దౌల్ ఉత్సవ్, డోలాపూర్ణిమ అని కూడా పిలుస్తారు. ఈ రోజు శ్రీకృష్ణపరమాత్మణ్ణి పూజిస్తారు. డోల అంటే ఊయల. శ్రీకృష్ణణ్ణి ఉయ్యా లలో ఉంచి ఆరా కనుక 'డోలోత్సవం' అంటారు. ఊయలలో అర్చించిన గోవిందుణ్ణి దర్శించిన వారికి వైకుంఠ లోక ప్రాప్తి కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. హోళీ రోజు లక్ష్మీ ృనారాయణ వ్రతం, అశోక పూర్ణిమా వ్రతం, శయనదాన వ్రతం, శశాంక పూజ రాధాకృష్ణుల కల్యాణం చేస్తారని చతుర్వర్గ చింతామణి, పురుషార్థ చింతామణి లాంటి గ్రంథాలు చెబుతున్నాయి. మధుర మీనాక్షి తపస్సు చేసి సుందరేశ్వరస్వామిని వివాహమాడింది ఆ ఫాల్గుణ పూర్ణిమ నాడే కనుక.. ఈ రోజు ఆలయాల్లో కళ్యాణవ్రతం నిర్వహించారు. బృందావనం లో శ్రీకృష్ణుడు, గోపికలు వసంతకేళి ఆడేవారు. పురాణ కథను అనుసరించి.. ఒకరోజు కృష్ణుడు తల్లి యశోద వద్దకు వెళ్లి రాధ సౌందర్యాన్ని వర్ణించి ఆమె మేని రంగుకు తన ఒంటి ఛాయ పూర్తి కాకుండా తన ప్రేమను అంగీకరించడమేనని సందేహం వ్యక్తం చేశాడు. అప్పుడు యశోద నవ్వి.. నచ్చిన రంగును రాధ ముఖానికి పులమమని సరదాగా అంది. తల్లి సలహాతో కృష్ణుడు రాధ ముఖానికి రంగులు పులిమాడు. రాధమ్మ తానూ తగ్గేది లేదన్నట్టు కృష్ణుడి మీద రంగులు చల్లింది. అలా వసంతకేళి మొదలైంది. నాటి నుంచి బృందా వనం, మధుర, నందగావ్ ప్రాంతాలలో హోళీ సంబరాలు చేసుకోవటం ఆచారమైంది. హరియాణాలో ధూలెండి, ధులంది పేరుతో ఉత్తరప్రదేశ్లో లత్మార్ హోళీ పేరుతో, బెంగాల్లో బసంత ఉత్సవ్ పేరుతో వేడుకలు జరుగుతాయి. లోకిఅగ్నితో అనుబంధంహోళీ అంటే అగ్నితో పునీతమైందని అర్థం. ఈ పండుగ ప్రస్తావన 'స్మృతి కౌస్తుభం'లో ఉంది. ఇది రాక్షస పీడ నివారణకు సంకేతం, పౌరాణిక కథనం ప్రకారం.. ప్రహ్లాదుణ్ణి విష్ణుభక్తి నుంచి మరలించ టానికి హిరణ్యకశిపుడు చేసిన ప్రయత్నాల్లో సోదరి హోళికని నియోగించడం ఒకటి. ఆమె హిరణ్యకశి పుడి సోదరే. బాలుణ్ణి మంటలకు ఆహుతి చేయమని కోరగా.. ప్రహ్లాదుని ఒడిలో కూర్చోబెట్టుకొని అగ్నిలోకి దూకిందామె. విష్ణుమాయతో ప్రహ్లాదుడు రక్షణ పొందాడు కానీ హోళిక రాక్షసి

## ఉల్లిచేసే మేలు..



ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదు అంటారు. ఉల్లిలో అన్ని ఆరోగ్య ప్రయోజనాలున్నాయి మరి. అవేంటో తెలుసుకుందామా..!

చక్కెర స్థాయి నియంత్రణ.. మధుమేహం ఉన్నవారికి ఇది ఎంతో మంచిది. ఎందుకంటే రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించి, ఇన్సులిన్ సెన్సిట విటీని పెంచే రసాయనాలు ఇందులో ఉన్నాయి. దీనిలో తక్కువ కొవ్వులు, పీచు పదార్థాలు మెండగా ఉండి బరువు పెరగకుండా చేస్తాయి.

**చర్మ ఆరోగ్యానికి ..** ఉల్లిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్యాన్ని త్వరగా రానివ్వవు. ఫ్రీరాడికల్స్‌తో పోరాడి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇందులో ఉండే సల్ఫర్ ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. నలభైల్లో వచ్చే ఎముకలు బోలువారడాన్ని తగ్గిస్తాయి. దీనిలోని ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరిచి మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది.. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు దీర్ఘకాలిక అనారోగ్యాలను అదుపులో ఉంచుతాయి. సల్ఫర్ రక్తపోటునూ, చెడుకొవ్వులనూ తగ్గిస్తుంది. గుండ జబ్బులను రాన్వికుండాకాపాడుతుంది. ఇందులో ఉండే విటమిన్-సి ఇన్‌ఫెక్షన్లతో పోరాడి రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

**క్యాన్సర్ నియంత్రణ :** దీనిలోని సల్ఫర్, యాంటీ ఆక్సిడెంట్లూ క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా సాయపడతాయి. ఇందులో ఉండే ఫ్లేవనాయిడ్లు అలర్జీలను దూరం చేసి, ఆర్థరైటిస్ దరిచేరకుండా కాపాడతాయి. □

## చిన్న వయసులో అబద్ధాలా!

ఎదిగే చిన్నారులు చెప్పే ముద్దు ముద్దు మాటలకు మురవకుండా ఉండలేం. కానీ, చిన్న విషయానికే వారు అబద్ధాలు చెబుతోంటే మాత్రం అడ్డుకట్ట వేయాల్సిందే అంటారు మానసిక నిపుణులు.

అంచనా వేయండి.. పిల్లలు అబద్ధం చెబుతున్నారని తెలిసినవెంటనే వారిని కొట్టడమో, తిట్టడమో చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. పైగా అలా చేస్తే వారు తరవాత కూడా మీ నుంచి తప్పించుకోవడానికి ఈ అలవాటుని కొనసాగించే అవకాశం ఉంది. అందుకే, ముందు అలా ఎందుకు చెప్పారో తెలుసుకోండి. దీనికి మీ ఇంటి వాతావరణం లేదా మరే ఇతర ప్రభావాలన్నా వాళ్ల మీద పనిచేస్తున్నాయో గమనించి పరిష్కారం వెతకండి.



వాస్తవాలను వివరించండి.. వారేదైనా విషయం దాచడానికే ఆ పని చేస్తుంటే అలా చేయడం వల్ల జరిగే నష్టాన్ని వివరించండి. దాన్ని మీతో పంచుకోవడం వల్ల కలిగే ప్రయోజనం చెప్పండి. ఒకవేళ వారు చెప్పిన విషయంలో అసలు వాస్తవాలు మీకు తెలిస్తే.. వారికి అర్థమయ్యేలా చెబితే మరోసారి ఆ పని చేయరు.

మీరే రోల్‌మోడల్.. చాలా ఇళ్లల్లో పెద్దలు పిల్లలు ఏం చేయకూడదో, ఎలా ఉండకూడదో చెబుతారు. కానీ, ఆచరణలో తాము మాత్రం ఆ పనిచేయరు. పైగా ఒక్కోసారి చిన్నారులతోనే నేను ఇంట్లో లేనని చెప్పు, గొలుసు కొనుక్కున్నామని నానమ్మకి చెప్పకు అంటూ వారితోనే అబద్ధాలు చెప్పిస్తుంటారు. మీరు మాత్రం అలా చేయొద్దు. ఆపత్కాలానికి తప్ప మరెప్పుడూ అబద్ధమాడకూడదని అర్థమయ్యేలా మీరు ప్రవర్తించాలి. వారికి రోల్‌మోడల్ కావాలి. □

# తెర



## మార్చి 6న గ్రాండ్ రిలీజ్ 'కాక్రోచ్'

సొంత ఊరు, గంగపుత్రులు, ఒక రొమాంటిక్ క్రైమ్ కథ, గల్ఫ్, వలస వంటి చిత్రాలతో అవార్డులు, ప్రేక్షకుల రివార్డులు అందుకున్న డైరెక్టర్ పి. సునీల్ కుమార్ రెడ్డి రూపొందిస్తున్న తాజా చిత్రం "కాక్రోచ్". ఈ చిత్రంలో అభిలాష్ సుంకర, ప్రేమసన్, నవీన్, తీర్థ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

"కాక్రోచ్" సినిమాను శ్రీ లక్ష్మి ృ పిక్చర్స్ బ్యానర్ పై బి.బాపిరాజు, ముతుకి నాగసత్య నారాయణ నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా మార్చి 6న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోనిర్మాత బి.బాపిరాజు మాట్లాడుతూ .. సునీల్ కుమార్ రెడ్డి గారితో మా కాంబినేషన్ లో విజయవంతమైన మంచి చిత్రాలు చేశాం. మేము కలిసి చేస్తున్న మరో డిఫరెంట్ మూవీ ఇది. సమాజంలో జరుగుతున్న ఘటనలకు వాస్తవిక రూపంగా ఈ సినిమాను నిర్మించాం. ఈ చిత్ర నిర్మాణ సమ యంలో కొన్ని సవాళ్లను ఎదుర్కొ న్నాం. డైరెక్టర్ పి.సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ .. నేను జర్నలిస్ట్ గా కెరీర్ స్టార్ట్ చేశాను. పాత్రికేయు డిగా నేను సమాజం లో చూసిన వాటిని ప్రేక్షకు లకు కూడా తెలియ జేయాలి అనే ఉద్దేశంతో దర్శకుడి గా మారాను. ఆ క్రమంలోనే ఈ కాక్రోచ్ అనే చిత్రాన్ని కూడా రూపొందిం చాను. . కానీ మన సమాజం లో ఉన్న చేదు నిజాన్ని చూడాలనుకునే వారికి మా మూవీ తప్పకుండా నచ్చు తుంది అని నమ్ముతున్నాను. చిన్న పిల్లలు , సున్నిత మనస్కులు ఈ చిత్రానికి దూరంగా ఉండమని మనవి చేస్తున్నాను

## 'ఉస్తాద్ భగత్ సింగ్' 'ఆరా ఆఫ్ ఉస్తాద్' విడుదల



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ని అభిమానించే వారు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ఉన్నారు. ఆయన తెరపై కనిపించ డమే అభిమానులకు ఓ వేడుక. ఇక పవన్ కళ్యాణ్ మేనరిజమ్స్ కి ఉండే క్రేజ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఎన్నో సంవత్స రాలుగా, లక్షలాది మంది పవన్ కళ్యాణ్ యొక్క ఐకానిక్ మేనరిజమ్‌లను అనుకరించారు. ఆ అప్రయత్నమైన స్వాగర్ ను, ఆ ఉత్తేజకరమైన బాడీ లాంగ్వేజ్‌ను, ఆ ప్రత్యేకమైన అటిట్యూడ్‌ను తిరిగి సృష్టించడానికి చాలామంది ప్రయత్నించారు. ఇప్పుడు ఆరా ఆఫ్ ఉస్తాద్"తో ఆ నిర్వచనం శాశ్వతంగా చెక్క బడింది. పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా కల్ట్ కెప్టెన్ హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. 2026 మార్చి 26న థియేటర్లలో అడుగుపెట్టనున్న ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం ఇప్పుడు 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి రెండవ గీతంగా 'ఆరా ఆఫ్ ఉస్తాద్' విడుదలైంది. 'నేను మెడ ముట్టుకుంటే, తొడ కొట్టినట్టే" అనే లైన్ కేవలం పవర్‌ఫుల్‌గా వినిపించడమే కాదు.. అది పవర్ స్టార్ ఆరాలోని అసలైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది

## 'కిల్లర్' సినిమా ఆకట్టుకుంటుంది : డైరెక్టర్ సుకు పూర్వాజ్



జ్యోతి పూర్వజ్, పూర్వాజ్, లీడ్ రోల్స్ లో నటిస్తున్న సినిమా 'కిల్లర్'. మనీష్ గిలాడా, చంద్రకాంత్ కొల్లు, విశాల్ రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి ఇతర పాత్రల్లో నటిస్తు న్నారు. ఈ సినిమాను ధ్యానం నాన్నగారు ఆశీస్సులతో థింక్ సినిమా, ఏయూ అండ్ ఐ స్టూడియోస్ బ్యానర్స్ పై పూర్వాజ్ , పద్మనాభ రెడ్డి.ఎ. నిర్మిస్తున్నారు. ఉర్వీశ్ పూర్వజ్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. పూర్వాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో ఈ మూవీ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు హైదరాబాద్‌లో ఈ సినిమా టీజర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో లైన్ ప్రొడ్యూసర్ సీతారామరావు మాట్లాడుతూ 'కిల్లర్' చిత్రం కోసం మేమంతా చాలా కష్టపడ్డాం. సినిమా మీ అందరికీ నచ్చేలా ఉంటుంది.




## 'నేను రెడీ' షూటింగ్ పూర్తి

యంగ్ హీరో హవిష్, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాధ రావు నక్కినతో కలసి చేస్తున్న కంప్లీట్ ఎంటర్టైనర్ 'నేను రెడీ'. హార్నిక్స్ ఇండియా లిలిశ బ్యానర్‌పై నిఖిల కొనేరు నిర్మిస్తున్న ఈ చిత్రంలో హవిష్ సరసన కావ్య థాపర్ కథానాయికగా నటిస్తోంది. పోస్టర్లు, టైటిల్, టీజర్ గ్లింప్స్ తో ఇప్పటికే సినిమా మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ సినిమా షూటింగ్ ఈరోజుతో పూర్తయింది. నిన్న రామోజీ ఫిలిం సిటీలో క్లైమాక్స్ షూట్ చేశారు. ఈ సినిమా త్రినాధ రావు నక్కిన మార్క్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా 'నేను రెడీ' ని సిద్ధం చేస్తున్నారు.హీరో హవిష్ కెరీర్‌లో నేను రెడీ అద్భుతమైన ఎంటర్టైనింగ్ ఫిల్మ్‌గా ఉండబోతోంది. ఈ సినిమాలో బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, మురళీ శర్మ, శ్రీలక్ష్మి ృ, జిటివి గణేష్, రోహిణి, హరితేజ వంటి ప్రముఖ తారాగణం ప్రేక్షకులకు నవ్వులు పంచేందుకు సిద్ధంగా వున్నారు. స్టార్ కంపోజర్ మిక్కీ జె మేయర్ ఈ సినిమా చార్ట్ బస్టర్ ఆల్బమ్ కంపోజ్ చేశారు. నిజార్ షఫీ డీవోపీగా, ప్రవీణ్ పూడి ఎడిటర్ గా పని చేస్తున్నారు.ఈ చిత్రం వేసవిలో ప్రేక్షకులు ముందుకు రాబోతుంది.

## క్లీన్ షేవ్ లుక్‌లో యష్ అదుర్స్

టాక్సిక్: ఎ ఫెయిర్హీ టేల్ ఫర్ గ్రోన్‌అప్స్ చిత్ర నిర్మాతలు మరోసారి ఇంటర్నెట్‌ను షేక్ చేశారు ఈసారి ప్రేక్షకులకు 'టికెట్ టు హెల్త్‌ని అందించారు. తాజాగా విడుదలైన స్ట్రైకింగ్ పోస్టర్‌లో రాకింగ్ స్టార్ యష్ ఎవరూ ఊహించని కొత్త అవతారంలో కనిపిస్తున్నారు. ఈ క్లీన్‌షేవ్ లుక్ పోస్టర్‌లో యష్ పోషిస్తున్న మరో పాత్ర 'టికెట్'ను పరిచయం చేశారు ఇది చిత్రంలోని ఆయన రెండో లుక్. వీటిని బట్టి చూస్తుంటే గ్రిప్పింగ్ డబుల్ రోల్ తో అద్భుతమైన కథ సిద్ధమైనట్టు అర్థమవుతోంది.

ఇంతకుముందు విడుదలైన యష్ గడ్డం లుక్ 'రాయ్యా సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. ఫ్యాన్ ఆర్ట్, రీల్స్, థియరీ థ్రెడ్స్ లో ట్రెండ్ అయింది. ఇప్పుడు సడన్ గా రిలీజ్ అయిన ఈ క్లీన్‌షేవ్ లుక్ కూడా అదే చరిత్రను మళ్లీ రిపీట్ చేయబోతుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ముందుగా విడుదలైన టీజర్‌లో యష్ చేసిన ట్రాన్స్‌ఫర్మేషన్ ఇప్పటికే సోషల్ మీడియాలో తుఫాను సృష్టించి, సినిమాపై ఉన్న అంచనాలను ప్రపంచవ్యాప్తంగా పీక్స్‌కు తీసుకెళ్లింది. టీజర్‌కు వచ్చిన స్పందన ఎలక్ట్రిక్‌గా, ఎక్స్‌ప్లోసివ్‌గా ఉంది. యూట్యూబ్‌లో భారతదేశంతో పాటు 9 దేశాల్లో ట్రెండ్ అవుతూ, ఈ సినిమాకు ఉన్న గ్లోబల్ రీచ్‌ను



చాటిచెప్పింది. సంఖ్యలకే పరిమితం కాకుండా, టీజర్ చుట్టూ సాగుతున్న చర్చల స్థాయి మరింత విస్తృతంగా కనిపిస్తోంది. కేవలం 1 నిమిషం 56 సెకన్ల టీజర్‌ను అభిమానులు ఫ్రేమ్ బై ఫ్రేమ్ విశ్లేషిస్తున్నారు.

## 'విష్ణు విన్యాసం'27న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్



కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు హిలేరియస్ జాయ్‌రైడ్ 'విష్ణు విన్యాసం'27న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ విష్ణు విన్యాసంఖితో అలరించబోతున్నారు. ఈ సినిమా ప్రతి అప్‌డేట్‌తో బజ్ పెంచుతోంది. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మించిన ఈ చిత్రంలో శ్రీ విష్ణు సరసన నయన సారిక హీరోయిన్ గా నటిస్తోంది. 'విష్ణు విన్యాసం చుట్టూ ఉన్న బజ్ ఇప్పుడు మరింత ఎగ్జైటింగ్‌గా మారింది. పెరుగుతున్న అంచనాలకు అనుగుణంగా మేకర్స్ ఈ సినిమాను ముందుగా ప్లాన్ చేసిన ఫిబ్రవరి 28 కంటే ఒక రోజు ముందే, ఫిబ్రవరి 27న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఇప్పటికే 'విష్ణు విన్యాసం ప్రమోషనల్ కంటెంట్ మంచి ఇంపాక్ట్‌ను క్రియేట్ చేసింది. మొదటి రెండు పాటలు అద్భుతమైన స్పందనను పొందగా, టీజర్ విడుదల తర్వాత అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రంలో సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, మురళీ శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, సత్యం రాజేష్, శ్రీనివాస్ వడ్లమాని, గోపరాజు రమణ కీలక పాత్రలు పోషిస్తు న్నారు. సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, రధన్ సంగీతం అందిస్తు న్నారు. ఎ రామాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్, కార్తికేయన్ రోహిణి ఎడిటర్. యూనిక్ క్యారెక్టర్స్, ఆకట్టుకునే ప్రేమకథ, హిలేరియస్ ఫన్ తో విష్ణు విన్యాసం ఒక రిఫ్రెషింగ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.

# గెలుపే మార్గం

ఆట




## సెమీస్ లెక్కలు క్లిష్టం

*డిఫెండింగ్ ఛాంపియన్‌గా, అందునా సొంతగడ్డపై ఆడుతున్న టీమిండియాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. గ్రూప్ స్టేజ్‌లోఆడిన నాలుగు మ్యాచ్‌లూ నెగ్గడం.. అందునా దాయాది పాకిస్థాన్‌ను చిత్తు చేయడంతో హోప్స్ డబుల్ అయ్యాయి. ఆస్ట్రేలియా గ్రూప్ స్టేజ్ లోనే నిష్క్రమించడంతో.. కంగారూల ఫోబియా ఉన్న టీమిండియా ఆ హార్డిల్ కూడా లేదని సంబరపడ్డారు. ఈసారి కూడా కప్ మనదే అన్నంతగా భారత అభిమానులు ఫిక్స్ అయ్యారు. అంతా రైట్ డైరెక్షన్‌లో పోతోందని సంబరపడేలోగా.. ఒకే ఒక్క మ్యాచ్ టీమిండియా ఆశలను తలక్రిందులు చేసింది.*

**చెన్నై:** సఫారీల చేతిలో ఘోర పరాభవంతో టీమిండియా సెమీస్ ఆశలు క్లిష్టమయ్యాయి. నిజానికి టీ20 ప్రపంచకప్‌లో అమెరికాతో ఆడిన తొలి మ్యాచ్‌లోనే సూర్య సేనకు డేంజర్ బెల్స్ మోగాయి. అలర్ట్ అవ్వాల్సిన స్థానంలో అతిధీమా ఇపుడు కొంపముంచింది. మ్యాచ్ ఓడినా కనీస ఫైట్ ఇచ్చిన పరిస్థితి మరోలా ఉండేది. దీనికి బదులు 111 పరుగులకే ఆలౌట్ కావడం, 76 పరుగుల భారీ తేడాతో ఓడడంతో నెట్ రన్‌రెట్ దారుణంగా పడిపోయింది. ప్రస్తుతం మైనస్3.8గా నెట్ రన్‌రేట్ ఉంది.

**రెండూ గెలవాల్సిందే**

సూర్యకుమార్ సేన సెమీఫైనల్ చేరాలంటే ఇపుడు మిగిలిన రెండు మ్యాచ్‌లు గెలవాల్సిన పరిస్థితి. 26న జింబాబ్వేతో చెన్నైలో, మార్చి 1న వెస్టిండీస్‌తో కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్‌తో ఆడనుంది. నిన్నా మొన్నటివరకు ఈ రెండు జట్లను కూనలుగానే చూసేవాళ్లు. పొట్టి ప్రపంచ కప్‌లో ఆజట్ల అద్భుత ప్రదర్శన, జైత్రయాత్ర చూశాక ఆజట్లను తక్కువగా అంచనా వేయలేం. గ్రూప్‌లలో ఓటమి లేకుండా ఆ జట్లు సూపర్-8కు వచ్చాయి. గ్రూప్-సిలో ఇంగ్లాండ్‌ను కంగు తినిపించి వెస్టిండీస్ టాప్ పోజిషన్‌లో నిలిస్తే... గ్రూప్-సిలో ఆస్ట్రేలియా, శ్రీలంక జట్లపై జింబాబ్వే సంచలన విజయాలు అందుకుంది.

**ఏ ఒక్కటి ఓడినా అంతే...**

టీమిండియా ఏ ఒక్క మ్యాచ్‌లో ఓడినా సెమీ ఫైనల్ సమీకరణాలు మరింత సంక్లిష్టంగా మారతాయి. ముఖ్యంగా వెస్టిండీస్-జింబాబ్వే మ్యాచ్‌లో గెలిచిన జట్టును తప్పకుండా సూర్య సేన భారీ తేడాతో ఓడించాల్సి ఉంటుంది. మరో వైపు సౌతాఫ్రికా మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ కచ్చితంగా విజయం సాధించాలని కోరుకోవాలి. అపుడయితేనే భారత్, జింబాబ్వే, వెస్టిండీస్ తలా రెండేసి పాయింట్లతో సమవుజ్జీగా నిలుస్తాయి.నెట్ రన్‌రేట్ కీలకమవుతుంది. నెట్ రన్ రేట్ మెరుగ్గా ఉన్న జట్టు సెమీస్ చేరుతుంది.

**ఒత్తిడి అధిగమించాలి..**

సొంతగడ్డపై భారీ అంచనాలుండడమే టీమిండియాను ఒత్తిడికి గురిచేసిందా? సౌతాఫ్రికా ముందుగా చెప్పినట్లు దీనిని సద్వినియోగం చేసుకుని గెలిచిందా? లేకపోతే మహా మహా పేసర్లు ఉన్నా కూడా పార్ట్‌టైమ్ స్పిన్నర్ మార్క్రమ్ ఇన్నింగ్స్ తొలి ఓవర్‌వేసి వికెట్ తీయడం ఏంటి? అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఇప్పటికైనా టీమిండియా బ్యాట్స్‌మెన్లు లేజీ షాట్లకు వెళ్లకుండా, చక్కని వ్యూహంతో ముందుకెళితే సెమీస్ చేరడం కష్టమేమీ కాదు. కావాల్సిందంతా ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్ ఒళ్లు దగ్గరపెట్టుకుని ఆడాల్సి ఉంటుంది. శివమ్ దూబే ఎలాగూ ఫామ్‌లో ఉన్నాడు. పరుగులు సాధిస్తున్నాడు. ఇక ప్రయోగాలకు వెళ్లకుండా అక్షర్ పటేల్‌ను తీసుకొస్తే బ్యాటింగ్‌లో అక్కరకొస్తాడని మాజీలు సలహా ఇస్తున్నారు.

వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో విఫలమైన అభిషేక్ వర్మ స్థానాన్ని భర్తీ చేయాలంటే సంజూ శామ్సన్ రూపంలో ఒకే ఒక ఆప్షన్ ఉంది. అతనూ కూడా పెద్దగా ఫామ్‌లో లేకపోవడంతో అభిషేక్‌నే కొనసాగించాలన్న వాదన పలువురి నుంచి బలంగా వినబడుతోంది. ఏదైనా కూడా బ్యాటింగ్ గాడిన పడితే అన్నీ సర్దుకుంటాయి.

# విండీస్ హిట్‌మైర్ : సిక్సర్ల తుఫాన్

**ముంబై:** టీ20 ప్రపంచకప్ సూపర్8 మ్యాచ్‌లో వెస్టిండీస్ బ్యాటర్లు చెలరేగారు. సంచలన ఆటతో నాకౌట్‌కు దూసుకొచ్చిన జింబాబ్వేను షిమ్రన్ హెట్మైర్(85) ఊచకోత కోశాడు. వాంఖడే మైదానంలో సిక్సర్ల తుఫాన్ సృష్టించాడు. అతనికి రోవ్‌మన్ పావెల్(59) కూడా జత కలవడంతో పరుగుల వరద పారింది. విండీస్ భారీ లక్ష్యాన్ని చేధించలేక జింబాబ్వే చేతులెత్తేసింది.

మొదట బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ ఆరంభంలో తడబడింది. 17 పరుగుల వద్ద బ్రాండన్ కింగ్, 52 పరుగుల వద్ద షాయ్ హోప్‌వికెట్లు కోల్పోయింది. క్రీజ్‌లోకి వస్తూనే బ్యాట్ ఝుళిపించడం మొదటపెట్టిన హెట్మైర్‌కు పావెల్ కూడా తోడవడంతో తుఫాన్‌గా మారింది. ఇద్దరూ సిక్సర్లు, బౌండరీల వర్షం కురిపించారు. నగవర వేసిన ఐదో ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లు బాదిన హెట్మైర్... క్రీమర్ ఓవర్లో రెండు సిక్స్‌లు, రజా ఓవర్లో మూడు సిక్సర్లతో 19 బంతుల్లోనే వేగంగా హాఫ్ సెంచరీ సాధించాడు. 19 బంతుల్లోనే వేగంగా అర్ధసెంచరీ సాధిం చాడు. విండీస్ తరపున వేగవంతమైన హాఫ్ సెంచరీ రికార్డు నెలకొల్పాడు.

10వ ఓవర్లోనే విండీస్ స్కోర్ వంద దాటింది. చూస్తుండగానే 150 మార్క్కుకు చేరుకుంది. ఈ క్రమంలో పావెల్ కూడా అర్ధసెంచరీ పూర్తి చేశాడు. మూడో వికెట్‌కు వీరిద్దరూ కేవలం 52 బంతుల్లోనే 122 రన్స్ జోడించారు. హెట్మైర్ 35 బంతుల్లో 85 రన్స్, పావెల్ 35 బంతుల్లో 59 రన్స్ చేశారు.వీరిద్దరి మధ్య 11 బౌండరీలు, మరో 11 సిక్స్‌లు నమోదయ్యాయి. స్లాగ్ ఓవర్లలో షెర్ఫానే రూథర్‌ఫోర్డ్(31 నాటౌట్), రొమారియో షెపర్డ్(21)లు విరుచుకుపడడంతో.. విండీస్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 254 పరుగులు చేసింది. ఈ ప్రపంచకప్‌లో ఇదే అత్యధిక స్కోరు. జింబాబ్వే బౌలర్లలో సికిందర్ రజా మూడు ఓవర్లలోనే 52 పరుగులిచ్చాడు.డియాన్ మైయర్స్ కూడా కాస్ట్లీ బౌలర్‌గా తేలాడు.

255 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే ఆరంభంనుంచే తడబడింది. విండీస్ బౌలింగ్ ధాటికి కుప్పకూలింది. ఇన్నింగ్స్ రెండో ఓవర్ చివరి బంతికి ఓపెనర్ మరుమణి(14)ను అవుట్ చేసి ఫోర్డే వికెట్ల పతనానికి నాంది పలకగా.. తరువాతి ఓవర్‌లో హోసెన్ వెంటవెంటనే రెండు వికెట్లు తీశాడు. దీంతో విండీస్ 20పరుగుల వద్దే మూడు వికెట్లు కోల్పోయింది. మోటీ బౌలింగ్‌కు దిగడంతో జింబాబ్వే కష్టాలు మరింతగా పెరిగాయి. జింబాబ్వే బ్యాట్స్ మెన్ ఇలా వచ్చి అలా పెవిలియన్‌కు చేరారు. దీంతో జింబాబ్వే 17.4ఓవర్లలో 147పరుగులకు ఆలౌటైంది. జింబాబ్వేఇన్నింగ్స్‌లో బ్రాడ్ ఇవాన్స్ (21 బంతుల్లో 43 రన్స్) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. విండీస్ బౌలర్లలో మోటీ 4, హోసెన్ 3, ఫోర్డే 2 వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో 107 పరుగుల భారీ తేడాతో గెలుపొందిన వెస్టిండీస్ సెమీఫైనల్ అవకాశాలను పెంచుకుంది. నెట్ రన్ రేట్ కూడా భారీగా నమోదుచేసింది.



# ఇంగ్లాండ్‌తో పాక్ అమీతుమీ




**పల్లెకల్:** టీ20 ప్రపంచకప్ సూపర్8 గ్రూప్2లో భాగంగా ఈరోజు ఇంగ్లాండ్, పాకిస్థాన్ తలపడనున్నాయి. పల్లెకల్ వేదికగా ఈ మ్యాచ్ సాయంత్రం ఏడు గంటలకు జరగనుంది.ఇదే వేదికగా జరి గిన మ్యాచ్‌లో అతిథ్య శ్రీలంకనుచిత్తుచేసి ఇంగ్లాండ్ దూకుడు మీదుంది.అయితే, పాక్ ఆడిన ఆడిన తొలి మ్యాచ్ వర్షంతో రద్దైంది. ఆ మ్యాచ్‌లో ఇరు జట్లకు చెరో ఒక్క పాయింట్ లభించింది.సెమీస్ ఆశలు సజీవంగా నిలుపుకోవాలంటే పాక్‌కు గెలుపు తప్పని సరి.

పాక్ జట్టు బ్యాటింగ్ నిలకడలేమీ ఆందోళన రేపుతోంది. ఈ టోర్నీలో ఫర్హాన్ 220 పరుగులతో టాప్ రన్-స్కోరర్‌గా ఉన్నాడు. టాప్-3లో మిగతా ఇద్దరు బ్యాటర్లు పెద్దగా రాణించలేదు. ఫర్హాన్‌ను పవర్‌ప్లేలో తొందరగా ఔట్ చేయగలిగితే పాకిస్థాన్‌పై ఒత్తిడి పెరుగుతుంది. బాబర్ ఆజమ్‌కు ఇంగ్లాండ్‌పై చక్కని రికార్డు ఉంది. అతను పరుగులు సాధిస్తే పాక్‌కు తిరుగుండదు. మిగతా బ్యాట్స్‌మెన్ కూడా రాణించాల్సి ఉంది. బౌలింగ్‌లో ఉస్మాన్ తారిక్,షాదాబ్ ఖాన్ ప్రభావం చూపుతున్నారు. స్పిన్నర్లపైనే పాక్ ఎక్కువగా ఆధారపడుతోంది.

ఇంగ్లాండ్ విషయానికి వస్తే ఇంగ్లాండ్ పటిష్ట స్థితిలో ఉంది. జాస్ బట్లర్, జేకబ్ బెతెల్, లామ్ బాంటన్ సూపర్ ఫామ్‌లో ఉన్నారు.సూపర్ ఆల్ రౌండర్ విల్ జాక్స్ దూకుడు ఫినిషింగ్‌లతో జట్టులో కీలకంగా మారాడు. ఇక లీడింగ్ వికెట్ టేకర్ జోఫ్రా ఆర్చర్.. మ్యాచ్ ఫలితాన్ని నిర్ణయించే స్థాయిలో ఉన్నాడు.

# 8 యేళ్ల తర్వాత దక్షిణాఫ్రికాకు ఆస్ట్రేలియా

**మెల్‌బోర్న్:**సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియా... దక్షిణాఫ్రికాలో టెస్ట్ సిరీస్ ఆడేందుకు రెడీ అయింది. సాండ్‌పేపర్ గేట్ వివాదం తర్వాత 8ఏళ్లకు ఆ దేశంలో అడుగుపెట్టనుంది. రెండు ఫార్మాట్ల సిరీస్‌లో ప్యాట్ కమిన్స్ కెప్టెన్సీలోని కంగారూ టీమ్ సఫారీలతో తలపడనుంది. ఇరుజట్ల మధ్య మొదట వన్డే, ఆపై టెస్టు సిరీస్ జరుగనుంది. రెండు దేశాల బోర్డులు దీన్ని ధ్రువీకరించాయి. టెస్ట్ ఛాపియన్‌షిప్‌లో అగ్ర స్థానంలో ఉన్న ఆస్ట్రేలియా...దక్షిణాఫ్రికాతో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో తలపడనుంది.

సఫారీలపై 2018లో సాండ్‌పేపర్ గేట్ వివాదం తర్వాత ఆస్ట్రేలియా జట్టుకు ఇదే తొలి పర్యటన.అప్పుడు స్టీవ్ స్మిత్ సారథ్యంలో ఆడిన కంగారూలు.. కేప్‌టౌన్ టెస్టులో అనూహ్యంగా వివాదంలో చిక్కుకున్నారు. ఆస్ట్రేలియా ఆటగాడు కామెరూన్ బాన్‌క్రాఫ్ట్ బంతి ఆకారాన్ని మార్చేందుకు సాండ్ పేపర్‌తో రుద్దడం వీడియోల్లో స్పష్టంగా రికార్డైంది. అతడికి కెప్టెన్ స్మీవ్ స్మిత్, వైస్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ సహకరించారు. దాంతో.. ఈ ముగ్గురిపై ఆస్ట్రేలియా క్రికెట్ నిషేధం విధించింది.

# వాణిజ్యం

# బెంగళూరులో అమెజాన్ అతిపెద్ద కాంప్లెక్స్




**బెంగళూరు, ఫిబ్రవరి 23:** ప్రముఖ టెక్ దిగ్గజం, ఈకామర్స్ సంస్థ అమెజాన్ భారత్‌లో తన కార్యకలాపాలను మరింత విస్తరించింది. బెంగళూరులో ఆసియాలోనే తన రెండో అతిపెద్ద కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించింది. సుమారు 11 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో, 12 అంతస్తులతో నిర్మించిన ఈ భారీ క్యాంపస్ నిర్మించారు. దేశవ్యాప్తంగా ఉన్న తమ ఈకామర్స్, ఆపరేషన్స్, పేమెంట్స్, టెక్నాలజీ, సెల్లర్ సర్వీసెస్ విభాగాలకు చెందిన ఏడువేల మందికి పైగా ఉద్యోగులకు సేవలు అందనున్నాయని కంపెనీ ఈ నూతన భవనాన్ని కర్ణాటక భారీ, మధ్య తరహా పరిశ్రమలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి శాఖ మంత్రి ఎంబీ పాటిల్ ప్రారంభించారు. "భారత్‌ను గ్లోబల్ టెక్నాలజీ, ఆవిష్కరణల కేంద్రంగా నిలపడంలో అమెజాన్ పెట్టుబడులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇలాంటి భారీ క్యాంపస్‌ల ద్వారా నాణ్యమైన ఉద్యోగాలు లభించడమే కాకుండా, స్థానిక పర్యావరణ వ్యవస్థ బలపడుతుంది. దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ఇది ఎంతగానో దోహదపడుతుంది. దీర్ఘకాలిక సామర్థ్యాన్ని పెంపొందించే ఇలాంటి పెట్టుబడులను మేం స్వాగతిస్తున్నామని అన్నారు. భారత్‌లో అమెజాన్ ఇప్పటికే 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టగా, 2030 నాటికి మరో 35 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు కట్టుబడి ఉంది. ఈ ప్రణాళికలో భాగంగానే ఈ కొత్త క్యాంపస్‌ను ప్రారంభించారు. కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ కార్యాలయాన్ని ఉద్యోగుల మధ్య సహకారాన్ని, సౌలభ్యాన్ని, అభ్యాసాన్ని ప్రోత్సహించేలా రూపొందించినట్లు కంపెనీ పేర్కొంది. "బెంగళూరు ఎప్పటినుంచో మా టెక్నాలజీ, వ్యాపార బృందాలకు నిలయంగా ఉంది. ఆవిష్కరణలు, ప్రతిభకు ఈ నగరం ఇప్పటికీ ఒక కీలక కేంద్రంగా కొనసాగుతోంది" అని అమెజాన్ ఇండియా కంట్రీ మేనేజర్ సమీర్ కుమార్ తెలిపారు. ఈ క్యాంపస్‌లో అత్యాధునిక వర్క్‌స్పేస్‌లు, సమావేశ గదులు, 200 మందికి పైగా కూర్చునే సామర్థ్యం గల ఈవెంట్ స్పేస్‌లు ఉన్నాయి. ఉద్యోగుల మానసిక, శారీరక ఆరోగ్యం కోసం బాస్కెట్‌బాల్, పికెల్‌బాల్ కోర్టులు, యాంఫిథియేటర్, పచ్చిక బయళ్ల వంటి వినోద సౌకర్యాలను కూడా ఏర్పాటు చేశారు. రెండు అంతస్తులలోని కెఫెటేరియాలలో అంతర్జాతీయ వంటకాలు అందుబాటులో ఉంటాయి. పర్యావరణ హితంగా, కర్బన ఉద్గారాలను తగ్గించేలా బాధ్యతాయుతమైన మెటీరియల్స్ వాడకం, ఆస్తుల పునర్వినియోగం వంటి చర్యలు తీసుకున్నట్లు అమెజాన్ వివరించింది.

# ఎయిర్‌టెల్ మనీలో రూ.20వేల కోట్ల పెట్టుబడులు


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** భారతి ఎయిర్‌టెల్ రానున్న కాలంలో రూ.20వేల కోట్లు పెట్టుబడులు పెడుతోంది. డిజిటల్ రుణ కార్యకలాపాలకు గానునాన్‌బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీగా ఎయిర్‌టెల్ మనీ లిమిటెడ్‌సంస్థను వృద్ధిలోకి తీసుకువస్తోంది. ఎన్‌బిఎఫ్‌సి అనుబంధంగా ఉన్న ఈ సంస్థకోసం 20 వేల కోట్లు మూలధనీకరణ చేస్తామని ప్రకటించింది. ప్రమోటర్ గ్రూపునుంచే 70 శాతం ఉంటుందని, భారతి ఎంటర్‌ప్రైజెస్ నుంచి మిగిలిన 30శాతం నిధులు వస్తాయని ప్రకటించింది. ఎన్‌బిఎఫ్‌సి లైసెన్సు పొందిన వెంటనే ఈ కార్యకలాపాలుప్రారంభిస్తామని ప్రకటించింది. ఆర్‌బిఐ ఎయిర్‌టెల్ మనీకి ఎన్‌బిఎఫ్‌సి లైసెన్సును జారీచేసింది. లెండింగ్ సర్వీస్ ప్లాట్‌ఫామ్ విజయవంతం అయిన తర్వాత ఇపుడు నేరుగా తామే రంగంలోకి దిగాలనినిర్ణయించింది. దీనికతోడు టెక్నాలజీ, డేటా, కస్టమర్‌లలో పెరుగుతున్న నమ్మకం వంటివి మంచి ఊతం ఇస్తాయని విశ్వసిస్తోంది. ఇప్పటికే మిలియన్లకొద్దీ చందాదారులు ఉన్నారని వీటికితోడు నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ రంగంలోకూడా మరింతగా ముందుకువెళ్లగలమని ఎయిర్‌టెల్ ఎగ్జిక్యూటివ్‌ఛైర్మన్ గోపాల్ విట్టల్ తెలిపారు. ఇప్పటివరకూ కంపెనీ రూ.9వేల కోట్లు పంపిణీచేసిందన్నారు.

డిజిటల్ లెండింగ్ వ్యవస్థను మరింతగా పెంచుతామని వెల్లడించారు. కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ అంచనాలప్రకారం భారత్‌లో జిడిపితోరణ నిష్పత్తి 53శాతంగా ఉంది. మరింతగా వృద్ధిచెందే అవకాశాలున్నాయని అందుకే మా డిజిటల్ లెండింగ్ విభాగాన్ని మరింత విస్తృతపరచాలని చూస్తున్నట్లు గోపాల్ విఠల్ తెలిపారు.


# జీతాల పెంపు 9.1%

## ఈ యేడాది యెర్నెస్ట్ అండ్ యంగ్ అంచనాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** భారత్ కంపెనీల్లో ఉద్యోగుల జీతాలు ఈ ఏడాది 9.1శాతం మేర పెరుగుతాయన్న అంచనాలున్నాయి. అయితే నైపుణ్యాలు అధికంగా ఉన్నవారికి అదనపు భత్యాలుంటాయి. పనితీరు ఆధారంగానే రివార్డులు ఉంటాయని ఎర్నెస్ట్‌యంగ్ ఇండియా నివేదికప్రచురించింది. 2025లో 9.3శాతంగా వేతనాలుపెరిగితే ఈసారి స్వల్పంగా తగ్గుతాయని అంచనావేసింది. ఈ తగ్గుదలకు కారణం కూడా ప్రధానంగా కృత్రిమ మేధ అని తెలుస్తోంది. యాంత్రీకరణ నేపథ్యంలోమానవవనరులను తగ్గించుకోవడమే లక్ష్యంగా కంపెనీలు దూకుడుగా ఉన్నాయి. ఇక గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు జిసిసిలో రికార్డు స్థాయిలో జీతాలు పెరుగుతాయి. 10.4శాతంగా ఉంటాయని అంచనా.



ప్రపంచ వ్యాప్తంగా జిసిసిలకు డిమాండ్ పెరిగింది. డిజిటల్ నైపుణ్యాలు అధికంగా ఉన్నవారికి మరింతగా డిమాండ్ ఉంది. పెట్టుబడులు కూడా వీటిలోనే ఎక్కువ ఉన్నాయి. అందువల్లనే జిసిసిల్లో పనిచేసేవారిక ఎక్కువ జీతాలు ంటాయి. ఆర్థికసేవల రంగంలో ఇంక్రిమెంట్లు 10శాతంగా ఉంటాయని, ఈకామర్స్ రంగంలో 9.9శాతంమేర ఉంటాయని ఈవై సంస్థ అంచనావేసింది. లైఫ్‌సైన్సెస్, ఫార్మాక్యూటికల్స్ రంగాల్లో 9.7శాతం ఉంటాయని అంచనావేసారు. 17.5శాతం వరకూ ఉన్న ఉద్యోగులు కంపెనీలను వీడి వెళుతున్న వైనం క్రమేపీ తగ్గింది. గత ఏడాది 16.4శాతానికి దిగివచ్చిందని సంస్థ అంచనావేసింది. 80శాతం మంది స్వచ్ఛందంగానే వదిలపోతున్నారు. మెరుగైన అవకాశాలతో పోతున్నవారు కొందరైతే కంపెనీ తీరునచ్చక వీడుతున్నవారు మరికొందరున్నారు. ఆర్థికసేవల రంగంలోనే అత్యధికంగా 24శాతం ఉద్యోగులు వీడుతున్నట్లు తేలింది. ప్రత్యేకించి సేల్స్ విభాగం, రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్, డిజిటల్ రోల్స్‌లో ఉన్నవారే అధికంగా పోతున్నారు. వృత్తిపరమైన సేవల్లో ఉన్నవారు 21.3శాతం,హైటెక్, ఐటి రంగాలు 20.5శాతం, జిసిసిలు మాత్రం అతి తక్కువ శాతం మందికొలువులు వీడుతున్నట్లు ఎర్నెస్ట్ అండ్‌యంగ్ విశ్లేషించింది.



# వారం ప్రారంభంలో లాభాల బోణీ

## పిఎస్‌యు బ్యాంకింగ్, హెల్త్‌కేర్ రంగాల్లో కొనుగోళ్ల జోష్

**ముంబయి, ఫిబ్రవరి 23:** భారత స్టాక్ మార్కెట్‌లు వారం ప్రారంభంలో లాభాల్లో ముగిశాయి. సోమవారం ట్రేడింగ్‌లో పబ్లిక్ బ్యాంకింగ్, హెల్త్‌కేర్ రంగాల షేర్లలో కొనుగోళ్ల జోష్ కనిపించింది. ఈ కొనుగోళ్ల మద్దతుతో సూచీలు సానుకూలంగా ముగిశాయి. సుంకాలపై అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు రావడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌కు బలాన్ని ఇచ్చింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 479.95 పాయింట్లు పెరిగి 83,294.66 వద్ద స్థిరపడింది. అదేవిధంగా నిఫ్టీ 141.75 పాయింట్లు లాభపడి 25,713 వద్ద ముగిసింది. సెన్సెక్స్ స్టాక్స్‌లో అదానీ పోర్ట్స్ 2.82 శాతం లాభంతో టాప్ గెయినర్‌గా నిలిచింది. కోటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్ గ్రిడ్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కూడా లాభపడ్డాయి. మరోవైపు టెక్నాలజీ షేర్‌లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ప్రధానంగా నష్టాల్లో ఉన్నాయి. ట్రెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐటీసీ లిమిటెడ్ షేర్లు కూడా నష్టపోయాయి. ఇక రంగాల వారీగా చూస్తే నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 1.36 శాతం, నిఫ్టీ మిడ్‌స్మాల్ హెల్త్‌కేర్ ఇండెక్స్ 1.03 శాతం మేర పెరిగాయి. నిఫ్టీ ఐటీ సూచీ నష్టాలతో ముగిసింది. అదేవిధంగా బ్రాడర్ మార్కెట్లలో మిశ్రమ ధోరణి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.43 శాతం క్షీణించగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.29 శాతం లాభంతో ముగిసింది. బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 0.21శాతం నష్టపోతే స్మాల్‌క్యాప్‌సూచీ 0.51శాతం పెరిగింది. విదేశీ కరెన్సీ మార్పిడి కౌంటర్లలో భారత రూపాయి 90.90గా బలపడింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఏప్రిల్ సెటిలమెంట్లకుగాను 1.90శాతంపెరిగి రూ.1,59,850గా నిలిచింది. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు ఏప్రిల్ సెటిల్‌మెంట్‌నాటికి 41 సెంట్లు నష్టపోయి బ్యారెల్‌కు 71.35 డాలర్లుగా కొనసాగింది.ఇక ఐపిఒల పరంగా గాడియమ్ ఐవిఎఫ్ ఐపిఒకు 2.59 రెట్లు అధికంగా బిడ్లు అందాయి. 24వ తేదీతో బిడ్ ప్రక్రియ ముగుస్తుంది. శ్రీరామ్ ట్విస్టెక్స్ ఇష్యూ బిడ్లు కూడా 1.54 రెట్లు కొనుగోళ్లుజరిగాయి. 25వ తేదీతో ఈ బిడ్‌ముగుస్తుంది. రూ.95 నుంచి రూ.104వరకూ ధరలను నిర్ణయించారు. క్లీన్‌మ్యాక్స్ ఎన్విరో ఎనర్జీ సొల్యూషన్స్ కూడా బిడ్లు 1.54 రెట్లు అధికంగా అందాయి. 25వ తేదీతో బిడ్లు ముగుస్తాయి. ఇష్యూధర రూ.1000 నుంచి రూ.1053గా నిర్ణయించింది.

# మూడోత్రైమాసికంలో జిడిపి 7.2% మాత్రమే

## ఇక్రారేటింగ్స్ అంచనా

**ముంబయి, ఫిబ్రవరి 23:** దేశ ఆర్థికవృద్ధి మూడోత్రైమాసికంలో 7.2శాతంగా ఉంటుందని ఇక్రారేటింగ్స్ అంచనావేసింది. రెండోత్రైమాసికంలో ఉన్న 8.2శాతంనుంచి స్వల్పంగా తగ్గవచ్చని అంచనావేసింది. వ్యవసాయ రంగంలో 3.5శాతంనుంచి 3శాతం, ఇతర రంగాల్లో కూడా కొంతమేర మార్పులు చోటుచేసుకుంటాయని అంచనావేసింది. పారిశ్రామికరంగంలో మాత్రం 8.3శాతం అత్యధిక వృద్ధిరేటు నమోదవుతుందని అంచనావేసింది. ఆర్థికవ్యవస్థపరంగా తొలిత్రైమాసికంలో 8శాతం, రెండోత్రైమాసికంలో 8.2శాతంగా ఉంది. ప్రభుత్వం అధికారికంగా మూడోత్రైమాసిక డేటాను శనివారం విడుదలచేయనున్నది. ప్రభుత్వ మూలధన వ్యయంలో మార్పులు, రాష్ట్రాల రెవెన్యూ వ్యయంలో మార్పులతోపాటు వాణిజ్య ఎగుమతులు క్షీణించడం కూడా ఒకకారణంగా చెపుతున్నారు. పండగల సీజన్‌లో కొంతమేర ఆరోగ్యకరమైన వృద్ధి ఉందని, దీనికితోడు జిఎస్టీ తగ్గింపులు కొంతమేర జిడిపి వృద్ధికి దోహదంచేసినట్లు ఇక్రా ఆర్థికవేత్తలు చెపుతున్నారు. వార్షికపద్ధతిలో చూస్తే సేవలరంగ స్థూల విలువలు 9.2శాతంనుంచి 7.8శాతానికి చేరాయి. ప్రభుత్వం వ్యయాలు, సేవలు, ఎగుమతుల్లో క్షీణత వల్లనే ఇలా జరిగిందనిఅంచనా. ప్రభుత్వ మూలధన వ్యయం మౌలికవనరులపై వ్యయాలు 23.4శాతం తగ్గింది. మూడో త్రైమాసికంలో మూలధన వ్యయం 3.1లక్షలకోట్లనుంచి రూ.2.1 లక్షలకోట్లకు తగ్గిందని అంచనావేసింది.




ఇక సేవలరంగ ఎగుమతులు కూడా ఏడుత్రైమాసికాల కనిష్టానికి చేరాయి. మూడోత్రైమాసికంలో 7.5శాతంగా మాత్రమే ఉంది. అంటే 111.2 బిలియన్ డాలర్లనుంచి 101.6 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక వ్యవసాయం అటవీ శాఖలు, మత్స్యశాఖలపరంగా కూడా స్వల్పస్థాయిలో మాత్రమే ఉన్నాయి. 6.6శాతంనుంచి ఆరుశాతానికి తగ్గినట్లు రేటింగ్ సంస్థ విశ్లేషించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.